Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 55 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 21-2-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9959479375

## గ్రహశకలం ఢీ కొంటే.. ఇండియాలో నాశనమైయ్యే నగరాలు ఇవే!

- 500 అణుబాంబులతో సమానమైన గ్రహశకలం భూమిని ఢీ కొంటే..
- ఇండియాలో ఎఫెక్ట్ అయ్యే ప్రాంతాలు ఇవే!





వైఆర్4 అనే గ్రహశకలం భూమిని ఢీ కొట్టేందుకు దూసుకొస్తుందని నాసా శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. భూమిని ఢీ కొట్టే అవకాశం రోజురోజుకి పెరుగుతున్న క్రమంలో అసలు ఒక వేళ భూమిని నిజంగానే ఢీ కొంటే ఏ ప్రాంతంలో ఢీ కొంటుందని కూడా సైంటిస్టులు అంచనా వేశారు. ఆ ప్రభావిత ప్రాంతాల్లో ఇండియా కూడా ఉంది. మరి ఇండియా మొత్తం పోతుందనే అంటే.. కాదు. ఇండియాలోని కొన్ని నగరాలకే ముప్పు పొంచి ఉంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.. మనవాళి, కోట్ల కొలది జీవరాసులు జీవిస్తున్న ఈ భూ గ్రహానికి ముప్పు పొంచి ఉందని గతేడాది డిసెంబర్లో నాసా ఓ సంచలన ప్రకటన చేసింది. ఓ గ్రహశకలం భూమిని ఢీ కొట్టేందుకు దూసుకొస్తుందని, అది కనుక భూమిని ఢీ కొంటే ఓ 500 బాంబులు పడినంత విధ్వంసం సృష్టిస్తుందని తెలిపారు. 2024 డిసెంబర్ 27న చిలీలోని ఎల్ సాస్ అబ్జర్వేటరీ ఈ ముప్పును కనిపెట్టింది. ఈ అబ్జర్వేటరీ కూడా నాసా ఆధ్వర్యంలోనే నడుస్తుంది. ఈ గ్రహశకలానికి 2024 YR4 అనే పేరు పెట్టారు. 2032 డిసెంబర్లో ఇది భూమిని ఢీ కొనే ఛాన్స్ ఉందంటున్నారు.

మిగతా 2లో



## ఢిల్లీ సిఎంగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం

**న్యూఢిల్లీ:** తొలిసారి ఎంఎల్ఏగా ఎన్నికైన రేఖా గుప్తా గురువారం ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో పాటు మరి ఆరుగురు నూతన మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీలో దాదాపు 26 సంవత్సరాల తర్వాత బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రేఖా గుప్తా ఢిల్లీ యూనివర్శిటీ నుంచి లా గ్రాడ్యుయేషన్ చేసింది. ఆమెకు బలమైన ఆర్ఎస్ఎస్ మూలాలున్నాయి. ఆమె 1992లోనే ఎబివిపి సభ్యురాలుగా చేరారు. హర్యానాలోని జులానాలో జన్మించిన ఆమె 32 ఏళ్లుగా ఆర్ఎస్ఎస్తో మమైకమై ఉన్నారు. ఆమె ఢిల్లీ మాజీ సివిక్ కౌన్సిలర్ కూడా. ఢిల్లీలోని రామ్లీలా మైదాన్లో ఏర్పాటుచేసిన ప్రమాణస్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి నాయకులు, ఎన్డిఏ కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మహిళలో రేఖా గుప్తా నాలుగో వ్యక్తి. ఇదివరలో బిజెపికి చెందిన సుష్మా స్వరాజ్, కాంగ్రెస్ పార్టీకి చెందిన షీలా గుప్తా, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఆతిషి ముఖ్యమంత్రులుగా పనిచేశారు. దేశంలో ఎన్డిఏ కూటమి నుంచి ముఖ్యమంత్రి అయిన రెండో వ్యక్తి రేఖా గుప్తా, కాగా పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ ముఖ్యమంత్రిగా ఉన్నారు.

ఇక ఢిల్లీ అసెంబ్లీలో పురుష ఆదిక్యత మంత్రివర్గానికి మాజీ విద్యార్థి నాయకురాలైన రేఖా గుప్తా నేతృత్వం వహిస్తున్నారు. ఇదిలావుండగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్ను ఓడించిన దిగ్గజ నాయకుడు పర్వేశ్ వర్మ, హిందూత్వ పోస్టర్ బాయ్ అని చెప్పుకునే కపిల్ మిశ్రా, బిజెపిలోని సిక్కు నాయకుడు మంజీందర్ సింగ్ సిర్సా, ఇంకా ఆశిష్ సూద్, రవీందర్ ఇంద్రజ్ సింగ్, పంకజ్ సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె.సక్సెనా వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు. సిర్సా ఒక్కరే పంజాబీలో ప్రమాణస్వీకారం చేయగా, మిగతా అందరూ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. కొత్తగా ముఖ్యమంత్రి అయిన రేఖా గుప్తాను ప్రధాని నరేంద్ర మోడీ ఈ సందర్భంగా అభినందించడమే కాక, ఆమె ఆధ్వర్యంలో ఢిల్లీ అన్ని విధాల అభివృద్ధి చెందగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా అనేక ర్యాలీలు, నిరసనలు చూసిన చారిత్రాత్మక రామ్లీలా మైదాన్లోకి దాదాపు 50000 మంది ప్రమాణస్వీకారోత్సవాన్ని తిలకించడానికి చేరుకున్నారు. వేదిక ప్రదేశంను బంతిపువ్వులు, బంటింగ్లతో అలంకించారు. నృత్యం, సంగీతం, డ్రమ్బీట్లు, అనేక మంది

మిగతా 2లో



## రాజలింగమూర్తి దారుణ హత్యపై సిఎం రేవంత్ సీరియస్

**హైదరాబాద్:** మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీ కుంగుబాటుపై కోర్టుకెక్కిన రాజలింగ మూర్తి దారుణ హత్యకు గురైన విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. తాజాగా, ఈ విషయంపై సిఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయినట్లుగా తెలుస్తోంది. హత్యకు సంబంధించి పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ఆయన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. రాజలింగ మూర్తి హత్య విషయంలో నిజాలు నిగ్గు తేల్చేందుకు సిబిసిఐడి విచారణకు ఆదేశించే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. కాగా, 2023లో కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని రాజలింగమూర్తి న్యాయ పోరాటానికి దిగారు. ఈ మేరకు కేసులో కెసిఆర్, హరీష్రావులకు కోర్టు నోటీసులు ఇచ్చింది. అయితే, అనూహ్యంగా రాజలింగ మూర్తి బుధవారం సాయంత్రం దారుణ హత్యకు గురయ్యారు. గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసి అతి కిరాతకంగా హతమార్చారు. ఈ మేరకు భూపాలపల్లి పోలీసులు కేసు


మిగతా 2లో

## రాహుల్ గాంధీ ఆఫర్ను తిరస్కరించిన మాయావతి



**న్యూఢిల్లీ:** 'ప్రస్తుతం మీ పార్టీ పరిస్థితి ఏమిటి?' అని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కుతూహలంగా ప్రశ్నించినందుకు, బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పి) చీఫ్ మాయావతి గురువారం దుమదుమలాడింది. తన 'ఎక్స్' పోస్ట్లో 'కాంగ్రెస్ ఎక్కడ బలంగా ఉన్నా లేదా అధికారంలో ఉన్నా, అక్కడ బిఎస్పి, దాని అనుచరులపట్ల శత్రుత్వం, కులతత్వ వైఖరిని అనుసరిస్తుంది. కానీ ఉత్తర్ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో అది బలహీనంగా ఉన్నప్పుడు, బిఎస్పితో పొత్తు గురించి మాట్లాడటం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తుంది. ఇది వంచన కాకపోతే, మరేమిటి?'అని పెర్కొంది. విషయం ఏమిటంటే రాహుల్ గాంధీ గురువారం తన నియోజకవర్గం అయిన రాయ్బరేలికి వెళ్లారు. అక్కడ ఆయన దళిత విద్యార్థులతో మాటామంతీ జరిపారు. ఆ సందర్భంగా ఆయన 'బిజెపికి వ్యతిరేకంగా బహన్జీ మాతో కలిసి పోరాడాలని నేను కోరుకుంటున్నాను. కానీ కొన్ని

మిగతా 2లో



## మిర్చి ధర పతనంపై కేంద్రంతో మాట్లాడా... ఆందోళన వద్దు : ఢిల్లీలో చంద్రబాబు

- మిర్చి ధర పతనంపై కేంద్రమంత్రితో మాట్లాడినట్లు వెల్లడి
- రైతులను ఆదుకుంటామన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
- అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతోనే మిర్చి ధర పతనమైందన్న చంద్రబాబు
- పోలవరం పురోగతి, కేంద్రసాయంపై జలశక్తి మంత్రితో చర్చించినట్లు వెల్లడి
- పోలవరం నీళ్లు బనకచర్లకు తీసుకెళ్లేందుకు కేంద్ర సాయం కోరామన్న ముఖ్యమంత్రి
- వృథాగా సముద్రంలోకి పోయే నీటినే ఏపీ ఉపయోగించుకుంటోందని స్పష్టీకరణ
- ఢిల్లీలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

2లో

## హైడ్రా విధుల్లో డీఆర్ఎఫ్ పాత్ర చాలా కీలకం: హైడ్రా కమిషనర్ రంగనాథ్



- ఔట్ సోర్సింగ్ విధానంలో 357 మందిని తీసుకున్న హైడ్రా
- అంబర్పేట పోలీసు శిక్షణ మైదానంలో వారం రోజుల పాటు శిక్షణ
- ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు స్పందించాలన్న రంగనాథ్

2లో

## రాజకీయాల్లో కేసీఆర్ శకం ముగిసింది.. అలా మాత్రమే ఆయనను గౌరవిస్తాం: మహేశ్ కుమార్ గౌడ్



2లో

- కేసీఆర్ చెప్పినంత మాత్రాన తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా? అని ప్రశ్న
- ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నారన్న మహేశ్ కుమార్ గౌడ్
- రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పూర్తిగా తుడిచి పెట్టుకుపోతుందన్న టీపీసీసీ చీఫ్

## వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగించుకోవాలి: నారా లోకేశ్



2



2

## జడ్జీలపై విచారణ ఉత్తర్వులు ఆందోళనకరం.. లోక్పాల్కు సుప్రీం కోర్టు నోటీసులు

## రాజలింగమూర్తి హత్య కేసులో కెసిఆర్, కెటిఆర్, హరీశ్ రావుల హస్తం



2

# రాహుల్ గాంధీ ఆఫర్‌ను తిరస్కరించిన మాయావతి

కారణాల వల్ల ఆమె అలా చేయడం లేదు. అది ఎంతో నిరాశ కలిగిస్తోంది. ఒకవేళ మన మూడు పార్టీలు ఏకమై పోరాడి ఉంటే బిజెపి గెలిచి ఉండేది కాదు. ఆమె బిజెపిని వ్యతిరేకిస్తున్న ఇండియా బ్లాక్‌కు దూరంగా ఉంటున్నారు' అన్నారు. 2024లో కాంగ్రెస్ సమాజ్‌వాదీ పార్టీ కలిసి ఉత్తర్‌ప్రదేశ్‌లో పోటీచేశాయి. అప్పుడు అధిక జనాభా ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లో ఫైజాబాద్ లోక్‌సభ సీటు సహా 43 సీట్లను గెలుచుకుని బిజెపిని నిలువరించాయి. మాయావతి, రాహుల్ గాంధీపై విరుచుకుపడుతూ 'కాంగ్రెస్‌ది బిఎస్‌పి మద్దతుదారులపట్ల ద్విముఖ వైఖరి. కులతత్వ స్వభావం కలది. గతంలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నప్పుడు బిఎస్‌పికి హానే కలిగింది. కాంగ్రెస్, ఇతర కులతత్వ పార్టీలతో పొత్తు పెట్టుకున్నప్పుడు మా బేస్ ఓట్లే వారికి పోయాయి. కానీ వారి నుంచి మాకు తిరిగి ఎలాంటి లాభం కలుగలేదు. ఆ కారణంగా బిఎస్‌పి ఎప్పుడు ఓటమినే చవిచూసింది' అని మాయావతి తన 'ఎక్స్'పోస్ట్‌లో పేర్కొంది. అంతేకాక ఆమె 'వారు(కాంగ్రెస్, బిజెపి) డాక్టర్ అంబేద్కర్‌ను, బిఎస్‌పిని, దాని నాయకత్వాన్ని, దళితబహుజన్ అనుచరులను నిరంతరం వ్యతిరేకించారు. వారి విధానాలు సమానత్వం, సంక్షేమం అనే రాజ్యాంగ లక్ష్యాలను దెబ్బతీశాయి' అన్నారు. కానీ రాహుల్ గాంధీ దళిత విద్యార్థులతో ఇంటరాక్ట్ అయినప్పుడు ఒక ప్రశ్నకు జవాబుగా 'నేను బిఎస్‌పి వ్యవస్థాపకుడు కాన్షీరామ్‌ను నమ్ముతాను. ఆయన ఆదర్శాలపైనే సోదరి (మాయావతి) పార్టీని నిర్మించింది' అన్నారు. అది కూడా ఆమె రాజకీయ వైఖరిని ప్రశ్నించడానికి ముందు.

## మిర్చి ధర పతనంపై కేంద్రంతో మాట్లాడా...

# ఆందోళన వద్దు: ఢిల్లీలో చంద్రబాబు

**అమరావతి :** మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ధరలు తగ్గడంపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి భారీగా పడిపోయాయన్నారు. గతంలో అంతర్జాతీయ మార్కెట్ బాగుండటంతో రైతులకు మంచి ధర వచ్చిందన్నారు.ప్రస్తుతం అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతో ధరలు పడిపోయాయని, మిర్చి రైతుల సమస్యలను కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లానని ఆయన అన్నారు. కేంద్రమంత్రి పర్యటనలో ఉన్నందున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల సమస్యలను వివరించినట్లు తెలిపారు. శుక్రవారం అధికారులతో కేంద్రమంత్రి సమీక్ష నిర్వహిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.మిర్చి ధర పతనంపై సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు.

**రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరాం**

ఈ యేడాది 12 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి సేకరించాల్సి ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి మార్కెట్‌కు వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. దాదాపు 5 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది రాష్ట్రంలో మిర్చి సాగైందని, ఎప్పుడూ లేనంతగా రేట్లు పడిపోయాయని ఆయన అన్నారు. ఏ పరిస్థితిలోనూ రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరామని ముఖ్యమంత్రి తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారని, సాగు ఖర్చులను లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలని అన్నారు. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరామని అన్నారు. దీనిపై శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత స్పష్టత ఇస్తామని కేంద్రమంత్రి చెప్పారని ముఖ్యమంత్రి తెలిపారు.

ఏ విధంగానైనా రైతులను ఆదుకోవడమే ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. శనివారం వ్యాపారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి ధరల పతనానికి కారణాలు తెలుసుకుంటామని ఆయన చెప్పారు. ఇప్పటికే కేంద్రానికి మూడు సార్లు లేఖలు రాశామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా అధికారులు వచ్చి కేంద్ర అధికారులతో మాట్లాడారని అన్నారు. మిర్చి రైతులను ఆదుకోవాలని కోరడానికి ఢిల్లీకి వచ్చామని, రైతులు నష్టపోకుండా ఏం చేయాలో అది చేస్తామన్నారు.

**రైతులను పట్టించుకోని వారు మాట్లాడుతున్నారు**

పంటలకు సంబంధించి ధరలు ఒక్కోసారి తగ్గుతాయని, ఒక్కోసారి పెరుగుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. రైతులకు గతంలో ఏమీ చేయలేని వారు ఇప్పుడొచ్చి మాట్లాడుతున్నారని విమర్శించారు. 2019కి ముందు ధరలు తగ్గితే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.138 కోట్లు విడుదల చేసి మిర్చి రైతులను ఆదుకున్నామని ఆయన తెలిపారు. మళ్లీ డబ్బులివ్వబోయేది ఎన్డీయేనే అన్నారు. బాధ్యత లేకుండా మిర్చి యార్డులోకి వెళ్లారని అన్నారు. ఎన్నికల కోడ్ అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తుందని ఆయన గుర్తు చేశారు. అక్రమాలు చేసే వారికి రక్షణ ఇవ్వాలా? అని ప్రశ్నించారు.

**జల్ జీవన్, పోలవరంపై చర్చ**

జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిసి జల్ జీవన్ మిషన్, పోలవరంపై చర్చించినట్లు చెప్పారు. పోలవరం పనులు సజావుగా సాగుతున్నాయని, 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు అన్నారు. నదుల అనుసంధానంపైనా చర్చించామన్నారు.

సముద్రంలోకి వృథాగా వెళ్లే నీరు ఉపయోగించుకుంటే రాష్ట్రంలో కరువు లేకుండా ఉంటుందని అన్నారు. పోలవరం నుంచి బనకచర్ల నీళ్లు తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం కోరామని, దీనిపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రతినిధులు కూడా రాష్ట్రానికి వస్తారని చెప్పారు.

జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయి నీటిని అందించాలన్నది తమ లక్ష్యమని ఆయన అన్నారు. కానీ గత ప్రభుత్వం ఈ పథకాన్ని ఒక్క శాతం కూడా ఉపయోగించుకోలేదని విమర్శించారు. రాష్ట్రానికి రూ. 27 వేల కోట్లను కేంద్రం మంజూరు చేసిందని అన్నారు. పైపులైన్ల ద్వారా కాకుండా బోరు బావుల ద్వారా ఇస్తామని చెప్పారు. కేంద్రం ఇచ్చిన రూ.50 వేల కోట్ల నిధులను ఉత్తర ప్రదేశ్ ఖర్చు చేసిందని, గుజరాత్‌లో ఇంటికంటికీ కుళాయి ద్వారా నీళ్లు నిరంతరం ఇస్తున్నారని వెల్లడించారు.కేంద్రం ఈ పథకాన్ని మళ్లీ నిబంధనలు మార్చి 2028కి పనులు పూర్తి చేయాలని సమయం పెంచిందని అన్నారు. దీని ప్రకారం గతంలో కేటాయించిన రూ.27 వేల కోట్లు మాత్రమే వస్తాయని, రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కుళాయి ద్వారా నీరివ్వాలంటే అదనంగా రూ.54 వేల కోట్లు అవసరమని ఆయన అన్నారు. దీనిపై కూడా కేంద్రంతో మళ్లీ సంప్రదిస్తామని అన్నారు. ప్రస్తుతం రూ.27 వేల కోట్లకు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రాన్ని నిధులు కోరుతామని తెలిపారు.

**తప్పుడు విధానాలతో ప్రజలకు నష్టం**

గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ప్రజలు ఏ విధంగా నష్టపోతారో ఈ జల్ జీవన్ మిషన్ ఒక ఉదాహరణ అని చంద్రబాబు అన్నారు. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేశారని గత ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. వాటిల్లో కొన్ని పథకాలకు మేము వచ్చాక మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించి నిధులు ఖర్చు చేసి యూసీలు ఇచ్చామని అన్నారు. కేంద్రం ఇచ్చే పథకాలు ఉపయోగించుకుంటే రాష్ట్రానికి ఎంతో మంచి జరుగుతుందని, కానీ గత ప్రభుత్వ చేతకాని పాలన వల్ల సమస్యలు వచ్చాయన్నారు. వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

**సముద్రంలో కలిసే నీటినే వాడుకుంటున్నాం**

నదులు ప్రవహించే వరుసలో చూసుకుంటే ఆంధ్రప్రదేశ్ చిట్టచివర ఉందని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నేను తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక ప్రాజెక్టులు పూర్తి చేసి తెలంగాణకు నీళ్ళందించామని అన్నారు. ఇప్పుడు సముద్రంలోకి వెళ్లే నీరు ఉపయోగించుకోవాలని చూస్తున్నామని, వృథాగా సముద్రంలోకి పోయే నీటిని ఏపీ ఉపయోగించుకునే అవకాశం ఉందని, వాటినే వాడుకుంటున్నామని ఆయన తెలిపారు. ఏపీలో ఎన్డీయే చిత్తశుద్ధితో ప్రజల కోసం పని చేస్తోందని ఆయన అన్నారు.

## రాజలింగమూర్తి హత్య కేసులో కెసిఆర్, కెటిఆర్, హరీశ్ రావుల హస్తం

**హైదరాబాద్:** బిఆర్ఎస్ దోపిడీని ప్రశ్నించిన రాజలింగమూర్తిని దారుణంగా హత్య చేశారని, ఈ హత్య వెనుక కెసిఆర్, కెటిఆర్, హరీశ్ రావుల పాత్ర కీలకంగా ఉందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కిరాయి గూండాలతో ఈ హత్య చేయించారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. గురు వారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ ఫ్యామిలీ అక్రమాలను బయటపెడితే చంపేస్తారా..? అని ఆయన ప్రశ్నించారు. పదేళ్లు దోచుకున్న బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు హత్యా రాజకీయాలు ప్రారంభించిందన్నారు. కాళేశ్వరంలో కెసిఆర్‌కు శిక్ష పడుతుందని కెటిఆర్ ఆదేశాలతోనే మాజీ ఎమ్మెల్యే గండ్రావెంకటరమణారెడ్డి తన భర్తను హత్య చేయించారని మృతుడి భార్య, కూతురు ఆరోపిస్తుంటే గండ్రా వెంకటరమణారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి పోలీసులకు లొంగిపోమని చెప్పకుండా హరీశ్ రావు ప్రెస్ మీట్ పెట్టి కృష్ణా వాటర్ అంటూ డైవర్ట్ చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. హరీశ్ రావు నీవు మనిషివేనా? నీకు మానవత్వం ఉందా అని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు.

**హత్య కేసును సిబిసిఐడీ విచారణకు అప్పగించాలి**

రాజలింగమూర్తి హత్య కేసును సిబిసిఐడీ విచారణకు అప్పగించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు సత్వరమే శిక్ష పడేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ హత్యను సిఎం రేవంత్ రెడ్డి కూడా సీరియస్‌గా తీసుకున్నారని ఆయన చెప్పారు.

తెలంగాణలో హత్యా రాజకీయాలకు తావు లేదన్నారు. కాళేశ్వరంలో కెసిఆర్‌కు దోషిగా శిక్ష పడుతుందని కెసిఆర్, కెటిఆర్ హత్య చేయించారని రాజలింగమూర్తి కూతురు, భార్య చెబుతున్నారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్య కేసులో నిందితులకు బిఆర్ఎస్ టికెట్ ఇచ్చిందని మంత్రి గుర్తు చేశారు.

వరంగల్‌లో ఎంపిడిఓను బిఆర్ఎస్ వాళ్లే హత్య చేశారని అప్పటి సిపి రంగనాథ్ చెప్పారని మంత్రి కోమటిరెడ్డి గుర్తు చేశారు. కెసిఆర్ కిరాయి హత్యలు చేయించడమే తప్ప కెసిఆర్‌తో ఏమీ కాదని మంత్రి కోమటిరెడ్డి దుయ్యబట్టారు. కెసిఆర్ 15 నెలల నుంచి ఫాంహౌస్ నుంచి ఎప్పుడైనా బయటకు వచ్చారా? అని ఆయన నిలదీశారు.

**చక్రధర్‌గౌడ్‌కు రక్షణ కల్పిస్తాం**

లగచర్లలోనూ కలెక్టర్‌పై హత్యాయత్నానికి పాల్పడింది బిఆర్ఎస్‌కు చెందిన సురేశ్ అని ఆయన పేర్కొన్నారు. ఆయనపై రౌడీ షీట్ కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరగకుండా ఉండటమే బిఆర్ఎస్ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని కెసిఆర్ అంటున్నారని, హత్యలు రాజకీయాలే మీ గ్రాఫా..? అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. కిరాయి హత్యలు చేయించడం తప్ప కెసిఆర్‌తో ఏమీ కాదని మంత్రి అన్నారు.

అవినీతిపై పోరాడే వారికి తమ ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. హరీశ్ రావు మీద పోరాటం చేస్తున్న చక్రధర్‌గౌడ్ కు రక్షణ కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణను పదేళ్లు దోచుకొని ఎదురు తిరిగిన వాళ్లను చంపేస్తారా..? అని ఆయన ప్రశ్నించారు.

# వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగించుకోవాలి: నారా లోకేశ

- పాఠశాలల సమగ్ర అభివృద్ధిలో పూర్వవిద్యార్థుల భాగస్వామ్యం ఉండాలన్న మంత్రి
- ఉపాధ్యాయులకు ప్రస్తుతమున్న 45 యాప్‌ల స్థానంలో ఒకటే యాప్ ఉండాలన్న మంత్రి
- పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్స్ వ్యవస్థ ఉండాలన్న నారా లోకేశ్
- పాఠశాల విద్యాశాఖకు సంబంధించి ఒకటే డ్యాష్ బోర్డ్ ఉండాలన్న మంత్రి
- పాఠశాల విద్య, సమగ్ర శిక్షపై సమీక్షలో మంత్రి నారా లోకేశ్ ఆదేశాలు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ విద్యా నమూనాలో భాగంగా పూర్వ విద్యార్థులు, పూర్వ విద్యార్థి సంఘాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని కాంక్షించే వారిని స్కూల్ మెంటార్లుగా వినియోగించుకునే వ్యవస్థను రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో పాఠశాల విద్యా, సమగ్ర శిక్షపై మంత్రి సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ముందుకొచ్చే దాతలకు ఆయా పాఠశాలల సమగ్ర సమాచారం, మౌలిక వసతుల అవసరాలను తెలియపరిచి, నేరుగా పాఠశాలలు, కళాశాలలకే దాతల విరాళాలు అందే వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు, నిధుల వినియోగం, వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌పై సమావేశంలో కూలంకుషంగా చర్చిం చారు. అదే విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి కంప్యూటర్ ల్యాబ్‌లు, స్టెమ్ ల్యాబ్‌లు, పాఠశాలలైబ్రరీలనుఅందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

**పాఠశాల విద్యాశాఖకు సంబంధించి ఒకటే డ్యాష్ బోర్డ్**

ఉపాధ్యాయులకు ఇప్పుడు 45 యాప్‌ల స్థానంలో ఒకే యాప్‌ను తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ఉపాధ్యాయులు కేవలం బోధన, హాజరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఎక్కువ సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్స్ వంటి వ్యవస్థను తీసుకురావాలని, క్లస్టర్ స్థాయిలో సీఆర్పీలను వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాల విద్యాశాఖకు సంబంధించి అన్ని అంశాలు ఏకీకృతం చేసి ఒకే డాష్ బోర్డ్ రూపొందించాలన్నారు. మంత్రి నుంచి క్షేత్రస్థాయి వరకు లాగిన్‌లు రూపొందించి, ఒకే సమాచారాన్ని పదేపదే సేకరించే పద్ధతికి స్వస్తి పలకాలని, ఉపాధ్యాయుల సమయాన్ని విద్యార్థుల కోసం సద్వినియోగపరుచుకునేలా చూడాలని ఆదేశించారు. జీవో 117 ఉపసంహరణ తర్వాత మోడల్ ప్రైమరీ స్కూళ్లను గరిష్టస్థాయిలో ఏర్పాటుచేసి ఒక క్లాస్‌కు ఒక టీచర్‌ను కేటాయించాలని, క్రమంగా ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయ్ రామరాజు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జడ్జీలపై విచారణ ఉత్తర్వులు ఆందోళనకరం..

# లోక్‌పాల్‌కు సుప్రీం కోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ :** హైకోర్టు జడ్జీలను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఆ ఉత్తర్వులు ఆందోళనకరమంటూ ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం , లోక్‌పాల్ రిజిస్ట్రార్‌లకు నోటీసులు పంపింది. హైకోర్టు సిట్టింగ్ అదనపు జడ్జిపై దాఖలైన రెండు ఫిర్యాదులను లోక్‌పాల్ విచారిస్తోంది. లోకాయుక్త చట్టం 2013 ప్రకారం హైకోర్టు జడ్జీలను విచారించే అధికారం తమకు ఉందంటూ జనవరి 27న ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ నేపథ్యం లోనే సుప్రీం కోర్టు ఈ అంశాన్ని సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టి స్టే విధించింది. అలాగే సదరు హైకోర్టు న్యాయమూర్తి పేరును బయటకు వెల్లడించవద్దని ఫిర్యాదుదారుడ్ని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ అభయ్ ఓకా ధర్మాసనం ఆదేశించింది. కేసు విచారణను మార్చి 18 వరకు వాయిదా వేసింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణకు హాజరయ్యారు. హైకోర్టు న్యాయమూర్తులు, లోక్‌పాల్ , లోకాయుక్త చట్టం 2013 పరిధి లోకి రారని స్పష్టం చేశారు. జనవరి 27న సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎఎం ఖాన్విల్కర్ నేతృత్వం లోని లోక్‌పాల్ తన ఉత్తర్వులో లోక్‌పాల్ చట్టం ప్రకారం హైకోర్టు న్యాయమూర్తులు కూడా లోక్‌పాల్ పరిధి లోకి వస్తారని పేర్కొన్నారు. ఓ ఫిర్యాదుపై విచారణ సందర్భంగా ఆదేశాల్లో పేర్కొన్నారు.

ఒక ప్రైవేట్ కంపెనీకి సంబంధించిన కేసులో సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తి అదనపు జిల్లా న్యాయమూర్తి, మరొక హైకోర్టు న్యాయమూర్తిని ప్రభావితం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. లోక్‌పాల్ ఆదేశాలను సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకుని విచారణ జరుపుతోంది. లోక్‌పాల్ వివరణ కూడా కోరింది. సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబాల్ కూడా ఈ విషయంలో జోక్యం చేసుకుని ధర్మాసనానికి సహకరిస్తానన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతకు సంబంధించి ఈ విషయం ఆందోళన కలిగిస్తోందని అందువల్ల సిబాల్‌తోపాటు మరో సీనియర్ న్యాయవాది కోర్టుకు సహకరించాలని ధర్మాసనం సూచించింది.

## గ్రహశకలం ఢీ కొంటే.. ఇండియాలో

# నాశనమైయ్యే నగరాలు ఇవే!

తొలుత ఈ గ్రహశకలం భూమిని ఢీ కొట్టే అవకాశం తక్కువగానే ఉందని అంచనా వేశారు. కానీ, వారం వ్యవధిలోనే అది 2.3 శాతనికి పెరిగింది.ఇక ఇప్పుడు తాజా నివేదికల ప్రకారం.. ఈ వైఆర్4 గ్రహశకలం భూమిని ఢీ కొట్టే అవకాశం 3.1 శాతంగా ఉందని నాసా తెలిపింది. అంటే క్రమక్రమంగా భూమికి ముప్పు వచ్చే ఛాన్స్ పెరుగుతుందని అర్థం. అలాగే యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ సైతం 2.8 శాతంగా అంచనా వేసింది. చూసేందుకు చాలా తక్కువ సంఖ్యలోనే ప్రమాదం సంభవించే అవకాశం కనిపిస్తున్నా.. అవి చాలా విధ్వంసాన్ని సృష్టించే అవకాశం ఉంది. వచ్చే నెల అంటే మార్చ్‌లో అత్యంత శక్తివంతమైన జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ద్వారా నాసా శాస్త్రవేత్తలు ఆ గ్రహశకలాన్ని పరిశీలించనున్నారు. ఈ పరిశీలనతో గ్రహశకలం పరిమాణం, దాని వేగంపై మరింత కచ్చితమైన సమాచారం లభించనుంది. ఇక వేళ 2024 %=%4 భూమిని ఢీకొంటే, ఫలితాలు విపత్కరంగా ఉంటాయి. గంటకు 40,000 మైళ్ల వేగంతో కదులుతూ, ఆ గ్రహశకలం ఎనిమిది మెగాటన్ల %టీ% పేలుడు శక్తిని ఉత్పత్తి చేయగలదు. పెద్ద పెద్ద నగరాలను నేలమట్టం చేస్తూ, ఊహించలేని వినాశనాన్ని మిగుల్చుతుంది. ఇది భూ గ్రహం మొత్తాన్ని అంతం చేయలేదు కానీ, పలు దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.ప్రస్తుతం అది తిరుగుతున్న కక్ష్య ఆధారంగా అది భూమిని ఈ వైపు ఢీ కొట్టుంది, ఏఏ దేశాలు ముప్పుకు గురయ్యే ప్రమాదం ఉంది, అందులోనూ మరీ ముఖ్యంగా ఏఏ నగరాలకు ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని కూడా సైంటిస్టులు వెల్లడించారు. తూర్పు పసిఫిక్, ఉత్తర దక్షిణ అమెరికా, అట్లాంటిక్ మహాసముద్రం, ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలు, అరేబియా సముద్రం, దక్షిణ ఆసియాపై ప్రభావం పడుతుంది. దక్షిణ ఆసియాలో ఉన్న ఇండియాపై కూడా గ్రహశకల ప్రభావం పడనుంది. ఇండియాలోని ముంబై, కోల్‌కతా నగరాలతో పాటు బంగ్లాదేశ్‌లోని ఢాకాపై గ్రహశకలం సృష్టించే విధ్వంసం ప్రభావం చూపనుంది. దాదాపు 110 మిలియన్లకు పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. ఎందుకంటే.. ఈ ప్రాంతాలన్ని భారీ జనసాంద్రత కలిగిన ప్రాంతాలే

# ఢిల్లీ సిఎంగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం

బిజెపి జెండా ఊపుతూ, నినాదాలు చేస్తూండటంతో ఆ ప్రదేశం చాలా కోలాహలంగా కనిపించింది. కొందరైతే 'జై శ్రీరామ్' అని, ఇంకొందరు 'మోడీ మోడీ' అని, మరికొందరు 'రామ్‌జీ కో కెహ్ దేనా, జై ఆర్య రామ్' అనే నినాదాలతో హోరెత్తించారు.ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన ప్రముఖులలో అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఉన్నారు. వారిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, హర్యానా ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనీ, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా ఉన్నారు. ఇక హాజరైన కేంద్ర మంత్రుల్లో అమిత్ షా, బిజెపి చీఫ్ జెపి.నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, హర్దీప్ పూరీ, ఇంకా యూపీ ఉపముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్ మౌర్య, బ్రజేశ్ పాఠక్, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారు.

ప్రమాణస్వీకారోత్సవం ముగిశాక నూతన క్యాబినెట్ మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు నగరంలోని లగ్జరీ హోటల్‌లో లంచ్‌కు వెళ్లారు. ఇదిలావుండగా ప్రమాణస్వీకారోత్సవానికి ముందు రేఖా గుప్తా మహిళలకు నెలకు ఇస్తానన్న రూ. 2500 సాయం హామీని నెరవేరుస్తామని, గత పదేళ్లలో ఆప్ చర్యలకు జవాబుదారీని చేస్తామని అన్నారు. అర్హత ఉన్న మహిళలందరికీ మార్చి 8న మహిళా దినోత్సవం నాడు నెలనెలా ఇచ్చే ఆర్థిక సాయం తొలి విడతను అందిస్తామన్నారు. తాము అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ. 2500 ఆర్థిక సాయం అందిస్తామని బిజెపి హామీ ఇచ్చిందన్నది ఇక్కడ గమనార్హం. కాగా రేఖా గుప్తా ముందు అనేక సవాళ్లు రెడీగా ఉన్నాయి. వాటిలో యమునా నదీ శుద్ధీకరణ ఒకటి. ఢిల్లీని కాలుష్య రహితం చేయడం మరొకటి. ఆప్ తాలూకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాన్ని కొనసాగించడం ఇంకొకటి.

## రాజలింగమూర్తి దారుణ హత్యపై

# సిఎం రేవంత్ సీరియస్

నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. కెసిఆర్, మాజీ మంత్రులతో పాటు ప్రాజెక్ట్ పనులు చేపట్టి కాంట్రాక్ట్ కంపెనీలపై ఫిర్యాదు చేసిన రాజలింగమూర్తి హత్యకు గురికావడం పలు అనుమానాలు తావిస్తోంది. ఈ క్రమంలోనే సిఎం రేవంత్ రెడ్డి కేసును సిఐడికి అప్పగించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2019లో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో మృతుడి భార్య నాగవెల్లి సరళ భూపాలపల్లిలోని 15వ వార్డు నుంచి బిఆర్ఎస్ తరఫున పోటీ చేసి కౌన్సిలర్‌గా గెలిచారు. కొద్ది నెలలకే ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు. బుధవారం రాత్రి మృతుడు రాజలింగ మూర్తి స్వగ్రామం జంగేడు శివారు పక్కీరుగడ్డలోని ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లారు. అక్కడ నుంచి భూపాలపల్లి కి తిరిగి వస్తుండగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎదురుగా రోడ్డు క్రాస్ చేస్తుంగా దుండగులు కాపు కాసి రాజలింగ మూర్తిని హతమార్చారు.

# హైడ్రా విధుల్లో డీఆర్ఎఫ్ పాత్ర చాలా కీలకం: హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో హైడ్రా నిర్వహిస్తున్న విధుల్లో డీఆర్ఎఫ్ బృందాల పాత్ర కీలకమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. డీఆర్ఎఫ్‌లోకి అవుట్ సోర్సింగ్ విధానంలో కొత్తగా నియమితులైన 357 మంది సిబ్బంది శిక్షణ ప్రారంభోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాలు, ప్రజల అంచనాలకు అనుగుణంగా హైడ్రా పనిచేస్తోందని ఆయన తెలిపారు.డీఆర్ఎఫ్‌లోకి అవుట్ సోర్సింగ్ విధానంలో నియమితులైన సిబ్బందికి హైదరాబాద్‌లోని అంబర్‌పేట పోలీసు శిక్షణ మైదానంలో వారం రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల ప్రాణాలతో పాటు ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో డీఆర్ఎఫ్ పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం హైడ్రా విధులు కూడా అదనంగా చేరాయని తెలిపారు. హైడ్రాపై ఉన్న నమ్మకంతో ప్రభుత్వం పలు బాధ్యతలు అప్పగిస్తోందని, వాటిని సక్రమంగా నెరవేర్చాలని ఆయన సూచించారు.

ఇటీవల ఇసుక అక్రమ రవాణాను నియంత్రించే బాధ్యతను కూడా హైడ్రాకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ బాధ్యతలను సిబ్బంది ఎంతో శ్రద్ధగా, బాధ్యతతో నిర్వర్తించాలని ఆయన అన్నారు. పోలీసు పరీక్షలో కొద్ది మార్కుల తేడాతో ఉద్యోగం పొందలేని వారిని అవుట్ సోర్సింగ్ విధానంలో తీసుకున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# రాజకీయాల్లో కేసీఆర్ శకం ముగిసింది.. అలా మాత్రమే ఆయనను గౌరవిస్తాం: మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ శకం ముగిసిందని, ఉద్యమ నేతగా మాత్రమే ఆయనను గౌరవిస్తామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేసీఆర్ చెప్పినంత మాత్రాన తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా అని ఆయన ప్రశ్నించారు. నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నారని, తమ గ్రాఫ్ ఎలా పడిపోతుందని నిలదీశారు.ఫామ్ హౌస్‌లో కూర్చొని పెన్ను, పేపర్‌తో గీస్తే గ్రాఫ్ పడిపోతుందా అని ఆయన అన్నారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు తమ వెంటే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఏడాది పాలనలోనే 56 వేల ఉద్యోగాలు ఇచ్చామని, రైతులకు రుణమాఫీతో సహా పలు కీలక హామీలను నెరవేరుస్తుంటే గ్రాఫ్ ఎలా పడిపోతుందో చెప్పాలన్నారు. కేసీఆర్ గ్రాఫ్ మొత్తం నేలమట్టమై ఫామ్ హౌస్‌కు పరిమితమైందని విమర్శించారు.

రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని వ్యాఖ్యానించారు. తండ్రీకొడుకులు మాత్రమే పార్టీలో ఉంటారని ఆయన అన్నారు. కేసీఆర్‌కు పగటి కలలు కనడం అలవాటుగా మారిందని విమర్శించారు. ఆయన శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటే మంచిదని హితవు పలికారు. పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టే బలం లేని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.

## నేటి యువత! పుట్టుకతో వృద్ధులా?



**సత్యమేవ జయతే – లైఫ్ స్టోరీస్** అప్పుడప్పుడు నాకు వీధుల్లో నడుం వంగిపోయిన ముసలమ్మ, ముసలయ్యలు కర్ర పట్టుకుని అడుగులో అడుగు వేసుకుంటూ నడుచుకుంటూ వెళ్లడం కన్పిస్తుంది. నడుం వంగిపోవడం వల్ల వాళ్ల విజన్ కేవలం వాళ్లు నిలుచున్న చోటి నుండి రెండు మూడు అడుగులు మాత్రమే కన్పిస్తుంది. దూరంగా చూడాలంటే నడవడం ఆపేసి తల పైకెత్తి చూడాలి.
అలాగే నాకు అప్పుడప్పుడూ 20–30 ఏళ్లు కూడా నిండకుండానే కాస్త దూరం నడవడానికి ఆపసోపాలు పడే యువతరం కూడా కన్పిస్తూ ఉంటారు. అడుగులు వేసే కొద్దీ వాళ్ల మొహంలో రకరకాల హావభావాలు మారుతూ ఉంటాయి. అబ్బ, అయ్య అనుకునేలా మూతి ముప్పై వంకర్లు తిరుగుతూ ఉంటుంది, ఆయాసం కూడా వస్తూ ఉంటుంది.
ఈ రెండు దృశ్యాలకూ మధ్య నాకు పొంతన కుదరదు. అసలు ఎప్పుడూ ఫోన్లు చేతిలో పెట్టుకుని గేమ్స్ ఆడుకుంటూ, ఛాటింగ్ చేసుకుంటూ తమకి ఓ శరీరం ఉందనీ, దానికి అప్పుడప్పుడు పని చెప్పాలని, ఒళ్లొంచాలనీ కూడా మర్చిపోయి... అదేమంటే "మేము యూత్" అని ఫోజులు కొట్టే యువతని ఏమనాలో కూడా అర్థం కాదు. సరిగ్గా నాలుగడుగులు కూడా వెయ్యలేరు. గంటసేపు ఓచోట స్థిరంగా కూర్చుని పనిచెయ్యలేరు. నిముషానికి పది డీస్ట్రక్షన్స్ . కోరుకున్నవన్నీ కొంటున్నా, ఇష్టమొచ్చినట్లు తిరుగుతున్నా బోర్.. బోర్ అంటూ చికాకు మొహం పెట్టేస్తారు. అది చూడలేక చావాలి. వీళ్ల కన్నా రేపో ఎల్లుండో చావు దగ్గరపడుతున్నా ఓపికగా తమ పనులు తాము చేసుకుంటున్న పెద్ద వాళ్లు వంద రెట్లు నయం.
అసలు కొన్నిసార్లు అన్పిస్తుంది.. ఇలాంటి సత్తువ లేని యువతరం రేపు 40, 50, 60 ఏళ్లు వచ్చేసరికి ఎలా ఉంటారో ఊహకు కూడా అందదు!
తిండి లేదా అంటే కడుపు నిండా తింటారు. బిర్యానీలూ, పేస్ట్రీలూ, పిట్జాలూ, చికెన్ లెగ్ పీస్‌లూ, పానీపూరీలూ.. కన్పించిందల్లా తినేస్తూనే ఉంటారు. కానీ ఓపిక ఉండదు. శరీరంలోనే కాదు, మనస్సులోనూ బద్ధకం, నిస్సత్తువ. ఎందుకు వచ్చిందిరా దేవుడా ఈ జీవితం అనుకునే బాపతు. మాటల్లో ఎనర్జీ ఉండదు, చూపులన్నీ జీవం కోల్పోయి కనీసం లూబ్రికేషన్ కూడా లేకుండా ఎండిపోయి ఇవ్వాళో రేపో టపా కట్టేటట్లుంటాయి.
బాడీ లాంగ్వేజ్‌లో డైనమిజం ఉండదు.
ఇది కాదు లైఫ్! చెమటలు దిగగారేలా కష్టపడండి.. ఏమీ అవ్వదు! కలర్ తగ్గిపోతామనీ, టాన్ అయిపోతామనీ.. ఒళ్లునొప్పులు వస్తాయనీ భయపడిపోయే సుకుమారపు జీవితం వదిలిపెట్టండి. సమ్మర్‌లో గాలి ఆడక తప్పించి ఈ మధ్య కాలంలో ఇంటెన్షనల్‌గా కష్టపడి ఎంతమంది మీ చెమటని మీరు కళ్లారా చూశారు? ఒళ్లంతా చెమటలు దిగగారేటప్పుడు శరీరం, మనస్సూ ఫీలయ్యే ఓ లయబద్ధమైన హార్మోనీ ఎంతమంది ఈ మధ్య కాలంలో చవిచూశారు?
తిండి తినడం... ఫేస్‌బుక్, వాట్సప్‌లో కబుర్లు చెప్పుకోవడం, నిద్రపోవడం మాత్రమే కాదు. ఇవన్నీ లేనప్పుడు శరీరానికి ఉన్న ఫిజికల్ యాక్టివిటీని గుర్తు తెచ్చుకుని.. ఫోన్ పక్కన పడేసి కాస్త కష్టపడండి. లేదంటే.. 80 ఏళ్లకు కాదు, 35–40 ఏళ్లకు వంగబడి, స్పాండిలైటిస్‌తో తల అటూ ఇటూ తిప్పలేక, ఓ పదినిముషాలు నిలబడితే లోయర్ బ్యాక్ కలుక్కుమంటూ, కాస్త నడిస్తే మోకాళు ,, మజిల్ పెయిన్స్ వస్తూ ఎందుకూ పనికిరాకుండా మిగిలిపోతారు! ఇదా క్వాలిటీ లైఫ్? ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోండి.
రైటెడ్ బై ..... మీ బత్తుల విక్రం

## గద్వాల జిల్లాలో భూమిలేని దళితులకు కోసం వచ్చిన 11 కోట్లు దళితులకు ఖర్చు చేయకుండా వెనక్కుపంపించి దళితులకు అన్యాయం చేశారు

- భారత్ మాల రోడ్లకు, వివిధ ప్రాజెక్టులకు వందల ఎకరాల భూములు దొరుకుతాయి, కానీ దళితులకు మాత్రమే భూములు దొరకడం లేదా
- గద్వాల ఎస్సి కార్పొరేషన్ ఇడి రమేష్ బాబును ఆ కుర్చీ నుండి తొలగించాలి
- మాచర్ల ప్రకాష్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

జోగులాంబ గద్వాల జిల్లా



**సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల** జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా లో భూమి లేని నిరుపేద దళితులకు 3 ఎకరాల భూమి కోసం గత ప్రభుత్వంలో వచ్చిన 11 కోట్ల రూపాయలు కార్యాలయాలలో ఏసీ రూములలో కూర్చొని భూమిదొరకలేదనే సాకుతో 11 కోట్ల రూపాయలు దళితుల అభివృద్ధికి, జీవనోపాదికి వినియోగించకుండా ఖర్చు చేయకుండా వెనక్కి పంపించి దళితులకు తీవ్రమైన అన్యాయం ఎస్సి కార్పొరేషన్ ఇడి రమేష్ బాబు, తహసీల్దార్లు చేసారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్ అన్నారు,హౌ7 లక్షలకు ఒక ఎకరా భూమి దొరుకుంతుందని కానీ అధికారులు దళితుల కోసం భూములు చూడకుండా భూములు దొరకడం లేదని తప్పుడు సమాచారం ఇవ్వడం ద్వారా 11 కోట్ల రూపాయలు దళితుల నోటి దగ్గరికి వచ్చిన డబ్బులు మనకు ఖర్చు చేయకుండా వెనక్కు పోవడం చాలా అన్యాయం అక్రమం అని అన్నారు, భారత్ మాల రోడ్లకు, వివిధ ప్రాజెక్టులకు వందల ఎకరాల భూములు 4,5,లక్షలకు దొరుకుతాయి కానీ దళితులకు మాత్రమే భూములు దొరకడం లేదా అన్నారు గట్టు, కేటీ దొడ్డి మండలాలో 7 లక్షలకు ఎకరా దొరికేవని కానీ అధికారులు కుట్ర చేసి 11 కోట్ల రూపాయలు దళితులకు వినియోగించకుండా కుట్ర చేసారని అన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా దళితులకు అన్యాయమే జరుగుతుందని నిరుపేద దళితులను అధికారంలో ఉన్న వారు దళితులను అభివృద్ధి చేయడం లేదని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం దళితులకు బడ్జెట్ లో కెటాయించిన 25 వేలకోట్లు నిధులు దళితుల కోసం ఖర్చు చేయడం లేదని దళితులకు భూములు, వ్యాపారాలు లేకుండా, జరిగే కుట్ర వేల యేండ్ల నుండి జరుగుతుందని దళితులె వారి అభివృద్ధి కోసం ప్రాణాలికలు వేసుకొని ప్రభుత్వంతో పోరాడాలని అన్నారు. వెనకకు వెళ్లిన 11 కోట్ల రూపాయలు తిరిగి వెనక్కి గద్వాలకు ఇవ్వాలని భూములు మేము చూపిస్తామని అన్నారు దళితుల ఐక్యమంత్యంతో బెరసారాలు ఆడే రాజకీయాలు,శక్తిని పెంపోందించుకోవాలనీ దళితులు ఐక్యమత్యం కావాలని కోరారు,11 కోట్ల రూపాయలు వెనక్కి పంపేలా చేసి దళితులకు అన్యాయం చేసిన జోగులాంబ గద్వాల ఎస్సి కార్పొరేషన్ ఇడి రమేష్ బాబు గారిని ఆ కుర్చీ నుండి తొలగించాలనీ డిమాండ్ చేశారు.

# డాక్టర్లు రోగులకు నిరంతరం అందుబాటులోవుండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సత్యమేవ జయతే:మెదక్** డాక్టర్లు నిరంతరం రోగులకు అందుబాటులో ఉండాలని,రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు.గురువారం మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. డాక్టర్ ల తోను, రోగులతో మాట్లాడారు. . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల కు మెరుగైన వైద్యం అందించాలని
ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులోఉండాలన్నారు
డాక్టర్ తో వివిధ రకాల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు.లా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది, తదితరులున్నారు.
ప్రతీ ఇంటికి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (ఓటర్ స్లిప్) అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.
గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో
హవేలి ఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక కలెక్టర్ ను కలిశారు.హవేలీ ఘన్పూర్ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ ఔరంగాబాద్ లో పోలింగ్ స్టేషన్ నెంబర్ 428 లో జిల్లా కలెక్టర్ తన ఓటు హక్కుకు సంబంధించిన ఓటర్ స్లిప్ ను తాసిల్దార్ జిల్లా కలెక్టర్ కు అందజేశారు.
జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తయిన తరువాత రిపోర్టు సమర్పించాలని సంబంధిత అధికారులు, తహసీల్దర్‌లను ఆదేశించారు. షె డ్యూల్ ప్రకారం ఓటర్ స్లిప్స్ పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు..ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్, టీచర్లు తమ ఓటు హక్కును ఈనెల 27వ తారీఖున తమ తమ పోలింగ్ కేంద్రాలలో వినియోగించుకోవాలని తద్వారా ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## వనం నుంచి జనంలోకి రామక్క దేవత.. భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం





సత్యమేవ జయతే – ఆళ్లపల్లి
ఆళ్లపల్లి, ఫిబ్రవరి 20 : కొమరం వంశీయుల ఆరాధ్య దైవమైన రెక్కల రామక్క జాతర జనసంద్రమైంది. గురువారం సాయంత్రం పాండువుల గుట్ట నుంచి వనదేవతను ఆలయ ప్రాంగణంలోని గద్దెల వద్దకు పూజారులు, కొమరం వంశీయులు తీసుకొచ్చారు. దీంతో ఆ ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడింది. వనదేవతను తీసుకువస్తున్న సమయంలో కొమరం వంశీయులు కమిటీ సభ్యులు గిరిజన సంప్రదాయాలతో ముత్యాలతో ఆడుతూ ఎంతో అంగరంగ వైభవంగా పాండవుల గుట్ట నుండి గుడి ప్రాంగణానికి దేవతను తీసుకువచ్చారు. ఈ జాతరకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి వనదేవతలను ద ర్శి ం చ ు క ు న ్న ా ర ు . అనంతరం దేవాలయ ప్రాంగణంలో గిరిజన ముత్యాలు చేశారు. జాతర పురస్కరించుకొని మూడు రోజులపాటు నిర్వహించిన వాలీబాల్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మండల కేంద్రంలో అతిపెద్ద జాతర కావడంతో ఇల్లెందు డిఎస్పి చంద్రభాను, అల్లపల్లి ఎస్సై రతీష్ తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, పిఎసిఎస్ చైర్మన్ గుగ్గిల రామయ్య, రైతు సమన్వయ కమిటీ సభ్యుడు కొమరం వెంకటేశ్వర్లు, భారతీయ ఆదివాసి సమ్మేళన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కొమరం లక్ష్మణరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాయం నరసింహారావు, ఆలయ కమిటీ సభ్యులు కొమరం సత్యనారాయణ, కొమరం రాంబాబు, టీచర్ కృష్ణంరాజు, రవి, వెంకటేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం: - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

**సత్యమేవ జయతే – తెలంగాణ** మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్తగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గారి విజయాన్ని కాంక్షిస్తూ ఈరోజు సిర్పూర్ కాగజ్ నగర్ లోని వినయ్ గార్డెన్స్ లో నిర్వహించిన సన్నాహక సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి సీతక్క గారితో పాటు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సీతక్క గారికి,శ్రీ గణేష్ గారికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. సమావేశానికి విచ్చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి శ్రీ గణేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైందని, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ఎన్నికలలో పోటీ చేయకుండా పరారైందని, కాంగ్రెస్ గెలుపును అడ్డుకోవడానికి లోపాయి కారీగా బిజెపి పార్టీకి బిఆర్ఎస్ పార్టీ సహకరిస్తుందని, కావున విజ్ఞులైన పట్టభద్రులు వివేకంతో ఆలోచించి రాష్ట్రాన్ని సంక్షేమం ,అభివృద్ధి లలో అగ్రగామిగా నిలుపుతున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడాలని, అభివృద్ధి మరింతగా పురోగమించాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారి గెలుపు చాలా అవసరమని, బిఆర్ఎస్ బిజెపిల కుట్రలను ఛేదించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే నిరుద్యోగ యువతకు 50 వేల ఉద్యోగాలకు పైగా ఇచ్చిందని, భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ ప్రకటనలు, ఉద్యోగ నియామకాలు చేపట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుని ఉందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయింది నీళ్లు, నిధులు, నియామకాల కోసమని ఈ మూడింటిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన మరుక్షణం నుంచి నీళ్లు, నిధులు, నియామకాలపై దృష్టి పెట్టిందని, పేద పిల్లలు రెసిడెన్షియల్ స్కూళ్లలో అత్యున్నత విద్యా ప్రమాణాలు అందుకునేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తుందని, అందుకని కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘన విజయం అందేలా పట్టబద్రులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం సాధించేంతవరకు అహోరాత్రులు కష్టపడాలని, అందుకు తామందరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు చేదోడు వాదోడుగా ఉండడానికి ఇక్కడకు వచ్చామని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాలతో ఇక్కడకు వచ్చి మీ అందరికి దిశా నిర్దేశం చేస్తున్నామని, కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా మంచి మనసుతో పనిచేసి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో కొమరం భీం ఆసీఫాబాద్ జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్,ఆదిలాబాద్ పార్లమెంటు, ఆసిఫాబాద్, సిర్పూర్ కాగజ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పోక్సో చట్టం అంటే ఏమిటి








**సత్యమేవ జయతే- తెలంగాణ** పోక్సో చట్టం అనేది లైంగిక నేరాల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించే భారతీయ చట్టం. బాలబాలికలపై లైంగిక వేధింపులకు సంబంధించి లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (Protection of Children from Sexual Offenses Act, 2011) ని 2012 మే 22న భారత పార్లమెంటు ఆమోదించింది,%ౡ1ౚౡ2ౚౡ3ౚ% ఇది ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్, 2012గా 2012 నవంబరు 14 నుండి అమలులోకి వచ్చింది.

భారతదేశంలోని మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఒక మార్గదర్శకాన్ని ఆమోదించింది. చట్టానికి అనుగుణంగా ప్రభుత్వం రూపొందించిన నిబంధనలను కూడా నవంబరు 2012లో నోటిఫై చేయడంతో చట్టం అమలుకు సిద్ధమైంది.మరింత కఠినమైన చట్టాల కోసం అనేక డిమాండ్లు ఇంకా ఉన్నాయి.ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్, 2012

లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం%ప్రపంచంలోనే అత్యధిక పిల్లల జనాభా ఉన్న దేశాల్లో భారతదేశం ఒకటి. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల సంఖ్య 472 మిలియన్లు కాగా ఇందులో 225 మిలియన్ల మంది బాలికలు ఉన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం దేశంలోని బాలల రక్షణ భారతీయ పౌరులకు హామీ ఇవ్వబడింది.%ౡ9ౚౡ10ౚ

పోక్సో చట్టం 2012 ముందు అమలులో ఉన్న చట్టాలు

పోక్సో చట్టం 2012 ముందు, గోవా చిల్డ్రన్ యాక్ట్ 2003 అనేది పిల్లల లైంగిక వేధింపులకు సంబంధించిన ఏకైక చట్టం.%ౡ11ౚ% బాలలపై లైంగిక వేధింపుల నేరాలు భారతీయ శిక్షాస్మృతి 1860లోని సెక్షన్ల కిందకు వచ్చేవి.

అవి..

1.ఐ.పి.సి. (1860) సెక్షన్ 375- అత్యాచారం

2.ఐ.పి.సి. (1860) సెక్షన్ 354- దౌర్జన్యం, స్త్రీ అణకువకు భంగం కలిగించడం

3.ఐ.పి.సి. (1860) సెక్షన్ 377- అసహజ నేరం

4.ఐ.పి.సి. సెక్షన్ 511- నేరాలు చేయటానికి ప్రయత్నించడం

అయితే, ఇవి పిల్లలను సమర్థవంతంగా రక్షించలేకపోయేవి. అందుకని ప్రభుత్వం సమగ్రమైన చట్టాన్ని రూపొందించాలని నిర్ణయించింది. పిల్లలపై జరుగుతున్న అకృత్యాలను అడ్డుకోవడం కోసం పోక్సో చట్టాన్ని రూపొందించింది. వికృత చేష్టలతో పిల్లలు జీవించే హక్కును హరించిన వారికి ఈ చట్టం కఠినంగా శిక్షిస్తుంది. శారీరకంగా, మానసికంగా వారిని వేధిస్తే నిందుతులపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటారు. 2012లో వచ్చిన ఫోక్సో చట్టం 18 ఏళ్లలోపు పిల్లలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది. వారిపై అత్యాచారానికి పాల్పడే నిందితులకు కఠినమైన శిక్షలతో పాటు మరణశిక్ష కూడా విధిస్తారు.

## బీరంగూడ నందు గల స్వధార్ హెూమ్ ని సందర్శించిన జిల్లా న్యాయ సేవ గారి సంస్థ కార్యదర్శి బి రమేష్



**సత్యమేవ జయతే- సంగారెడ్డి** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి జి.భవానీ చంద్ర ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ గురువారం బీరంగూడ నందు గల స్వధార్ హెూమ్ ని సందర్శించారు ఈ స్వధర్ హెూమ్ నందు ఆపదలో ఉన్న మరియు ఎలాంటి సామాజిక మరియు ఆర్థిక మద్దతు లేని మహిళలకు ఆశ్రయం, ఆహారం, దుస్తులు, వైద్య చికిత్స మరియు సంరక్షణ యొక్క ప్రాథమిక అవసరాలు తీర్చడం అని తేలిపారు.మరియు మైనర్ బాలికలు కేసులు లో ఉన్నా వారికి ఆశ్రయం ఈ స్వధార్ హెూమ్ నందు ఉన్నందున వారికి తిండి, ఆశ్రయం ఎలా ఉందో అదిగి తెలుసుకున్నారు.ఈ సందర్శన లో జడ్జి బి.రమేష్ మరియు స్వధార్ హెూమ్ నిర్వాహకులు సుజాత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో డ్రగ్స్ పార్టీపై పోలీసుల దాడులు



**సత్యమేవ జయతే- నార్సింగి** ఐదుగురికి డ్రగ్స్ పాజిటివ్, రిమాండ్‌కు తరలింపు.డ్రగ్స్ కేసులో రెండోసారి పట్టుబడ్డ ప్రియాంకారెడ్డి.మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జిఆర్సి రెసిడెన్సీ భవనంలో మధ్యాహ్నం సమయంలో పెంట్ హౌస్ పైన గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసిన మాదాపూర్ పోలీసులు.నలుగురు స్నేహితులతో కలిసి పార్టీ చేసుకుంటుండగా.. దాడి చేసిన సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు.యూరిన్ టెస్ట్ కిట్టు ద్వారా డ్రగ్ స్క్రీన్ టెస్ట్ నిర్వహించగా గంజాయి తీసుకున్నట్లు నిర్ధారణ .మత్తు పదార్థాలు సేవిస్తున్న ఐదుగురి పేర్లు ఏ వెంకటేష్, పి విజయ రెడ్డి, ఎం రాహుల్, ఎస్ శివకుమార్, ప్రియాంక రెడ్డిగా గుర్తించిన పోలీసులు .నలుగురు వ్యక్తులు నిజాంబాద్ కు చెందిన వారు కాగా ప్రియాంక రెడ్డి హైదరాబాద్ వాసిగాగు ర్తింపు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న పోలీసులు.....

## డంపింగ్ యార్డ్ రద్దు గురించి సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచించాలి

**ప్రజా ఉద్యమాలను నిర్బంధాలతో అణచివేయలేరు**

**-జిల్లా కలెక్టర్ ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదించాలి**

**-చెత్త పోసేందుకు ప్రత్యామ్నాయాలు వెతకండీ**

**-ప్యారానగర్‌లో చెత్త పోస్తామంటే ప్రజలు ఒప్పుకోరుసీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా, వినతి**

**-వేలాదిగా తరలి వచ్చిన నల్లవల్లి, గుమ్మడిదల ప్రజలు**

**-కేకే భవన్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ**



**సత్యమేవ జయతే- సంగారెడ్డి** పార్యానగర్‌లో జీహెచ్ఎంసీ పెట్టనున్న డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయడం గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచించాలని, ప్రజా ఉద్యమాలను నిర్బందాలతో అణచివేయాలని చూస్తే ప్రజలు మరింత తిరగబడతారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేకే భవన్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ఎదుట బైటాయించి ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి గుమ్మడిదల, నల్లవల్లి, ప్యారానగర్ ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నందున అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల పక్షాన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా ఏకపక్షంగా డంపింగ్ యార్డ్ పెట్టాలని నిర్ణయించడం సరైంది కాదన్నారు. గుమ్మడిదల ప్రాంతమంతా పచ్చటి పాడి పంటలతో కళకళలాడుతదని, నిత్యం కూరగాయలు, ఇతర పంటలు హైదరాబాద్‌కు సరఫరా అవుతాయన్నారు. ప్యారానగర్‌కు ఒక పక్క పచ్చటి అడవులు, మరో పక్క ఎయిర్‌ఫోర్స్ ఉన్నాయనే విషయాల్ని సైతం అధికారులు విస్మరించి గుడ్డిగా చెత్త డంపింగ్ యార్డ్ పెట్టాలని నిర్ణయాలు తీసుకోవడం అనాలోచిత చర్య అన్నారు. డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని 17 గ్రామాలకు చెందిన 40 వేల మంది ప్రజలు ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నారన్నారు. ప్రజలంతా రోడ్లెక్కి వివిద రూపాల్లో ఆందోళనలు చేస్తున్నా జిల్లా కలెక్టర్ స్పందించకపోవడం సరైంది కాదన్నారు. డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని కోరుతూ ప్రజలు పోరాడుతున్నందున వాస్తవ పరిస్థితుల్ని గమనించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సిన భాద్యత జిల్లా కలెక్టర్‌పై ఉన్నదన్నారు. గుమ్మడిదల మండలమంతటా పోలీస్ బలగాల్ని మోహరించి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. నిర్బంధాల ద్వారా ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూస్తే ప్రజలు మరింత చైతన్యంతో తిరగబడతారని స్పష్టం చేశారు. తక్షణమే పోలీస్ పికెట్‌ను ఎత్తివేసి పోలీసుల్ని వెనక్కు రప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్నంలో పోగయ్యే లక్షలాది మెట్రిక్ టన్నుల చెత్తను పోసేందుకు పచ్చటి అడవులు, పాడి పంటలు పండే పొలాలు, ప్రజలు జీవించే గ్రామాల మధ్య కాకుండా జనజీవనముండే ప్రాంతాల్లో కాకుండా దూరపు కొండల్లో డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్యారానగర్- నల్లవల్లిలో డంపింగ్ యార్డ్ పెడితే ఆ ప్రాంతమంతా కాలుష్య కోరల్లో చిక్కి ప్రజలు జీవించే పరిస్థితి లేకుండా పోతుందన్నారు. ఇప్పటికే పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం వల్ల జిన్నారం, బొంతపల్లి,పటాన్‌చెరు ప్రాంతమంతా పరిసరాలు, పర్యావరణం దెబ్బతినడం వల్ల అక్కడ ప్రజలు జీవించలేకపోతున్నారన్నారు. డంపింగ్ యార్డ్ పెట్టి పచ్చగా ఉన్న గుమ్మడిదల ప్రాంతాన్ని చెత్తకుంపటి చేయొద్దని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని ప్రజలు 16 రోజులుగా ఆందోళనలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవట్లేదన్నారు. అందుకే కలెక్టరేట్ ఎదుట ధర్నా, ర్యాలీ చేశామన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమాన్ని ఇందిరాపార్క్ వరకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం, అధికారులు ఆలోచించి డంపింగ్ యార్డ్‌ను రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని, ఆ పోరాటంలో సీపీఐ(ఎం) ముందు భాగాన నిలుస్తుందని హామీ ఇచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, ఏజేసీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ పెడితే గుమ్మడిదల మండలంలోని 17 గ్రామాలు పడావుపడిపోతాయని ఇవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు, నిర్బంధాలకు భయపడేది లేదని, ప్రభుత్వం దిగి వచ్చే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. శాంతియుత పద్ధతుల్లో 16 రోజులుగా పోరాటాన్ని కొనసాగిస్తున్నామని, గ్రామాల్లోంచి ప్రజల్ని బయటికి రాకుండా పోలీస్‌లు నిర్బంధించడం%బ% అప్రజాస్వామికమన్నారు. తమ న్యాయమైన పోరాటం విజయం సాధించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎఓకు వినతి పత్రం ప్యారానగర్-నల్లవల్లి డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టరేట్ ధర్నా అనంతరం కలెక్టరేట్ ఎఓ పరమేశంకు వినతిపత్రం అందజేశారు. గుమ్మడిదల ప్రాంతంలో తక్షణమే పోలీస్ పికెట్‌ను ఎత్తివేయాలని, ప్యారానగర్ భూముల్ని సర్వే చేయాలని, డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని కోరుతు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు, రైతులు మాట్లాడుతూ మా ప్రాణాలు పోయినా ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్‌ను పెట్టనీయబోమని స్పష్టం చేశారు. తమ భూముల్ని సర్వే చేయాలని కోరారు. ప్యారానగర్‌లో ప్రభుత్వ భూములే లేవని, అలాంటప్పుడు డంపింగ్ యార్డ్‌కు 152 ఎకరాల్ని ఎలా కేటాయించాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, కె.రాజయ్య, అతిమేల మాణిక్, జి.సాయిలు, ఎం.నర్సింహులు, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వర్, ప్రవీణ్‌కుమార్, నాయకులు పాండురంగారెడ్డి, అశోక్, రమేష్ గౌడ్, జేఏసీ నాయకులు కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ శంకరయ్య, , సురేష్, మల్లేశ్, శ్రీనివాస్, ఉదరు, అంజేయులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చిన్న మైల్ అంజిరెడ్డి గెలుపు ఖాయం దేశ్ పాండే



**సత్యమేవ జయతే- సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా పట్టణం లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థి డాక్టర్ చిన్న మైల్ అంజిరెడ్డి గారికి మద్దతుగా సంగారెడ్డి పట్టణం లో విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది గ్రాడ్యుయేట్ మేధావులను ఉపాధ్యాయులు లను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసనమండలికి స్వాగతించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లోపోచారం రాములు మందుల నాగరాజ్ ద్వారక రవి మీనా గౌడ్ శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ గ్రాడ్యుయేట్ మేధావులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో మైనర్ బాలికపై లైంగిక దాడి నిద్రలో నిఘా వ్యవస్థ!

**సత్యమేవ జయతే- సంగారెడ్డి** రాష్ట్ర ప్రజల భద్రత కోసం కఠినమైన నిఘా వ్యవస్థ ఉందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ, నిఘా లోపంతో రాష్ట్రంలో నేరాలు పెరుగుతున్నట్లు అనిపిస్తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలోని పసలవాడి గ్రామంలో మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో మైనర్ బాలికపై ఇద్దరు యువకులు లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది.స్థానికుల సమాచారం మేరకు, ఇంటి బయట ఆడుకుంటున్న 8 ఏళ్ల బాలికను ఇద్దరు యువకులు బలవంతంగా పొదల్లోకి తీసుకెళ్లి దాడికి పాల్పడ్డారు. బాలిక గాయాలతో అరుస్తుండగా, గ్రామస్తులు అక్కడికి చేరుకుని నిందితుల్లో ఒకరిని పట్టుకున్నారు. మరో నిందితుడు అక్కడి నుంచి తప్పించుకున్నాడు.గాయపడిన బాలికను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## జిన్నారం మండలంలో రైతులకు వ్యవసాయానికి సలహాలు సూచనలు కరువు

**సత్యమేవ జయతే- జిన్నారం**"జిన్నారం మండలంలోని రైతాంగం పూర్తిగా నష్టపోతుంది, రబి సీజన్లో వరి నాట్లు, వేసినప్పటికీ రకరకాల రోగాలు వరికి వ్యాపించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రోగాలు తగ్గక వేసిన నాటుమడ్లు వదిలేశారు. రైతులకు సలహాలు సూచనలు లేక, ఇబ్బందులు పడడమే కాక, మానసికంగా ఇబ్బందులు గురవుతున్నారు. రకరకాల మందులు తెచ్చి, వేసిన ఎలాంటి ప్రత్యామయం దొరకపోవడంతో లబోదిబోమంటున్నారు. మండలంలో వ్యవసాయ శాఖ కార్యాలయం ఉన్నప్పటికీ, కార్యాలయానికి ఎప్పుడు వస్తున్నారో, తెలువని పరిస్థితి నెలకొంది ఎప్పుడు చూసినా కార్యాలయం మూతపడే ఉంటుందని, వారిని అడిగేనాధుడే కరువయ్యారన్నారు . వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు లేక, వరికి వైరస్లు సోకినప్పుడు, తమకు తగిన మందులు చెప్పకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. అసలు వ్యవసాయ అధికారులు ఉన్నట్టా లేనట్టా అనె సందేహం నెలకొంది.



సత్యమేవ జయతే



## ఏఐజీ హాస్పిటల్‌కు కేసీఆర్.. సాధారణ పరీక్షల కోసమే!



**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానకు వెళ్లారు. సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం హాస్పిటల్‌కు చేరుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. వైద్య పరీక్షల అనంతరం ఆయన తిరిగి ఇంటికి చేరుకోనున్నారు. కాగా, బుధవారం పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశానికి కేసీఆర్ హాజరైన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చూడటానికి తెలంగాణ భవన్‌కు పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చింది. చాలారోజుల తర్వాత కేసీఆర్ తెలంగాణ భవన్‌కు రావడంతో ఆయన ను చూడాలని, ఆయనతో సెల్ఫీ దిగాలనే ఉత్సాహంతో యవకులు తరలివచ్చారు. మ ధ్యాహ్నం ఒంటిగంటకు కేసీఆర్ వస్తారని షెడ్యూల్ ప్రకటించినప్పటికీ, ఉదయం 10గంటల నుంచే యువకులు గేట్ల వద్ద పడిగాపులు కాశారు.

పార్టీ ఆహ్వానించిన నేతలనే లోపలికి అనుమతించగా, మిగతా వారు అక్కడే ఉండి కేసీఆర్ కోసం ఎదురుచూశారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత కేసీఆర్ రావడంతో ఒక్కసారిగా బయట ఉన్నవారు తోసుకొచ్చారు. కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం.. సీఎం.. అంటూ నినాదాలు చేశారు. కేసీఆర్‌తో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. వీలుపడని వారు ఆయన కారు దిగుతుండగా సెల్ఫీలు దిగారు

## మహా కుంభమేళ ప్రయాగ రాజ్ కు వెళ్ళనున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



**సత్యమేవ జయతే. వికారాబాద్ టౌన్. వికారాబాద్** ఎంఎల్ఏ తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం శనివారం మహా కుంభమేళ ప్రయాగ రాజ్ లో ఉండనున్నారు. వికారాబాద్ నియోజక వర్గ ప్రజలు గమనించాలని కోరారు. 21. 22.తేదిలో స్పీకర్ ఇంటి వద్దకు వెళ్ళ కూడదు. ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం తెలిపారు

## దన్నారం గడ్డ మైసమ్మ పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.





సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్. వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ధన్నారం గడ్డం మైసమ్మ జాతరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వచ్చి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం 30 లక్షల సిసి రోడ్ల నిర్మాణం ప్రారంభించారు ఈ కార్య క్రమంలో వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి నాయకులు జంగయ్య వెంకట్ రెడ్డి మల్లేష్ నగేష్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

### అంత్యక్రియల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు



**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ నివాసి కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి తల్లి మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి వారితోపాటు బిరదర్ రామ్ శెట్టి,నగేష్ రెడ్డి,బాబురావు నాగిరెడ్డి, నగేష్ రెడ్డి, దత్తు గొల్ల, వైద్యనాథ్, గొల్ల మారుతి, చాకలి రవి, బీరాదర్ సాగర్, కురుమ నగేష్ తదితరులు పాల్గొన్నారు

## మండల మార్పుకు వ్యతిరేకంగా నాగన్ పల్లి గ్రామస్తుల వినతి పత్రం

**సత్యమేవజయతేనారాయణఖేడ్**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డివిజన్ కంగ్టి మండలములోని నాగన్ పల్లి గ్రామమును నూతన మండలముగా ఏర్పడనున్న తడ్కల్ నందు చేర్చకుండా యథావిధిగా కంగ్టి మండలములో కొనసాగించుట లేదా ఇటీవల నూతన మండలముగా ఏర్పాటైన సిర్గాపూర్ నందు చేర్చుటకై రెవెన్యూ డివిజనల్ అధికారికి విన్నవించనైనది .

నారాయణఖేడ్ డివిజన్, కంగ్టి మండలములోని నాగన్ పల్లి గ్రామస్థులము కంగ్టి మండలము ఏర్పడిన నాటి నుండి ఏళ్ళ తరబడి కంగ్టి మండలములో కొనసాగుచున్నాము. కాగా, ఇటీవల తడ్కల్ నూతన మండల కేంద్రముగా ఏర్పడనున్నందున మా నాగన్ పల్లి గ్రామమును నూతన తడ్కల్ మండలములో చేర్చుటకు ప్రతిపాదించుచున్నారు. కాగా, మా యం.పి.టి.సి. గ్రామ మైనా గాజుల్పాడ్ మరియు నాగన్ పల్లి రెండింటిలో కేవలం నాగన్ పల్లిని మాత్రమే తడకల్ ల్లో చేర్చుతూ ఆ గ్రామము దాటి ఉన్న నాగన్ పల్లి నీ తడ్కల్లో ఏ కారణం చేత చేర్చుతున్నారో తెలియడం లేదు.

అదే విధంగా ప్రస్థుత కంగ్టి మండల కేంద్రములో బ్యాంకు, మార్కెట్, రవాణా సౌకర్యాలు మొదలగునవి అందుబాటులో ఉన్నవి. మాకు సిర్గాపూర్ మరియు కంగ్టి రెండు కేవలం 11 కి||మీ||ల దూరం ఉండగా తడ్కల్ 15 కి||మీ||ల దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ప్రత్యేక మార్గం అయినందున రవాణా వ్యవస్థ సరిగ్గా లేనందున గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది.కావున గ్రామములో ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తము క్యాంపు నిర్వహించి గ్రామస్థులందరి అభియాప్రాయాలను పరిగణలోనికి తీసుకొని, మా నాగన్ పల్లి గ్రామమును యథావిధిగా కంగ్టి మండలంలో కొనసాగించాలని లేదా ఇటీవల నూతన మండలముగా ఏర్పాటైన సిర్గాపూర్ నందు చేర్చుటకై తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని తమరితో సవినయముగా నాగన్ పల్లి గ్రామ ప్రజలు రెవెన్యూ డివిజనల్ అధికారిని కోరనైనది.





## ఎల్లాలింగేశ్వర మహారాజ్ జాతర మహోత్సవంలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే

సత్యమేవజయతేబినాగల్ గిద్దనాగల్ గిద్ద మండల పరిధిలోని ఔదత్ పూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం ఎంతో అంగరంగా వైభవంగా నిర్వహించే ఎల్లాలింగేశ్వర మహారాజ్ జాతర మహోత్సవం శ్రీ మచ్చేందర్ నాథ్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతరలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారుఈ కార్యక్రమంలో వారితోపాటు గుండె రావు పాటిల్,అనిల్ పాటిల్, వినోద్ పాటిల్,సచిన్ పాటిల్ నాగల్ గిద్ద యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సంతోష్ అంబాజీ, నర్సింగ్ రావు పాటిల్, హనుమంతు, అంబదాస్, మల్లికార్జున్, మంజునాథ్,గ్రామ పెద్దలు భక్తులు, ప్రజలు,తదితర నాయకులు పాల్గొన్నారు





## టెక్స్ అకాడమీ చేత ఉచిత కంప్యూటర్ కోర్సులు

**- కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్**

సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్ ......శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్,సైన్స్ %ు% కామర్స్ డిగ్రీ కాలేజ్ లో

టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి బి.ఎస్.సి,బి.కాం, బి.ఎస్.సి (మైక్రోబయాలజీ) విభాగాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఉచిత ఆన్లైన్ స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహించింది. పరీక్షలో విజయం సాధించిన వారికి ఉచిత కంప్యూటర్ కోర్సులను అందించనున్నారు.అయితే ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్, సైన్స్ %ు% కామర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. జె.మందారిక, టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలియ జేసారు ఉచిత కోర్సులకు ఎంపికైనందుకు బానోత్ కుమార్, మహ్మద్ అష్వాక్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



ఈ సందర్భంగా. శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్, సైన్స్ %ు% కామర్స్ కాలేజ్ కామర్స్ విభాగాధిపతి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి ఉచిత స్కాలర్‌షిప్ పరీక్ష,

కోర్సులు, ప్లేస్మెంట్ అందించే డ్రైవ్లు విద్యార్థుల ప్రకాశవంతమైన కెరీర్కు ఖచ్చితంగా సహాయపడతాయని అన్నారు.

కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ ఉచిత స్కాలర్‌షిప్ పరీక్ష లో విజయం సాధించిన వారికి, కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని, టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నోవిజయాలుజిసాధించవచ్చన్నారు.

కార్యక్రమంలో లెక్చరర్ బి. శ్రీనివాస్ చిర్గులపల్లి, నరేష్, వెంకటమ్మ, వైష్ణవి శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్, సైన్స్ %ు% కామర్స్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల వసతి గృహం సిబ్బందిపై నివేదిక ఇవ్వవలసిందిగా కలెక్టర్ ఆదేశం



సత్యమేవజయతేబినారాయణఖేడ్కంగ్టి మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల వసతి గృహంలో ఉన్న సిబ్బంది తరచుగా విద్యార్థులతో పనిచేయిస్తున్నందుకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి గురువారం చర్యలు చేపట్టారు ఉదయం పూట అల్పాహారం విద్యార్థులతో తయారు చేయించిన హాస్టల్ సిబ్బందిపై విచారణ చేపట్టి నివేదిక ఇవ్వవలసిందిగా నారాయణఖేడ్ ఆర్ డి ఓ అశోక చక్రవర్తిని జిల్లా కలెక్టర్ ఆదేశించనైనది

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్ఎ ారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబరు చింతలపల్లి అశోక్ గౌడ్ గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు నారాయణఖేడ్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు తుర్కపల్లి మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్, పీఏసీయస్ చైర్మెన్ కృష్ణ గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వింజమూరి భుమన్న,హన్మ గౌడ్, వీరా రెడ్డి,ఇస్మాయిల్ గౌడ్,యెల్లా గౌడ్,మల్లా గౌడ్,బీఆర్ ఎస్ వీ డివిజన్ నాయకులు నరేష్ గౌడ్, కిషోర్ గౌడ్,హరీష్ గౌడ్,ప్రశాంత్ గౌడ్ నాయకులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలంటే కాంగ్రెస్ నేతలకు వెన్నులో వణుకు...!!



సత్యమేవజయతేబితెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలంటే కాంగ్రెస్ నేతలకు వెన్నులో వణుకు మొదలైనది గుబులు పుట్టిస్తున్న సర్వేలు తలలు పట్టుకుంటున్న కాంగ్రెస్ కీలక నేతలు స్థానిక ఎలక్షన్స్ అనగానే ఎంతో ఉత్సాహం చూపించే నాయకులు ముఖం చాటేస్తున్నారు సర్పంచ్ అభ్యర్థి నేను అంటే నేను అని చెప్పుకునే నాయకులు నేడు ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను గ్రహించి నేనుండ నేనుండా అని భయభ్రాంతులకు గురైతున్న వైనం

ఏది ఏమైనా బీఆర్ఎస్ పార్టీకే ప్రజల మద్దతు అని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్న కాంగ్రెస్ కీలక నేతలు బీఆర్ఎస్ పార్టీలో పోటీపడుతున్న ముఖ్య నేతలు

### సిరిసిల్లా కలెక్టర్ అనాలోచిత నిర్ణయంతో రోడ్డు ఎక్కిన పాడి రైతులు



సత్యమేవజయతేబితెలంగాణరాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారంలో పాల శీతలీకరణ కేంద్రం సీజ్ చేయడంతో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిలిచిపోయిన పాల సేకరణ అన్ని గ్రామాల్లో పాల క్యాన్లతో నిరసన తెలుపుతున్న పాల రైతులు పలు చోట్ల పాలు నేలపై పోసి,జిల్లా కలెక్టర్ తీరుపై దుమ్మెత్తి పోస్తున్న రైతులు రేవంత్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయంటూ శాపనార్థాలు పెడుతున్న పాడి రైతులు 25 వేల పాడి రైతుల కుటుంబాలాకు శాపంగా మారిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిచ్చి చర్య

### ఏడాది పాటు బీఆర్ఎస్ రజతోత్సవాలు: కేటీఆర్

సత్యమేవ జయతే- తెలంగాణబీఆర్ఎస్ రజతోత్సవాలను ఒక సంవత్సరం పాటు పండుగలా ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు కేటీఆర్ వెల్లడించారు. ఇందు కోసం ఉద్యమ సహచరులతో, పార్టీ ముఖ్యులతో పలు కమిటీలను వారం రోజుల్లో ప్రకటిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమం తరహాలో అన్ని వర్గాల వారిని ఇందులో భాగం చేస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 10 నుంచి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి ఖలిఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ డిమాండ్




**సత్యమేవ జయతే- పుల్కల్** ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పుల్కల్ నూతన మండల కమిటీ 19 మందితో ఏర్పడింది.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళలో ఏర్పడి ఇప్పటివరకు విద్యారంగ సమస్యల పైన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐ అని తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కానీ నూతనంగా ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వం విద్యలో మతోన్మాదాన్ని, కాషాయకరణను తీసుకొచ్చి పూర్తిగా విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని వారు తెలిపారు. నూతన విద్యా విధానం 20-20 తీసుకువచ్చి విద్యలో కులాన్ని , కుల వృత్తులపరంగా పాఠ్యాంశాలు చేర్పిస్తున్న పరిస్థితి ఉంది. ఈ నూతన విద్యా విధానం వలన ప్రైమరీ విద్యకు పేద విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఉందని తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల యొక్క జీవితాలు బాగుపడతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు నిరాశే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉంది. దాదాపు విద్యార్థులు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8700 కోట్లు పైచిలుకు పెండింగ్లో ఉన్న పరిస్థితి ఉంది ఇంతవరకు కూడా విద్యారంగం పైన స్కాలర్షిప్ల పైన ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించిన దాఖలాలే లేవు కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పుల్కల్ మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్. జే. విజయ్. ఉపాధ్యక్షులు ,నితిన్, విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి లు, సమీర్ , హరిచరణ్, ఎస్ఎఫ్ఐ పుల్కల్ మండల కమిటీ సభ్యులు , మల్లేశం, కిరణ్, అనిల్ ,శివ, సాయి హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## మంథని లో ఏసిబి కి పట్టుబడ్డ రెవెన్యూ శాఖ భూ సర్వేర్



సత్యమేవ జయతే- పెద్దపల్లి జిల్లా మంథని బస్టాండులో ఓ రైతు వద్ద 3 వేల లంచం తీసుకుంటుండగా సర్వేర్ గణేష్ ను రెడ్ హ్యాండ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

## మార్చి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు.



**సత్యమేవ జయతే -హైదరాబాద్**
5 రోజుల పాటు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు జరిగే అవకాశం!
బీసీ, ఎస్సీ రిజర్వేషన్లపై చట్టాలు చేయనున్న ప్రభుత్వం.
ఆ తరవాత మార్చి 10 వ తేదీన ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.

## విద్యార్థులతో పని చేయించడం పై కలెక్టర్ సీరియస్.

### -నారాయణఖేడ్ ఆర్ డి ఓ కు విచారణకు ఆదేశించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి.



**సత్యమేవ జయతే/ నారాయణఖేడ్** కంగ్టి ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల వసతి గృహంలో విద్యార్థులతో పని చేయించిన ఘటనపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి స్పందించారు.
విద్యార్థులతో పనిచేయిస్తున్న సిబ్బందిపై కలెక్టర్ క్రాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు.
విద్యార్థులతో పని చేయించిన ఘటనకు సంబంధించి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని నారాయణఖేడ్ ఆర్డిఓ అశోక్ చక్రవర్తి ని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్డిఓ గురువారం కంగ్టి ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు.
విద్యార్థులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు. చదువుకోడానికి వచ్చిన విద్యార్థులతో వసతి గృహంలో పని చేయించడంపై ఆర్డిఓ ఆగ్రహం వ్యక్తం చేసి, పూర్తి నివేదిక కలెక్టర్ కు అందజేయనున్నట్లు ఆర్ డి ఓ తెలిపారు.

# అదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజార్షీ షా కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్



**సత్యమేవ జయతే -అదిలాబాద్** జిల్లా పాలనాధికారి రాజర్షి షా గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో త్రాగునీరు, రైతుభరోసా, రేషన్ కార్డులు, పైలెట్ ప్రజావాణి, ఎల్ఆర్ఎస్, పవర్ స్విచ్ వేషన్, ఇందిరమ్మ ఇళ్లు , ఈ ఈ పిసి సర్వే ఆఫ్ లెఫ్ట్ ఓవర్ హౌస్ హోల్డర్ 8 అంశాల పై సమీక్షించారు.

రేషన్ కార్డులు:-
ప్రజా పాలనలో గానీ, గ్రామ సభల లో గాని రేషన్ కార్డు కోరకు దరఖాస్తు చేసుకున్నట్లైతే వారు మరలా మీసేవ యందు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరము లేదని, ఒక వేల ప్రజాపాలన లో గానీ, గ్రామ సభల లో గాని రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయని యెడల కొత్త రేషన్ కార్డ్ / కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుట కోరకు మీసేవ యందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

త్రాగునీరు :-
వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు సమ్మర్ యాక్షన్ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎక్కడెక్కడ మరమత్తులు అవసరం ఉన్నాయో గుర్తించాలన్నారు.
ఏ హ్యాబిటెశన్ లో నీటిని ట్యాంకర్ల తో సరఫరా చేస్తున్నారో ఆ వివరాలు కూడా నివేదిక రూపం లో ఇవ్వాలన్నారు. అలాగే త్రాగునీటి సమస్యల పై ప్రత్యామ్నాయ మార్గాల ను ఏర్పాటు,
ప్రతీ నెల ఒకటవ తేదీ నుండి 21వ తేది వరకు మున్సిపల్, గ్రామ పంచాయితీ లలో ట్యాంకర్ల లో క్లీనింగ్, ఫ్లషింగ్, బ్లీచింగ్ పౌడర్ క్లోరినేషన్ వేయాలని సూచించారు. ప్రతీ హ్యాబిటెశన్ లో పకడ్బందీగా నిర్వహించాలి, లేనిచో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు .
క్రిటికల్ హ్యాభిటేశన్ వివరాలు నివేదిక రూపం లో ఈ నెల 24 వ తేదీ లోగా సమర్పించాలని, శాశ్వత పరిష్కారానికి సంబందించిన వివరాలు సమర్పించాలని అన్నారు.
అలాగే యూరియా సమస్య ఎక్కడైనా ఉందా అని అడిగి తెలుసుకొని , యూరియా ఎంత ఉంది ఇండెంట్ జీరో కాకముందే అడ్వాన్స్ గా జాగ్రత్తలు పాటించాలని, ఎక్కడ కూడా యూరియా సమస్యలు తలెత్తితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

పైలెట్ ప్రజావాణి:-
అన్ని ఎంపిడిఓ కార్యాలయంలో ఫెసిలిటీస్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతిరోజూ దరఖాస్తులను స్వీకరించాలని, అర్జిదారులు కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు సమర్పించే సమయం లో సిబ్బంది అర్జిదారులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు.
అలాగే పైలెట్ ప్రజావాణి ప్రజల్లో ఇంకా. అవగాహన కలిగేందుకు స్వయం సహాయక సంఘాల ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. రానున్న 5 నెలల వరకు పైలెట్ ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, గ్రీవెన్స్ రెడ్రెసల్ ఆఫీసర్లు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అర్జీదారుల నుండి తీసుకున్న దరఖాస్తులను పబ్లిక్ హియరింగ్ కంటే ముందే అర్జిదారునితో సమస్య పై ఆరా తీయాలని, అలాగే యాక్షన్ టెక్ రిపోర్ట్ ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలనీ, వచ్చే పబ్లిక్ హియరింగ్ వారం లో 4 మండలాల్లో ఏర్పాటు చేయాలని, లాజిస్టిక్ ఆరెంజ్ మెంట్స్, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను నియమించాలని, విజయవంతంగా కొనసాగడానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు :-
ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించి మోడల్ హౌస్ ఇళ్లు 17 గ్రామాల్లో ప్రారంభించారా, ఎప్పటి వరకు నిర్మాణ పనుల పురోగతిని అని ఇంజనీరింగ్ వింగ్ ను అడిగి తెలుసుకొని, మోడల్ ఇళ్లు, మొదటి పేస్ లో ఎంపికైన ఇందిరమ్మ ఇళ్లు మార్చ్ 10 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.
17 మండలాల లబ్దిదారులతో సంబంధిత అధికారులు సమావేశాలు నిర్వహించాలని,
ఇంకా ప్రారంభం కానీ చోట వెంటనే ప్రారంభించాలని పేర్కొన్నారు.
17 మండలాల్లో 15 మండలాలు నిర్మాణాలు చేపట్టి పనులు ప్రారంభించడం జరిగిందనీ, రెండు మండలాలు త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

పవర్ స్విచ్ వేశన్ :-
కరెంట్ సరఫరా లో ఎలాంటి కంప్లైంట్, సమస్యలు రాకుండా చూడాలని ఎక్కడ కూడా పవర్ కటింగ్ ఉండవద్దని తెలిపారు. ఏఇ, డి ఈ లకు ఇంట్రక్షన్స్ ఇవ్వాలని అన్నారు.
హెల్త్, మిషన్ భగీరథ లో ఎలాంటి పవర్ కటింగ్ లేకుండా చర్యలు చేపట్టాలి.
వేసవిలో విద్యుత్ లో అసౌకర్యం కలగకుండా, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు

ప్రజాపాలన సేవకేంద్రం లో కులగణన సర్వే లో వివరాలు ఇవ్వని వారు ఉంటే వారి వివరాలు తీసుకునే ముందు గతం లో సర్వే చేసిన వివరాలు ఎంట్రీ అయింది లేనిది చూడాలని, ఫామ్స్ అన్ని మీ సేవా కేంద్రం లో అందుబాటులో ఉంచాలన్నారు. ఎల్ఆర్ఎస్ రైతు భరోసా,తదితర వాటిపై సమీక్షించిన

అనంతరం ప్రతీ పాఠశాలలో యూనిఫాం అందించుటకు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని యూనిఫాం స్టిచింగ్ కొరకు డిజైన్ చేసి ఇవ్వడం జరుగుతుందని, మ్యాచింగ్, మ్యాచింగ్ గ్రూప్ చేసి ప్రతీ స్కూల్ కి వెళ్లి విద్యార్థుల మెజర్మెంట్ వారం లోగా తీసుకోవాలని , మార్చి మొదటి వారం లో క్లాత్ వస్తుందని , అంతకుముందు మెజార్మెంట్, కుట్టు మిషన్ ల పనితీరు, తదితర రెడీ చేసుకోవాలనీ అన్నారు. ఏపిఎమ్ లకు పలు సూచనలు సలహాలు చేశారు.

గూగుల్ మీట్ లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, ఆర్డిఓ వినోద్ కుమార్, జడ్పీ సీఈవో జితేందర్, 2 బిహెచ్ కె భశవేశ్వర్ రావు, సంబంధిత జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, ఎంపీ ఓ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు ఆలియా బేగం కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

### ఎలాంటి సమస్యలున్న నేరుగా నాతో మాట్లాడొచ్చు..

### భాదిత కుటుంబానికి అండగా ఉంటాం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ .



**సత్యమేవ జయతే -మునిపల్లి**గురు వారం నాడు మునిపల్లి మండలం, అంతారం గ్రామం నందు మృతురాలు ఆలియా బేగం కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తేది: 11-02-2025 నాడు రాత్రి 7:30 గంటల సమయంలో మునిపల్లి మండలం, అంతారం గ్రామంలో మహ్మద్ ఇస్మాయిల్ మరియు కొల్లూరి వీరా రెడ్డి, విజయ్ రెడ్డిల మద్య జరిగిన గొడవలో విడిపించడానికి అడ్డుగా వెళ్ళిన ఇస్మాయిల్ కూతురు ఆలియా బేగం, వయస్సు: 15 సంవత్సరాలు ప్రమాదవశాత్తు గాయపడి, చికిత్స పొందుతూ తేది: 16.02.2025 నాడు మరణించడం జరిగింది. ఆమె అకాల మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని, ఆమె మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని అన్నారు. మృతురాలు ఆలియా బేగంపైన వారికి ఎలాంటి కక్షలేదని, కేవలం ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా భావించాలని ఎస్పీ అన్నారు. ఇట్టి విషయమై ఎవరైనా సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే విధంగా పోస్ట్ లు పెట్టిన, వ్యాక్యలు చేసిన అట్టి వ్యక్తులపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించ రాదన్నారు

ఈ విజిటింగ్ నందు ఎస్పీ వెంట సంగారెడ్డి డియస్పీ సత్యయ్య గౌడ్, కొండాపూర్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేష్, మునిపల్లి ఎస్ ఐ రాజేష్ నాయక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బాన్సువాడ నియోజక వర్గంలోని పలు మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం





**సత్యమేవ జయతే -బాన్సువాడ** బాన్సువాడ నియోజకవర్గంలో పలు మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ముఖ్య నాయకుల సమావేశాలలో పాల్గొన్న అగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు గారు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,నిజామాబాద్ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి నిజామాబాద్,ఆదిలాబాద్,మెదక్,కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారికి మద్దతుగా బాన్సువాడ నియోజక వర్గంలో బాన్సువాడ పట్టణం, బిర్కూరు,కోటగిరి,పోతంగల్,వర్ని మండలాలలో ముఖ్య నాయకులతో సమావేశమై అన్ని గ్రామాలలోని ప్రతి ఒక్క ఓటరుని కలిసి ఈనెల 27 న జరగనున్న ఎన్నికలలో నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓట్లు పడి భారీ మెజారిటీ వచ్చే విధంగా ప్రచారం చెయ్యాలని సలహాలు,సూచనలు తెలియజేసారుఈ సమావేశంలో ఆమండలాల ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# నర్సాపూర్‌లో బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ‘బాహ సే ఇండియా 2025’ ప్రారంభం

















Chief Guest Ms. Simona Adelina Popovici (4th from left), HR VP Asia Cluster and HR Head India, Renault Nissan Technology & Business Centre, India; Guests of Honour Mr. Shravan Kumar (4th from right), Territory Manager Hyderabad, Bharat Petroleum Corporation Ltd.; and Mr. Mayank Dhingra (2nd from right), Assistant Editor, Autocar Professional; inaugurating the 11th Edition of the prestigious eBAJA SAEINDIA 2025; hosted by The Society of Automotive Engineers, a globally acclaimed association of engineers; BV Raju Institute of Technology & SAE BAJA INDIA, at BV Raju Institute of Technology, Narsapur, Hyderabad, today. also seen were (L-R) Mr. Pranav Khatekar, Co-Convener, eBAJA, BAJA SAEINDIA; Dr K.C. Vora, Advisor, BAJA SAEINDIA; Mr. Ravichandran Rajagopal, Vice Chairman, Sri Vishnu Educational Society; Mr. Balraj Subramaniam, Chairman, Organizing Committee, BAJA SAEINDIA; and Mr. Manoneet Singh, Joint Convener, eBAJA, BAJA SAEINDIA. eBAJA is a global inter-colligate electrifying All-Terrain Vehicle racing challenge that rigorously tests the most promising engineers for their technical skills and problem-solving capabilities. The competition attracts participants from premier institutes like IITs, NITs. Global automotive giants scout for top talent at the event.

### - ఘనంగా పదో వార్షికోత్సవ వేడుకలు

### - వోల్వో, డైమ్లర్, ఏవీఎల్, అల్టైర్, టాటా మోటార్స్ వంటి ప్రముఖ ఆటోమోటివ్ సంస్థలు హాజరు

### - యువ ఇంజినీర్లకు తమ సంస్థల్లోకి ఆహ్వానం

**సత్యమేవ జయతే/ నర్సాపూర్:** హైదరాబాద్, ఫిబ్రవరి 20, 2025: ఇంజినీరింగ్ సృజనాత్మకత, అద్భుత ప్రదర్శనకు నిలయమైన ‘బాహ సే ఇండియా 2025’ మెదక్ జిల్లా నర్సాపూర్‌లో గల బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ముఖ్య అతిథి రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ, బిజినెస్ సెంటర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ (హ్యూమన్ రిసోర్సెస్) సిమోనా అడెలినా పోపోవిసీ ప్రారంభించారు. గౌరవ అతిథులుగా శ్రవణ్ కుమార్, టెరిటరీ మేనేజర్, బీపీసీఎల్, హైదరాబాద్‌బీ మయాంక్ ధింగ్రా, అసిస్టెంట్ ఎడిటర్, ఆటోకార్ ప్రొఫెషనల్‌బీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. బాలరాజు సుబ్రహ్మణ్యం, అధ్యక్షుడు, నిర్వాహక కమిటీ, బాహ సే ఇండియాబీ రవిచంద్రన్ రాజగోపాల్, వైస్ చైర్మన్, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీబీ డాక్టర్ కె.సి. వోరా, సలహాదారు, బాహ సే ఇండియాబీ మనోనీత్ సింగ్, జాయింట్ కన్వీనర్, బాహ సే ఇండియాబీ ప్రణవ్ ఖటేకర్, కో-కన్వీనర్, బాహ సే ఇండియాబీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రతిష్టాత్మక అంతర్ కళాశాలల ఈవెంట్ సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్స్ (ఎస్ఏఈ), శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో ఎస్ఏఈ బాహ సే ఇండియాతో కలిసి నిర్వహిస్తుంది. ఈ ఏడాది బాహ సే ఇండియా పదో వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది. విద్యుత్ వాహనాల అభివృద్ధికి, స్థిరమైన ఇంజినీరింగ్‌కు మార్గదర్శిగా నిలిచిన ఈ విభాగం, దేశవ్యాప్తంగా యువ ఇంజినీరింగ్ ప్రతిభను ప్రోత్సహించే ఒక గొప్ప వేదికగా మారింది. ఇటీవల ఎం బాహ సే, హెచ్ బాహ సే విభాగాల కింద బెన్జిన్ (గాసోలిన్), హెచ్సీఎన్జీ ఆధారిత బగ్గీల ఫేజ్ 3 పోటీ నాట్రాక్స్ పితంపూర్ వద్ద నిర్వహించారు. దీనిని కేంద్ర రోడ్డు రవాణా, హైవే మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. ఈ ఈవెంట్ భారత్‌లోని మొట్టమొదటి హెచ్సీఎన్జీ ఆధారిత బగ్గీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 60 పైగా జట్లు ఈ పోటీలో తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించాయి. ఇప్పుడు అందరి దృష్టి బాహ సే ఇండియా విభాగంపై ఉంది. విద్యుత్ ఆధారిత ఆల్-టెర్రైన్ వాహనాల (ఏటీవీల) రూపకల్పన, తయారీ, పనితీరును పరీక్షించే ఈ పోటీ దేశంలోని ప్రతిభావంతులైన యువ ఇంజినీర్లకు అసాధారణ వేదికగా నిలుస్తుంది.

భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం బాహ సే ఇండియా ఆవిర్భావానికి నాంది పలికారు. యువత, సాంకేతికత శక్తిని నమ్మిన ఆయన 2015లో ఈ విప్లవాత్మక కార్యక్రమానికి నాంది పలికారు. భారత యువతలో వినూత్న ఆలోచనలకు, స్థిరమైన పరిష్కారాల అభివృద్ధికి వేదికగా బాహ సే ఇండియా రూపుదిద్దుకుంది. గత దశాబ్ద కాలంలో బాహ సే ఇండియా ఒక చిన్న ఆలోచనగా మొదలై, ఇంజినీరింగ్ విద్యార్థులకు అత్యుత్తమ వేదికగా మారింది. ఇది సాంకేతికత, వినూత్నత, పర్యావరణ అనుకూల వాహనాల అభివృద్ధికి దారి చూపుతున్న అత్యంత ప్రతిష్టాత్మక పోటీలలో ఒకటిగా నిలిచింది. బాహ సే ఇండియా 2025 థీమ్ ‘ఫ్యూజన్ 4 ఫ్యూచర్’. ఇది నాలుగు విభిన్న విభాగాల సమన్వయాన్ని సూచిస్తుంది. ఈ థీమ్ ఎం బాహ సే, ఈ బాహ సే, హెచ్ బాహ సే, ఏ బాహ సే. ఈ థీమ్ ఈవెంట్ నాలుగు కీలక అంశాలను ప్రతిబింబిస్తుంది. అవి..సాంకేతికత భిన్నమైన మొబిలిటీ పరిష్కారాలను ప్రదర్శించడం, వివిధత్వం దేశం నలుమూలల నుంచి యువ ఇంజినీర్లను ఒకచోట చేర్చడం, సుస్థిరత పర్యావరణానికి అనుకూలమైన వాహన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, కనెక్టివిటీ వాహనాలు పరస్పర సంబంధాన్ని పెంపొందించుకోవడం భవిష్యత్తు ఆటోమోటివ్ ఆవిష్కరించడం ఉన్నాయి.

ఈ సందర్భంగా రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ, బిజినెస్ సెంటర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ (హ్యూమన్ రిసోర్సెస్) సిమోనా అడెలినా పోపోవిసీ మాట్లాడుతూ రెనాల్ట్ నిస్సాన్లో డైవర్సిటీ, సమానత్వం, అంతర్గతతను ప్రోత్సహించడానికి నిబద్ధతతో ఉన్నామన్నారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా బాహ సే పోటీల్లో మహిళా ఇంజినీర్ల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ.. మోటార్ స్పోర్ట్స్, మొబిలిటీ రంగంలో ముందుకు రావడానికి ఉత్సాహ పరుస్తున్నామని చెప్పారు. ఈ ప్రయత్నంలో భాగంగా ‘ఆల్ గర్ల్స్ టీమ్ అవార్డ్’ ద్వారా బాహ సే మహిళా ఇంజినీర్ల వినూత్న ఆలోచనలు, పట్టుదల, ప్రతిభను గౌరవించడం మాకు గర్వకారణంగా ఉందన్నారు. బాహ సే ఇండియా పోటీదారులు తమ ప్రతిభతో రానున్న తరాలకు మార్గదర్శకులవుతుండటం చూస్తున్నామన్నారు. బాహ సే ఇండియా ఉన్నత విద్యార్థులు రెనాల్ట్ నిస్సాన్ టెక్లో కీలక పాత్రలు పోషిస్తున్నారన్నారు.

ఈ సందర్భంగా బాహ సే ఇండియా నిర్వాహక కమిటీ అధ్యక్షుడు బాలరాజు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ పద్దెనిమిదో సంచిక ఎంతో ప్రత్యేకం అన్నారు. ఇప్పుడు పదో వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకుంటుందని చెప్పారు. 2015లో కేవలం 8 జట్లతో ప్రారంభమైన ఈ బాహ సే ఇప్పుడు 85 పైగా జట్లు పోటీ పడే స్థాయికి ఎదిగిందన్నారు. మొదట్లో ఒకే ఒక విభాగంలో పోటీ మొదలైందన్నారు. ఇప్పుడు అనేక విభాగాలను కలిగి ఉన్న బహుముఖ వేదికగా రూపాంతరం చెందిందన్నారు. విశేషమైన వృద్ధి, స్థిరమైన మొబిలిటీ, వినూత్నత, ఇంజినీరింగ్ ప్రాముఖ్యత పట్ల ఈ ఈవెంట్ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ పోటీ యువ ఇంజినీర్లను సవాళ్లను స్వీకరించడానికి, స్ఫూర్తిని పొందడానికి ప్రేరేపిస్తుందని చెప్పారు.

ఈ సందర్భంగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఆదిత్య విస్సం మాట్లాడుతూ బాహసే ఇండియా ఎప్పుడూ యువ ఇంజినీరింగ్ ప్రతిభకు గొప్ప వేదిక అన్నారు. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌కు రెండోసారి ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. ఈ ఏడాది ఈ బాహ సే 85 పైగా జట్లతో గరిష్ట స్థాయికి చేరుకుందన్నారు. ఇది నిజంగా అద్భుతం అన్నారు.

ఈ సందర్భంగా బీపీసీఎల్ హైదరాబాద్ టెరిటరీ మేనేజర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ బాహ సే ఇండియాతో బీపీసీఎల్ భాగస్వామ్యం అద్భుతమన్నారు. దేశంలోనే ఉత్తమమైన ప్రీమియం ఇంధనం స్పీడ్ ని పోటీ జట్లకు అందించడమే కాకుండా, ఈవెంట్‌కు ప్రముఖ అవార్డులు అందిస్తూ, అన్ని ఇంధన అవసరాలను (పెట్రోల్, డీజిల్) తీర్చడం ద్వారా మద్దతు ఇస్తున్నామన్నారు. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ కోసం మా అంకితభావాన్ని చూస్తే గర్వంగా ఉందన్నారు. బాహ సే ఇండియా స్థానిక, జాతీయ స్థాయిలో ప్రాచుర్యంలోకి తీసుకువచ్చేందుకు మాకు అండగా ఉన్న మీడియా మిత్రులకు బీపీసీఎల్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఆటోలివ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ శివకుమార్ సుధాచంద్రన్‌ను సేఫ్టీ అంబాసిడర్‌గా, దీప్తి సింగ్‌ను డైవర్సిటీ అంబాసిడర్‌గా నియమించారు. ఈ సందర్భంగా దీప్తి సింగ్ మాట్లాడుతూ బాహ సే ఇండియాలో డైవర్సిటీ రేషియో 2024లో 17 శాతం ఉండగా, 2025లో 24 శాతం పెరిగిందన్నారు. 2026 నాటికి 35 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మహిళా ఇంజినీర్ల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు, ప్రోత్సహించేందుకు ఈవెంట్ విశేష కృషి చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా బాహ సే ఇండియా కన్వీనర్ వినోద్ కుమార్ బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ బాహ సే ఇండియా ఒక పోటీ మాత్రమే కాదన్నారు. ఇది యువ ఇంజినీర్లు తమ అభిరుచిని వృత్తిగా మార్చుకునే ప్రేరణాత్మక వేదిక అన్నారు. హెచ్ఆర్ మీట్ ద్వారా విద్యార్థులను పరిశ్రమకు అనుసంధానించే ఒక వేదికగా రూపొందించామని చెప్పారు. తద్వారా తగిన నైపుణ్యాలు, అవకాశాలతో తమ వృత్తిలో ముందుకెళ్లగలుగుతారని తెలిపారు.బాహ సే ఇండియా ప్రపంచ స్థాయి టెక్నాలజీ విప్లవానికి వేదిక మారింది. బాహ సే ఇండియా ఎంతో మంది యువ ఇంజినీర్ల ప్రతిభను ప్రపంచస్థాయి పరిశ్రమలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాంటి ఒక విజయగాథ పరశురామ్ పాకాది.. 2007లో మొదటి బాహ సే ఇండియా ఎడిషన్‌లో హైదరాబాద్ నుంచి పాల్గొన్న పరశురామ్ పాకా ఈ వేదిక ద్వారా గొప్ప ప్రయాణాన్ని ఆరంభించారు. తన పరిశ్రమలో వినూత్న టెక్నాలజీలను అభివృద్ధి చేయడంలో ప్రముఖంగా నిలిచారు. గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ పరశురామ్ పాకా తన శాస్త్ర సాంకేతిక వ్యాపార ప్రయాణాన్ని బాహ సే ఇండియాలో ప్రారంభించారు. ఇప్పుడు బాహ సే ఇండియా 2025లో ‘స్టార్ట్-అప్ అంబాసిడర్’గా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా పరశురామ్ పాకా మాట్లాడుతూ గ్రావ్టన్ మోటార్స్‌లో ఎలక్ట్రిక్ వాహనాల పనితీరు, స్థిరత్వం రెండింటికీ సమానంగా భవిష్యత్‌ను కలిగి ఉన్నామన్నారు. బాహ సే ఇండియా 2025లో స్టార్ట్-అప్ అంబాసిడర్‌గా ఈ ఆలోచనను కొత్త తరం ఇంజినీర్లతో పంచుకుంటూ, స్వచ్ఛమైన, హరితమైన రేపటి కోసం వినూత్న పరిష్కారాలను రూపొందించేందుకు ప్రేరేపించడం మా లక్ష్యమన్నారు. సంస్థలు, యువ ఇంజినీర్లు కలిసి పని చేస్తే, స్థిరమైన రవాణాకు మార్గదర్శకంగా నిలవగలమన్నారు.

ఈ ఈవెంట్‌లో పాల్గొనే జట్లు విజయం సాధించేందుకు వివిధ దశల్లో కఠినమైన పరీక్షలు కలవు. మొదటి రోజు సాంకేతిక నిర్ధారణ, బ్రేక్ టెస్ట్ ఉన్నాయి. తదుపరి దశలో డైనామిక్ ఈవెంట్స్ కలవు. యాక్సిలరేషన్, మాన్యువరబిలిటీ, స్లెడ్-పుల్, సస్పెన్షన్, ట్రాక్షన్ ఉన్నాయి. తదుపరి ఈవెంట్స్ ఫైనల్స్ ఇందులో డిజైన్, సీఏఈ (కంప్యూటర్ ఎయిడెడ్ ఇంజనీరింగ్), ఖర్చు విశ్లేషణ, విక్రయ ప్రదర్శన, స్థిరత %ь% వినూత్నత ఉన్నాయి.

ఈ సమస్త శ్రమకు ఫిబ్రవరి 23న జరిగే నాలుగు గంటల పరీక్ష అయిన ‘ఎండ్యూరెన్స్ రేస్’. ఈ రేస్‌లో జట్లు తమ ఏడాది పొడవునా కృషిని ట్రాక్‌పై పరీక్షించుకుంటాయి. బాహ సే ఇండియా ‘ద్రోణాచార్య’ అనే ప్రత్యేక కార్యక్రమం ఉంటుంది. ఇందులో పరిశ్రమ, విద్యారంగ నిపుణులు ఉత్తమ ఫ్యాకల్టీ అడ్వైజర్‌లను గుర్తించి, గౌరవిస్తారు.

ఈ కార్యక్రమంలో ఆటోకార్ ప్రొఫెషనల్, అసిస్టెంట్ ఎడిటర్ మయాంక్ ధింగ్రా, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, బాహ సే ఇండియా అడ్వైజర్ డాక్టర్ కేసీ వోరా, బాహ సే ఇండియా జాయింట్ కన్వీనర్ మనోనీత్ సింగ్, కో కన్వీనర్ ప్రణవ్ ఖటేకర్ తదితరులు పాల్గొన్నారు.

బాహ సే ఇండియా గురించి

బాహ సే ఇండియా ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులకు విద్యా ప్రణాళికగా, తరగతి గదికి బయట జరిగిన విద్యా విధానంగా వ్యవహరించబడుతుంది. ఇందులో ఇంజినీరింగ్ విద్యార్థులు ఒక బృందంగా పరిశ్రమలో ఎదురయ్యే వాస్తవ సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించే అవకాశం పొందుతారు. ఎస్ఏఈ ఇంటర్నేషనల్ (అమెరికా) ‘మినీ బాహ సే’ పేరుతో ప్రారంభించిన ఈ పోటీ, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో నిర్వహించబడుతుంది. భారతదేశంలో ఇది బాహ సే ఇండియాగా ప్రసిద్ధి చెందింది. ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు బృందాలుగా ఏర్పడి ఆల్-టెర్రైన్ వెహికల్ (ఏటీవీ) ను రూపకల్పన చేసి, తయారుచేసి, పరీక్షించి, నడిపి, పోటీ పడతారు. ఈ పోటీ స్టాటిక్, డైనమిక్, ఎండ్యూరెన్స్ వంటి విభాగాలలో పరీక్షించబడుతుంది. సంవత్సరాలుగా బాహ సే ఇండియా జాతీయ స్థాయిలో మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా అభివృద్ధి చెందింది. ఇది యువ ఇంజినీరింగ్ ప్రతిభను ప్రదర్శించేందుకు, నిజజీవిత అనుభవాన్ని పొందేందుకు, విజయానికి అవసరమైన పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు గొప్ప వేదికగా నిలుస్తుంది.

బీవీ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ) గురించి

నర్సాపూర్, గ్రేటర్ హైదరాబాద్‌లో ఉన్న బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ) అనేది విద్య, ఆవిష్కరణల్లో ఉన్నతను సాధించిన ప్రముఖ ఇంజినీరింగ్ విద్యాసంస్థగా గుర్తింపు పొందింది. 1997లో పద్మభూషణ్ డాక్టర్ బీవీ రాజు స్థాపించిన ఈ సంస్థను ప్రస్తుతం కేవీ విష్ణు రాజు నాయకత్వంలో నడుపుతున్నారు. ఇది శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ (ఎస్వీఈఎస్) లో భాగంగా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 13 విద్యా సంస్థలను నిర్వహిస్తుంది. ఇంజినీరింగ్, ఫార్మసీ, డెంటల్, పాలిటెక్నిక్, పాఠశాలలు వంటి విభిన్న రంగాల్లో విద్యను అందిస్తుంది. బీవీఆర్ఐటీ విద్యార్థులకు అధునాతన శిక్షణ, పరిశోధన అవకాశాలు కల్పించే అంతర్జాతీయ స్థాయి ల్యాబ్‌లు, ఎక్సలెన్స్ సెంటర్లకు కేంద్రంగా నిలుస్తుంది. అసిస్టివ్ టెక్నాలజీ ల్యాబ్, ఏఐసీటీఈ ఐడియా ల్యాబ్, క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్, గరుడ ఏరోస్పేస్ సీఓఈ, విష్ణు స్పేస్ ఇంజినీరింగ్ సెంటర్, జేఎన్టీయూహెచ్ గుర్తింపు పొందిన పరిశోధనా కేంద్రాలు విద్యార్థులకు వినూత్న పరిశోధనలకు అవసరమైన వనరులు అందిస్తున్నాయి. బీవీఆర్ఐటీ కు మరో ముఖ్య ఘట్టం బాహ సే ఇండియా 2024 ను విజయవంతంగా నిర్వహించడం. ఈ ఈవెంట్‌లో 70 పైగా టీములు, 2,000 మంది పాల్గొన్నారు. దక్షిణ భారతదేశంలో ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని నిర్వహించిన తొలి విద్యాసంస్థగా బీవీఆర్ఐటీ చరిత్ర సృష్టించింది. ఈ ఉత్సాహాన్ని కొనసాగిస్తూ విష్ణు మోటార్ స్పోర్ట్స్, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో బీవీఆర్ఐటీ నర్సాపూర్ మళ్లీ బాహ సే ఇండియా 2025 ను ఆతిథ్యమిస్తుంది. ఈ సంస్థ అకడమిక్ ఎక్సలెన్స్, ప్రాక్టికల్ లెర్నింగ్ ను ప్రోత్సహిస్తూ, ఇంజినీరింగ్ విద్యలో అగ్రగామిగా కొనసాగుతుంది.



## గ్రామీణ మహిళలకు టైలరి: గ్రామీణ మహిళలకు టైలరింగ్ లో ఉచిత శిక్షణ .....గ్ లో ఉచిత శిక్షణ .....


### ఫిబ్రవరి 27 ,2025 నుండి ప్రారంభం

సత్యమేవ జయతే - సంగారెడ్డి స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం సంగారెడ్డి లో నెలరోజుల పాటు టైలరింగ్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు (ఎస్బిఆర్ఎస్టీఐ)డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసారు.మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన గ్రామీణ మహిళలు (18 సం,, నిండి ఉండి 45 సం,, లోపు) వారు ఈ శిక్షణా కు హర్హులు....

ఉచిత భోజనం , ఉచిత వసతితో పాటు ఉచితంగా శిక్షణ..... టైలరింగ్ కిట్టు ఇవ్వబడునులి
అప్లికేషన్ కి చివరి తేది: ఫిబ్రవరి 25(25.02.2025).
కావలసిన ధ్రువపత్రాలు:
1.రేషన్ కార్డ్ జిరాక్స్
2.ఆధార్ కార్డ్ జిరాక్స్
3.10వ తరగతి మెమో జిరాక్స్ .
4. నాలుగు ఆఫ్ ఫోటోలు .
5. బ్యాంక్ అకౌంట్ వివరాలు
పూర్తి వివరాలకు 9490103390,9490129839 నెంబర్ కి సంప్రదించగలరు.
(ఈ సందేశాన్ని మీ వాట్సాప్ గ్రూప్స్ లో షేర్ చేయగలరు...మీరు షేర్ చేయడం వల్ల కనీసం ఒక్కరికైనా ఉపయోగపడవచ్చు)
%ళ7:24ాృవీ, 2/20/2025ి% ం91 63097 61306: ఎండ్

# విశాల్‌గౌడ్ ను వరించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్...




**= దుబాయిలో బహుకరించిన భారత ప్రభుత్వ కేంద్రమంత్రి రామదాస్ అథవలె...**

**= 40 దేశాల ప్రతినిధులతోపాటు అవార్డును అందుకున్న విశాల్‌గౌడ్...**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20, సత్యమేవ జయతే ప్రతినిధి :–** హైదరాబాద్ నగరంలో చేసిన సామాజిక, రాజకీయ సేవాకార్యక్రమాలకుగాను యువనాయకుడు, సేవాభావి కుత్బుల్లాపూర్ కు చెందిన కెపి విశాల్‌గౌడ్‌కు ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ భారత ప్రభుత్వ కేంద్ర మంత్రి రామదాస్ అథవలే చేతుల మీదుగా గురువారం బహుకరించింది. లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 40 దేశాల్లో 2024వ సంవత్సరంలో అత్యుత్తమ సామాజిక సేవలను అందించిన వారిని దుబాయిలోని పామ్ జుమేరియా హెూటెల్‌లో జరిగిన అవార్డుల బహుకరణ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఛాంబర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి హమీద్ మొహమ్మద్ బిన్ సాలెం, దుబ్కె వరల్డ్ ట్రేడ్ సెంటర్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు మాహిర్ అబ్దుల్‌కరీమ్ జుల్ఫర్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ అడ్వోకేట్ సంతోష్ శుక్లా, మిడిల్ ఈస్ట్ అధ్యక్షుడు డా. జితేంద్ర మత్లాని, యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్ అల్ మఖ్తూమ్ ఫౌండేషన్ ట్రస్టీ మిర్జా అల్ సాహెగ్, యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్ వైమానిక దళం కార్యనిర్వాహక డ్కెరెక్టర్ మొహమ్మద్ మాజ్మీ, డా. బహార్ అల్ హూదీ, ఇబ్రహీం యాహూద్ మరియు ఇతరుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

కెపి విశాల్‌గౌడ్ 2010 నుంచి సుమారు ఒకటిన్నర దశాబ్ద కాలంగా హైదరాబాదు నగరంలో అనేక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ, పలు సంఘటనల్లో ఎప్పుడూ బాధితుల పక్షాన అండగా నిలుస్తూ వచ్చారు. ముఖ్యంగా ఆయన ప్రతి ఏటా వరదలు వచ్చినపుడు, కరోనా సమయాల్లో రాత్రింబవళ్ళు తన వద్ద వున్న వందలాది మంది వాలంటీర్లు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా సేవలందించారు. వరదల్లో ఇళ్ళతో సహా నీట మునిగినపుడు వేలాది మందికి రాత్రికి రాత్రే భోజనాలను సమకూర్చడం, తాగునీటిని అందించడం, వారికి తాత్కాలికంగా దుప్పట్లు పంపిణీ చెయ్యడం, తాత్కాలిక పునరావాస కార్యక్రమాలు నిర్వహించడం వంటివి చేశారు. అయితే వీటన్నింటిని ఆయన ప్రచారానికి దూరంగా బాధితులకు అండగా నిలిచి సమకూర్చడం జరిగింది. వీటికి సంబంధించిన వివరాలు సేకరించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ కెపి విశాల్ గౌడ్‌కు ఇంటర్నేషనల్ పక్సలెన్స్ అవార్డును బహుకరించింది. ఈ సందర్భంగా విశాల్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, మున్ముందు మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు ఈ అవార్డు తనను మరింత ప్రేరేపిస్తుందని కొనియాడారు. తన సేవలను గుర్తించి ఈ అవార్డును అందించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రంప్‌నకు గట్టి దెబ్బ.. కోడిగుడ్లు దొరక్క అమెరికన్ల అవస్థలు..!



ట్రంప్‌నకు గట్టి దెబ్బ.. కోడిగుడ్లు దొరక్క అమెరికన్ల అవస్థలు..! అమెరికా ప్రస్తుతం గుడ్ల కొరతను ఎదుర్కొంటోంది. ధర ఎంతగా పెరిగిందంటే ప్రజలు డజనుకు రూ. 860 చెల్లించాల్సి వస్తోంది. ఈ సంక్షోభం మధ్య, టర్కీ అమెరికాకు 15,000 టన్నుల గుడ్లు సరఫరా చేయాలని నిర్ణయించింది. మొత్తం 700 కంటైనర్ల గుడ్లను అమెరికాకు పంపించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే సూపర్ మార్కెట్స్, రెస్టారెంట్లు కోడ్లపై ఆంక్షలు విధిస్తున్నారు. అమెరికా ప్రస్తుతం తీవ్రమైన కోడి గుడ్ల సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. బర్డ్ ఫ్లూ వ్యాప్తి లక్షలాది కోళ్ల మరణానికి దారితీసింది. దీనివల్ల గుడ్ల ధరలు ఆకాశాన్ని అంటాయి. సూపర్ మార్కెట్లు గుడ్ల కొనుగోలుపై ఆంక్షలు విధిస్తున్నాయి. రెస్టారెంట్ యజమానులు తమ మెనూలలో మార్పులు చేయవలసి వస్తుంది.

సంక్షోభం మధ్య, టర్కీ అమెరికాకు 15,000 టన్నుల గుడ్లు సరఫరా చేయాలని నిర్ణయించింది. ఈ ఎగుమతి ప్రక్రియ ప్రారంభమైంది. జూలై వరకు కొనసాగుతుందని టర్కియేస్ ఎగ్ ప్రొడ్యూసర్స్ సెంట్రల్ యూనియన్ చైర్మన్ తెలిపారు. ఈ మొత్తం సరఫరాను రెండు టర్కిష్ కంపెనీలు నిర్వహిస్తాయి. మొత్తం 700 కంటైనర్ల గుడ్లను అమెరికాకు పంపనున్నారు. 2022 నుండి అమెరికాలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి కొనసాగుతోంది. ఇప్పటివరకు 162 మిలియన్లకు పైగా అంటే 16.2 కోట్ల కోళ్లు, టర్కీలు, ఇతర పక్షులు దీని బారిన పడ్డాయి. ఇటీవలి కేసుల్లో అకస్మాత్తుగా పెరుగుదల నమోదు చేసుకుంది. ఇది గుడ్ల కొరతను మరింత తీవ్రతరం చేసింది. ఈ వ్యాధిని నియంత్రించడానికి %ఖూ% వ్యవసాయ శాఖ (%ఖూణూ%) ఒక వ్యాక్సిన్‌ను తయారు చేసే పనిలో పడింది. గుడ్ల కొరతను తీర్చడానికి, అమెరికా తుర్కియే వంటి దేశాల నుండి గుడ్లను దిగుమతి చేసుకోవలసి వచ్చింది. ఈ ఒప్పందం ద్వారా టర్కీ దాదాపు 26 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 216 కోట్లు సంపాదిస్తుంది. ప్రపంచంలోని టాప్ 10 గుడ్లు ఎగుమతి చేసే దేశాలలో టర్కియే ఇప్పటికే ఉంది.

ఇదిలావుంటే, బర్డ్ ఫ్లూ ప్రభావం ఇలాగే కొనసాగితే, అమెరికా మరిన్ని గుడ్లను దిగుమతి చేసుకోవాల్సి రావచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే, అమెరికా వ్యవసాయ శాఖ ప్రస్తుతం ఈ అంశంపై వ్యాఖ్యానించడం మానేసింది. అయితే, టర్కీ నుండి వచ్చే గుడ్లు అమెరికాకు ఉపశమనం కలిగించవచ్చు, అయితే ఈ సంక్షోభం బర్డ్ ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లు మొత్తం ఆహార సరఫరాను ఎలా ప్రభావితం చేస్తాయో కూడా చూపిస్తుంది.

## అన్‌క్లెయిమ్డ్ మనీ' రూ. 4.5 లక్షల కోట్లు.! మీ డబ్బు కూడా ఉందేమో చెక్ చేసుకోండిలా




కొందరికి తమ కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల గురించి తెలియకపోవడం లేదా ఖాతాదారులు చనిపోతే.. లేదా క్లెయిమ్ చేసుకునేవారు లేకపోవడం.. అలా కాదు అని మెచ్యూరిటీ పూర్తయిన 10 ఏళ్లకు కూడా ఎవ్వరూ తీసుకోకపోవడం.. లాంటి ఖాతాలను అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు అని కూడా పిలుస్తారు.

%ఖఅఎశ్రీఖఅఎవఎ వీశీఅవఎ%: 'అన్‌క్లెయిమ్డ్ మనీ' రూ. 4.5

%డబ్బు దాచుకోవడానికి చాలామందికి సేఫ్ ప్లేస్ ఏదైనా ఉందంటే అది బ్యాంకే. తమ దగ్గరున్న డబ్బును ఫిక్స్ డిపాజిట్‌లు వేసి అవి వడ్డీతో సహా అలా పెరుగుతుంటాయిలే అనుకునేవారు చాలామంది ఉంటారు. ముఖ్యంగా పిల్లల చదువులని, పెళ్లిళ్లకు అక్కరకొస్తాయని ముందు జాగ్రత్తగా ఇలా డిపాజిట్లు వేస్తుంటారు. కానీ అలా డిపాజిట్లు వేసి ఓ 10ఏళ్ల పాటు దాన్ని అలా వదిలేస్తే ఏం జరుగుతుందో మీకు తెలుసా? 10 సంవత్సరాల వరకు మీరు ఆ డబ్బును ముట్టకపోతే బ్యాంకులు ఏం చేస్తాయో తెలుసా.? అసలు ఎవరు ముట్టని డబ్బు బ్యాంకుల్లో ఎంత మూలుగుతుందో తెలుసుకుందామా..

ఇన్సూరెన్స్: ఏజెంట్లు అమ్మిన పాలసీల్లో 80% అన్‌క్లెయిమ్డ్ డబ్బే.

లైఫ్ ఇన్సూరెన్స్– రూ. 2.50 లక్షల కోట్లు

%వా×జ%లో %–% రూ.1లక్షా 57వేల 533.4 కోట్లు

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ %–% రూ. 915 కోట్ల 80 లక్షలు

రిలయన్స్– రూ.299కోట్ల 40 లక్షలు

ఎస్‌బీఐ రూ. 235కోట్ల 73 లక్షలు

జనరల్ ఇన్సూరెన్స్ %–% రూ.3వేల కోట్లు

ఐసీఐసీఐ లాంబార్డ్ రూ.506 కోట్ల 84 లక్షలు

యూనైటెడ్ ఇన్సూరెన్స్ రూ.217 కోట్ల 15 లక్షలు

న్యూ ఇండియా ఇన్సూరెన్స్ రూ.175 కోట్ల 92 లక్షలు

నేషనల్ ఇన్సూరెన్స్ రూ.166 కోట్ల 64 లక్షలు

బ్యాంకులు %–% రూ.78213 కోట్లు

ఇక సెబీ విషయానికొస్తే.. మ్యూచ్‌వల్ ఫండ్స్‌లో రూ.323 కోట్లు, సెక్యూరిటీస్ రూ.183 కోట్లు ఉన్నాయి. అలాగే ప్రావిడెంట్ ఫండ్స్‌లో రూ.22వేల కోట్లు ఉన్నట్టు సమాచారం. గత ఏడాదిలో రూ. 10, 185 కోట్లు క్లియర్ చేశారు. 60లక్షల49వేల మందికి ఇచ్చేశారు. ఇలా 'అన్‌క్లెయిమ్డ్ మనీ'ని జీరో చేసే దిశగా ముందుకు సాగుతున్నారు. అయితే ఎవరు క్లెయిమ్ చేసుకొని డబ్బు ప్రతి ఏటా 26% పెరుగుతోందని అంచనా. మీరు ఏదైనా బ్యాంక్ నుండి హెూమ్ లోన్ తీసుకుంటే దురదృష్టవశాత్తూ మీరు మరణించిన తర్వాత.. ఆ లోన్ రీపే చేయలేకపోతే బ్యాంకులు మీ వారసులను వెతికిమరీ వారిని లోన్ రీపే చేయలాని సమాచారం ఇస్తాయి. అదే బ్యాంకు డిపాజిట్ల విషయానికి వస్తే మీ మరణానంతరం మీ వారసులకు ఆ డిపాజిట్ సమాచారాన్ని బ్యాంకులు ఇవ్వవు. చాలామంది తమ అవసరాల కోసం వివిధ బ్యాంకుల్లో ఖాతాలు తెరుస్తారు. అలాగే కొంత మొత్తం నగదును కూడా ఆ ఖాతాల్లో వేస్తారు. కుటుంబ సభ్యుల పేర్లపై కూడా బ్యాంకు ఖాతాలు తెరిచి నగదు డిపాజిట్లు వేస్తారు. అయితే ఎక్కువ బ్యాంకు ఖాతాలను నిర్వహించలేక అలాగే వదిలేస్తుంటారు. కొందరు వాటిని మరిచిపోతారు. దురదృష్టవశాత్తూ మరణిస్తే.. ఆ డిపాజిట్ల వివరాలు కుటుంబ సభ్యులకు తెలియకుంటే వాటిని ఎవరూ తీసుకోలేరు. అంటే ఆ ఖాతాలు అన్ క్లెమ్డ్ డిపాజిట్లుగా మిగిలిపోతాయి. ఇలా ప్రభుత్వ, ప్కెవేటు రంగ బ్యాంకుల్లో వేల కోట్ల రూపాయల అన్ క్లెమ్డ్ డిపాజిట్లు మూలుగుతున్నాయి. అయితే డిపాజిట్ వేసిన డబ్బును అప్పుడప్పుడు క్లెయిమ్ చేసుకుంటూ ఉండాలి. డిపాజిట్ వేసిన ఖాతా నుంచి లావాదేవీలు జరుపుతూ ఉండాలి. అలా కాకుండా ఆ డబ్బును అలాగే 10ఏళ్ళు వదిలేస్తే దాని మీద హక్కు కోల్పోతారు. క్లెయిమ్ చేయని డిపాజిట్లన్నీ అన్–క్లెయిమ్ డిపాజిట్‌గా పరిగణించబడతాయి. ఇలా వ్యక్తులు అర్హత కోల్పోయాక ఆ డబ్బును రిజర్వ్ బ్యాంకు స్వాధీనం చేసుకుంటుంది. కాగా, ఈ 'అన్‌క్లెయిమ్డ్ మనీ'లో మీ డబ్బు కూడా ఉంటే.. ఉద్గమ్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వండి. ఈ పోర్టల్‌లో 29 బ్యాంకులు నమోదయ్యాయి. ఇందులో మీ ఫోన్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి.. మీ సంబంధీకుల ఖాతాలలో అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లు ఉన్నాయేమో చూడొచ్చు.

## దారుణం... కట్టు కున్న భర్త కాల యముడయ్యాడు




**సత్యమేవజయతేనారాయణఖేడ్**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో కంగ్టి మండలం తుర్కవడగామ గ్రామంలో దారుణ హత్య జరిగింది. బుధవారం అర్ధరాత్రి మద్యం మత్తులో భర్త గుండప్ప తన భార్య చంద్రమ్మ (45) ను గొడ్డలితో నరికి హత్య చేశాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం తెల్లవారుజామున ఇరుగుపొరుగు వారికి విషయం తెలియడంతో వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గుండప్పను అదుపులోకి తీసుకున్నారు. గ్రామస్తుల సమాచారం ప్రకారం గతకొన్ని సంవత్సరాలుగా గుండప్ప, చంద్రమ్మ మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. బుధవారం రాత్రి ఘర్షణ తీవ్రమవడంతో మద్యం మత్తులో ఉన్న గుండప్ప తన భార్యను గొడ్డలితో నరికి చంపాడు. చంద్రమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణఖేడ్ దవాఖానకు తరలించారు. గుండప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ వెల్లడించారు. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

## ముక్కు నొప్పిగా ఉందని ఆస్పత్రికి..... వ్యక్తి మృతి




**సత్యమేవ జయతే సంగారెడ్డి :** కొండాపూర్ మండలం గారకుర్తి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి ముక్కు నొప్పిగా ఉందని ఆస్పత్రిలో చికిత్స పొందాడు. ఆప్రేషన్ చేసిన అనంతరం డాక్టర్లు ఐసీయు లో ఉంచగా అర్ధరాత్రి మృతిచెందాడు. ఈ విషయం బాధిత కుటుంబానికి చెప్పకుండా అక్కడి నుండి డాక్టర్ వెళ్ళిపోయారని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. శ్రీనివాస్ మృతికి డాక్టర్ నిర్లక్షమే కారణమని, తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు. సంగారెడ్డి ప్రధాన రోడ్డు పై బైఠాయించారు.

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన మాజీ ఎంపీటీసీ రవీందర్



సత్య మేవ జయతే మనూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని మనుర్ గ్రామానికి చెందిన ఉమ్మడి మనుర్ మండల ఎంపీటీసీ పొరం అధ్యక్షుడు రవీందర్ హైదరాబాద్ లోని మంత్రుల నిలయంకు వెళ్లి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని మర్యద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

## డంప్ యార్డు ఎత్తి వేయాలని రిలే నిరహార దీక్షలు



**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్**నర్సాపూర్ :నర్సాపూర్ బస్టాండ్ ఆవరణలో జేఏసీ నాయకులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు గురువారంతో నాలుగవ రోజుకు చేరుకున్నాయి నర్సాపూర్ అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసే డంపు యార్డు ను ఎత్తివేయాలని మాజీ ఎంపీటీసీ సత్యం గౌడ్ డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్ మాట్లాడుతూ నర్సాపూర్ అటవీ ప్రాంతంలో డంపు యార్డు ఏర్పాటు చేయడం వల్ల నర్సాపూర్ అడవితో పాటు చుట్టు పక్కల 24 గ్రామాల చెరువులలోని నీరు
ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పంబల్ల బిక్షపతి,బాల్ రెడ్డి,మొహమ్మద్ ,షేక్ హుస్సేన్ ,రాంచెందర్,జనార్ధన్ గౌడ్, కడారి నాగరాజు,చంద్ర శేఖర్ ,రాధా కిషన్ గౌడ్,సమీ ఉద్దీన్,బాబు,మున్నా, దుర్గేశ్,వినయ్,సద్దాం,మొహిస్,తదితరులు ఉన్నారు .గురువారం..నర్సాపూర్ మున్సిపల్ పట్టణం...మెదక్ జిల్లా

# డంప్ యార్డ్ వెంటనే రద్దు చెయ్యాలి.

**డంప్ యార్డ్ వెంటనే రద్దు చెయ్యాలి.**

**_ CPM ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం.**

**నర్సాపూర్ ప్రజానీకం ప్రత్యక్ష పోరాటానికి దిగాలి.**

**CPM జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లేశం.**





**సత్యమేవ జయతే న్యూస్/ నరసాపూర్** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ప్యారానగర్ కేంద్రంగా డంప్ యార్డు నిర్మించడానికి ప్రభుత్వం పునుకోవడం సరైనదికాదని %జూవీ% ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం కడారి నాగరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా %జూవీ% జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మల్లేశం మాట్లాడుతూ నర్సాపూర్ ప్రాంతం పూర్తిగా అడవి ప్రాంతం ఇక్కడికి డంప్ యార్డు తీసుకురావడం అంటే ప్రజల ఆరోగ్యాలు దెబతీయడమే తప్ప మరొకటి కాదన్నారు. డంప్ యార్డు నిర్మాణం జరిగితే అక్కడి నుండి వచ్చే వరద నీరు మూలంగా భూగర్భ జలాలు దెబతినడంతో పాటు, నర్సాపూర్ రాయరావు చెరువు అలుగు పరితే నర్సాపూర్ మండలం, హత్నూర మండలం గ్రామాలు నష్టపోతాయాన్ని అన్నారు. హత్నూర మీదుగా మంజీరా నదిలో వరద నీరు కలిసి తాగడానికి కూడా పనికిరాకుండా పోయి తీవ్ర కరువు ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రాంతంలో ఇప్పటికి ఎలాంటి కలుషితం లేకుండా ప్రజలు దొరికిన పనిచేసుకుంటున్నారని డంప్ యార్డ్ ఏర్పడితే వాయు కాలుష్యం కానీ, జల కాలుష్యం కావడంతో అనారోగ్యంతో పాటు పుట్టే పిల్లలు దివ్యంగులుగా పుట్టే పరిస్థితులు వస్తాయని గుర్తుచేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఖలీక్ మాట్లాడుతూ ప్రజలు డంప్ యార్డు కు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ప్రజలు ప్రత్యక్ష పోరాటాలకు రావాలన్నారు. లోకసత్తా, %దీహ్రా% నాయకులు శేఖర్, నాగేందర్, జనార్దన్ మాట్లాడుతూ ఈ సమస్య కేవలం పార్టీల పరంగా కాకుండా అందరూ ఏకమై ప్రజా సమస్యగా గుర్తించి ప్రభుత్వం వెంటనే డంప్ యార్డు రద్దు వరకు పోరాటాలు చేయాలనీ గ్రామ, గ్రామ స్థాయిలో ఉద్యమాలు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో దుర్గయ్య, చంద్రం, విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీ గెలిపించాలని విద్యాసంస్థల్లో ప్రచారం



**సత్యమేవ జయతే/హత్నూర:** ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని వివిధ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం బిజెపి మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ నూకల పద్మ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువరన్ రెడ్డి, హాజరై మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు బాల్క కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, మొదటి ప్రార్ధనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రభాకర్, రాకేష్, మల్లేష్,సాయిరాం, శేఖర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ధన రాజకీయాలను ఓడించాలి

**టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్**



**సత్యమేవజయతే:మెదక్** కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో ధన రాజకీయాలను ఓడించాలని, ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన ఉన్న తనను గెలిపించాలని కరీంనగర్ ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఐక్యవేదిక టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ అన్నారు.గురువారం మెదక్ జిల్లా లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారం లో భాగంగా మెదక్ లో నిర్వహించిన సమావేశం లో అయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కార్పొరేట్ విద్యా వ్యాపారులు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని వారి వల్ల ఉపాధ్యాయులకు,ప్రభుత్వ విద్యారంగానికి ఎలాంటి ప్రయోజనం ఉండదని ప్రశ్నించారు.కార్పొరేట్ వారిని గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలను మూసివేసే విధానాలకు మద్దతు తెలుపుతారని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉపాధ్యాయులకు ఏ విధంగా న్యాయం చేస్తారన్నారు. 35 ఏండ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ జేఏసీ చెర్మెన్ గా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉపాధ్యాయ రంగ సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ వర్తింప చేయడంలో శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. సిపిఎస్ రద్దు గురించి మండలిలో ప్రశ్నించే గొంతుక అవుతానని సిపిఎస్ సాధించేవరకు నిరంతర పోరాటం చేస్తానని తెలిపారు.. ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తానని తెలిపారు .ఎస్జిటి టీచర్లకు లకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి ఖచ్చితంగా వారికి ఓటు హక్కు కల్పించడానికి కృషి చేస్తానన్నారు ఈ సందర్భంగా మద్దతు ప్రకటిస్తున్న టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పద్మా రావు మాట్లాడుతూ అశోక్ కుమార్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటారని సమస్యల పట్ల పోరాటం చేస్తారని, వాటిని సాధించుకునే క్రమంలో ఉపాధ్యాయుల పక్షపాతిగా వ్యవహరిస్తారన్నారు.ఈ సమావేశంలో టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కొండల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొంగోటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి పూర్వ జిల్లా అధ్యక్షులు జే. రామ్ చంద్రం, ముత్యాలు, టిఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు టిపిటిఎఫ్ సీనియర్ రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య, రాష్ట్ర కౌన్సిలర్ నజీరోద్దీన్, రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ మెదక్ మండల అధ్యక్షుడు పిండి నాగ రాజు, ప్రధాన కార్యదర్శి పీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి





**బిబీ బిజెపి పుల్కల్ మండల అధ్యక్షులు కుమ్మరి పాండ రీ**



**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంపుల్కల్ మండలం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇన్చార్జిలతో మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల కోఆర్డినేటర్ అశోక్ గౌడ్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ గారు వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజాంబాద్ జిల్లాల బిజెపి గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మహిళ అంజిరెడ్డి గారిని ఫస్ట్ ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని చెప్పడం జరిగింది అదేవిధంగా టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య గారిని కూడా మొదటి ఓటు వేసి భారీ మెజారిటీతో వీరిద్దరిని గెలిపించాలన్నారు అదేవిధంగా డోర్ టు డోర్ తిరిగి ఓటర్స్ ని కలిసి నరేంద్ర మోడీ గారు చేసినటువంటి అభివృద్ధి గురించి తెలియడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని గుర్తు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుమ్మరి పండరి ఉపాధ్యక్షులు నవీన్ రమేష్ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్ కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీశైలం సుధాకర్ విజయ్ రమేశ్ దత్తు ప్రవీణ్ హరికృష్ణ ఆనందం తదితరులు పాల్గొన్నారు

## రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన వ్యవసాయ శాఖ అధికారి.



**సత్యమేవ జయతే- భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా** భద్రాద్రి జిల్లా ఆశ్వాపురం మండలంలో రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన వ్యవసాయ శాఖ అధికారి సాయి శంతన్‌కుమార్.

## ఆయిల్ పెయిడ్ పామను సందర్శించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి




**సత్యమేవ జయతే- సిద్దిపేట** జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి గురువారం నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో నిర్మాణంలో గల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ను సందర్శించడం సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలో జరుగుతున్న నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత పని జరిగింది ఎప్పటి లోగా ఫ్యాక్టరీ పనులు కంప్లీట్ అవుతాయి అని అరతీయడం జరిగింది, ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ ప్రాసెసింగ్ షేడ్స్ మరియు బాయిలర్ లు మే నెల లోపల కంప్లీట్ అవ్వాలని ఆదేశించారు , పవర్ ప్లాంట్ జూన్ మొదటి వారం వరకు పని పూర్తి చేయాలని ఆదేశించారు. మరియు అన్ని సివిల్, మెకానికల్ పనులు త్వరగా కంప్లీట్ చేసి ఫ్యాక్టరీ ను జూన్ మొదటి వారం లోగా రైతు లకు అందుబాటులో తేవాలని ఆయిల్ఫెడ్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, నిర్మాణ సంస్థ సైట్ మేనేజర్లను ఆదేశించారు.

కలెక్టర్ వెంట జిల్లా హార్టికల్చర్ మరియు సెరికల్చర్ అధికారి సువర్ణ, ఉద్యాన శాఖ అధికారులు, నంగునూరు తహసిల్దార్ సరిత, ఎంపిడిఓ లక్ష్మప్ప తదితరులు ఉన్నారు.

## డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గారి నుండి ప్రొసీడింగ్స్ ఆర్డర్ తీసుకున్న రవీందర్



**.సత్యమేవ జయతే/ కుత్బుల్లాపూర్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా రవీందర్ నియమితులైన సందర్భంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి %ఱ+ూ% '%ూ% 2025 డైరీ అందజేశారు. అనంతరం హన్మంతన్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ గారి నుండి ప్రొసీడింగ్స్ ఆర్డర్ తీసుకున్న రవీందర్ గారికి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విస్తరణ అధికారిని సస్పెండ్ చేయాలి




సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని కాసాల రైతులు కోర ప్రభుకృష్ణ, పూసల శ్రీనివాస్ గౌడ్,అచ్చిని మల్లేశం,కంకరీ నగేష్,కోమ్మరగోల్ల మహేష్, ఎండీ ఆకీల్,అజ్జమర్రీ కృష్ణలు మందు డబ్బాలతో గురువారం ఆందోళనకు దిగారు.రైతు భరోసా డబ్బులు తమ ఖాతాలో ఇప్పటి వరకు జమ కాలేదనే విషయాన్ని సదరు అధికారిని సంప్రదించి అడుగగా నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారని వారన్నారు.రైతు భరోసా రాని రైతులు పురుగుల మందు తాగితే రైతు భరోసా నిధులు విడుదల అవుతాయని వెటకారంగా మాట్లాడుతున్నారని రైతులు ఆరోపించారు.రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే సామరస్యంగా నచ్చజెప్పాల్సిన అధికారి తమ హోదాను మరిచి రైతులను తక్కువ చేస్తూ మాట్లాడడం సరైనది కాదన్నారు.రైతులపై అనుచితంగా ప్రవర్తించిన అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్ పై సంబంధిత ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**రైతుల ఆరోపణలు అవాస్తవం - ఏఈఓ మహేందర్.**

రైతులు తనపై చేస్తున్న ఆరోపణలు ఉద్దేశపూర్వకంగానే కొంత మంది రైతులు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.రైతులపై నేనెప్పుడూ దురుసుగా ప్రవర్తించలేదు.

# ఫ్లాట్ అవ్వాల్సిందే!











కొన్ని దుస్తులు, ఇంకొన్ని ఆభరణాలు, మరికొన్ని యాక్సెసరీస్.. చూడగానే ఫ్లాట్ అయిపోతాం. మనవే అనిపించుకునేదాకా కుదుటపడదు మనసు. కానీ ఎప్పుడూ మనమే ఫ్లాట్ అవ్వడం కాదు, మనకోసం ఫ్లాట్ అయిపోయే నగలూ ఉన్నాయి. అవే.. 'ఫ్లాట్ చెయిన్ నెక్లెస్'లు. విభిన్న పెండెంట్లు, రకరకాల డిజైన్లతో తయారవుతున్నాయీ కంఠాభరణాలు అందంగా ఉండటం, విభిన్నంగా కనిపించడం%ాా% కొత్త నగకు ఉండాల్సిన ముఖ్య లక్షణాలు. ఈ రెండూ ఉంటేనే మహిళాబోర్డు పరీక్షలో మంచి మార్కులు పడతాయి ఆభరణానికి. అప్పుడే వాటి కరిక్యులమ్ వీటాకి బలం కూడా. మలి రౌండ్‌లో నెగ్గుకొచ్చి మార్కెట్ జోరును అందుకునే అవకాశమూ వాటికే. అచ్చంగా ఆ అర్హతలన్నీ ఉన్నాయి ఫ్లాట్ మెష్ చెయిన్ నెక్లెస్‌లకు. మెడను అలంకరించే గొలుసు పల్చగా, వెడల్పుగా ఉండటం ఇందులోని ప్రత్యేకత. అంటే సాధారణంగా మనం చూసే గొలుసుల్లా గుండ్రం గానో, డిజైన్లతో ఉబ్బెత్తుగానో కాకుండా.. చదరంగా ఉండటం వల్ల ఇవి ఫ్లాట్ నెక్లెస్‌లు అయ్యాయన్నమాట. పై మెడకు పెట్టుకునేలా చోకర్ తరహాతో పాటు, ఇంకాస్త కిందికి ధరించే నెక్లెస్‌లా కూడా రూపొందుతున్నాయి. సాదా చెయిన్‌కు పెద్ద పెండెంట్%ాా% దానికి సరిపోయే జుంకాలతో వచ్చేవి కొన్నయితే, గొలుసు మీద మామిడి పిందెలు, పువ్వుల్లాంటి బంగారు మోటిఫ్స్‌తో వచ్చేవి మరికొన్ని. లాకెట్లలో సంప్రదాయ డిజైన్లలో కనిపించే నెమళ్లూ, లక్ష్మీదేవి రూపుల్లాంటివీ ఉంటున్నాయి. బంగారంలో వజ్రాలు, రత్నాలు, ముత్యాలు పొదిగి చూడముచ్చటైన డిజైన్లలో దొరుకుతున్నాయి కూడా. చెయిన్ వెనుక హుక్ పెట్టుకునే భాగంలో డిజైన్లు వచ్చేలా ప్రత్యేకంగానూ తయారు చేస్తున్నారు. ఫ్లాట్ నెక్లెస్ మిమ్మల్నీ ఫ్లాట్ చేసిందా?

చిన్న యసులోనే పెండ్లి. పెద్ద చదువు ఆలోచనకు బ్రేక్ పడింది. ఇల్లు, భర్త, పిల్లలే లోకంగా బతికింది. ఆరేండ్ల తర్వాత ఊపిరి పీల్చుకునే అవకాశం వచ్చింది. తిరిగి చదువు కొనసాగించింది. ప్రైవేటు టీచర్‌గా పిల్లలకు పాఠాలు బోధించింది. ట్యూటర్‌గానూ పనిచేసింది. అయినా, ఎదుగూ బొదుగూ లేని జీవితం. ఆదాయం విషయంలోనూ అంతులేని అసంతృప్తి. వ్యాపారం చేద్దామన్నది ఒకప్పటి కల. కానీ ఆర్థిక పరిస్థితులు అడ్డొచ్చాయి. అన్ని తలుపులూ మూసుకుపోయి, అన్ని ఆశలూ ఆవిరైపోయి.. తన ఉనికే ప్రశ్నార్థకమైందని బాధపడుతున్న సమయంలో 'దళిత బంధు' కాంతిరేఖలా కనిపించింది. 'వీ హబ్' ఆమెను పారిశ్రామిక వేత్తగా నిలబెట్టింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన నీరేటి మౌనిక విజయ ప్రస్థానమిది.%కొన్ని జీవితాల్లో సినిమాలను తలపించే మలుపులు ఉంటాయి. స్ఫూర్తి కథనాలను గుర్తుకుతెచ్చే విజయాలూఉంటాయి. తనకంటూ ఓ రోజు వస్తుందనీ, దర్జాగా వ్యాపారం చేసుకుంటాననీ నీరేటి మౌనిక కలలో కూడా ఊహించి ఉండదు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని సింగాపూర్ తన స్వగ్రామం. చిన్నతనంలోనే పెండ్లయింది. అప్పటికి తను ఇంటర్ చదువుతున్నది. ఆ తర్వాత, డిగ్రీ చేయాలనీ, వీలైతే ఎంబీయే పట్టా అందుకోవాలనీ ఆమె స్వప్నం. కానీ, వివాహంతో ఆమె కలల రెక్కలు తాత్కాలికంగా తెగిపోయాయి.

## కొంగొత్త జీవితం..

కొంతకాలానికి పరిస్థితులు సర్దుకున్నాయి. చిన్నప్పటి నుంచీ చదువుపై ఉన్న ఆసక్తితో తిరిగి చదువు కొనసాగించింది. డిగ్రీ పూర్తి చేసింది. భర్త చిరుద్యోగి. ఇద్దరు పిల్లలు. కుటుంబానికి ఆసరాగా కొంతకాలం ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పనిచేసింది. ప్రతినిత్యం గంటల తరబడి నిలుచునే పాఠాలు చెప్పడం వల్ల వెన్ను నొప్పి, సయాటికా వంటి సమస్యలు తలెత్తాయి. దీంతో టీచర్ ఉద్యోగాన్ని వదిలేసింది. ఇంట్లోనే ట్యూషన్స్ చెప్పింది. ఈ ఆదాయమూ అంతంత మాత్రమే. మనసులో ఏదో వెలితి. సొంతంగా ఏదైనా వ్యాపారం చేద్దామంటే పెట్టుబడి పెట్టే స్తోమత లేదు. ఈ పరిస్థితుల్లో 'దళిత బంధు' పథకం మౌనికకు బాసటగా నిలిచింది.

**'వీ హబ్' మార్గనిర్దేశంలో..** ఎంతోమంది గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దిన 'వీ హబ్' వేదిక.. దళితబంధు లబ్ధిదారులకూ మార్గనిర్దేశం చేసింది. దళితబంధుకు ఎంపికైనవారిలో ఔత్సాహిక మహిళలను గుర్తించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేసింది. ఇదే క్రమంలో మౌనికకూ 'వీ హబ్' తోడ్పాటు అందించింది. ఏ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలనే విషయంలో మౌనిక తర్జనభర్జన పడింది. కిడ్స్‌వేర్ దుకాణం నడపాలని తొలుత భావించింది. ఆమె భర్తకు డ్రైవింగ్ తెలుసు. దీంతో ట్యాక్సీ కొనాలనే ఆలోచనా వచ్చింది. ఆ సమయంలోనే వీ హబ్ ఓరియంటేషన్ సెషన్‌కు హాజరైంది. అక్కడే తనకంటూ ఓ స్పష్టత వచ్చింది. వ్యాపారం ద్వారా కుటుంబ ఆదాయం పెరిగి తన కాళ్లమీద తాను నిలబడగలనని భావించింది. వ్యాపారం బాగా నడిస్తే.. ఎప్పుడైనా ట్యాక్సీ కొనుగోలు చేయవచ్చని భర్తకు నచ్చ జెప్పింది. కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, స్టేషనరీ షాప్ పెట్టుకోవాలని సంకల్పించింది. కంప్యూటర్ ఎంబ్రాయిడరీలో శిక్షణ కూడా తీసుకుంది. యూనిట్ రిజిస్ట్రేషన్, లైసెన్స్, యంత్రాల కొనుగోలు, కొటేషన్ల ధ్రువీకరణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆమోదం, మార్కెటింగ్ తదితర అంశాల్లో 'వీ హబ్' ఆమెకు అండగా నిలబడింది. ప్రతిదశలోనూ నడిపించింది.

**నెరవేరిన 'కల'..** మౌనిక వ్యాపార స్వప్నాన్ని 'దళితబంధు' నెరవేర్చింది. ఆమె జీవితంలో కొత్త వెలుగులు తెచ్చింది. ఉపాధి కోసం మౌనిక కుటుంబం ఘట్‌కేసర్ ప్రాంతానికి వలస వచ్చి ఉంటున్నది. దీంతో ఈ ప్రాంతంలోనే కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, స్టేషనరీ షాప్‌ను ఏర్పాటుచేసుకుని ఆత్మగౌరవంతో బతుకుతున్నది. ట్యూటర్‌గా ఉన్నరోజుల్లో కనాకష్టంగా నెలకు నాలుగువేలు సంపాదించిన చేతులతోనే.. వ్యాపారాన్ని ప్రారంభించిన నాటి నుంచే నెలకు రూ.10వేలకు పైగా ఆర్జిస్తున్నది. బతకడానికి గతంలో ఎన్నో కష్టాలు పడ్డామని, జీవితం ఇంత బాగుంటుందని కలలో కూడా అనుకోలేదని మౌనిక సంబురంగా చెబుతున్నది. ఇద్దరు అమ్మాయిలను బాగా చదివిస్తానని వివరించింది. త్వరలోనే వ్యాపారాన్ని మరింతగా విస్తరించుకుంటానని వెల్లడించింది. అవును, ఒక విజయంతోనో, ఒక మలుపు దగ్గరో ఆగిపోవడం ఆంత్రప్రెన్యూర్స్ లక్షణం కాదు. మున్ముందుకు సాగుతూనే ఉండాలి.. మౌనికా పరుగెత్తాలిక!



# ఆరు గజాల అనుబంధం.. 6 యార్డ్స్ ప్లస్







కంచి పట్టు కట్టుకుంటే, పట్టుపురుగు జన్మ ధన్యం అవుతుంది. పోచంపల్లి చుడితే నూలుపోగుకు ప్రాణం లేచొస్తుంది. చందేరీలో అయితే చంద్రబింబమే. ఉప్పాడ కట్టుబడికి కుర్రకారు గుండెదడ పెరగడం ఖాయం. షిఫాన్‌లో ముస్తాబైతే నచ్చినవాడి ఎదలో పెను తుఫానే.కాకపోతే, ఆ అలంకరణ ఏ పెండ్లికో, పండగకో పరిమితం అవుతున్నది. కొత్తతరం అమ్మాయిలు.. ప్రత్యేక సందర్భాల్లోనూ చీరను దూరం పెడుతున్నారు. ఈ ధోరణి మృణాళిని శాస్త్రిని బాధపెట్టింది. ఆమె స్థాపించిన '6 యార్డ్స్ ప్లస్'.. చీరకట్టును యువతులకు దగ్గర చేస్తున్నది.నార చీర నుంచి పట్టు చీర వరకు దేని అందం దానిదే. ఎన్ని మాడ్రన్ డ్రెస్సులు వచ్చినా చీరకట్టుకు మించిన సోయగం లేదని తేలిపోయింది. కాకపోతే, చీరను సంప్రదాయ వేడుకలకే పరిమితం చేస్తున్నది నేటి తరం. దీంతో ఆ వైభవం మసకబారుతున్నది. చీర పట్ల ఉన్న అపోహలను, చీరకట్టు విషయంలో ఉన్న భయాలను పోగొట్టి.. గత వైభవం తీసుకురావాలన్నది '6 యార్డ్స్ ప్లస్' ఫౌండర్ మృణాళిని శాస్త్రి లక్ష్యం. వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ చీరలను పరిచయం చేస్తూనే.. ఆరు గజాల చీరల సంస్కృతిని ఒక ఫ్యాషన్‌గా ప్రచారం చేస్తున్నారామె. మరోపక్క 'శారీ రివైవల్' ప్రణాళికతో పాతతరం చీరలకు కొత్త సొబగులు అద్ది భవిష్యత్ తరాలకు చేరవేసే ప్రయత్నం చేస్తున్నారు. మృణాళిని ఎంబీఏ చేశారు. కొంతకాలం ప్రభుత్వ సంస్థలు, ఎన్జీవోల తరఫున పని చేశారు. కానీ ఎక్కడో అసంతృప్తి. తన కల వేరు, చేస్తున్న కొలువు వేరు అనిపించింది. దీంతో తన అభిరుచినే కెరీర్‌గా ఎంచుకున్నారు. ఫ్యాబ్రిక్ రంగం వైపు అడుగులు వేశారు. %చిన్నతనంలో వేడుక ఏదైనా సరే, అమ్మ తనకు చీర చుట్టేసేది. దీంతో చీరతో పరిచయం, స్నేహం, బంధం.. అన్నీ కుదిరేశాయి. పెద్దయ్యాక కూడా ఆ ప్రేమ తగ్గలేదు. ఆఫీసుకు వెళ్లినప్పుడూ చీరలే కట్టేవారామె. ఆ మక్కువ కొద్దీ ఐదేండ్ల క్రితం.. '6 యార్డ్స్ ప్లస్' ప్రారంభించారు. పండుగ పబ్బాల వరకూ ఫర్వాలేదనిపించినా.. మిగతా సమయాల్లో చీరలు కాళ్లకు అడ్డుతగులుతాయని యువతుల భయం. కానీ అలవాటైతే చీరకట్టును మించిన సౌకర్యం లేదని భరోసా ఇస్తున్నారు మృణాళిని. 'కెరీర్ మహిళను హుందాగా చూపడంలో చీరల తర్వాతే.. ఏ దుస్తులైనా' అంటారామె.



**ట్రెండ్‌సెట్టర్‌గా..** వైవిధ్యమైన చీరకట్టుతో అందరినీ ఆకట్టుకుంటారు మృణాళిని. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన చీరకట్టు ఉంటుంది. ఎవరి సంస్కృతికి తగినట్టు వారు చీరలు కట్టుకుంటారు. పొలం పనులకు వెళ్లేటప్పుడు ఒకలా, పూజల సమయంలో ఒకలా ధరిస్తారు. ఇవే కాదు, ఇంకా చాలా కట్టుబడులు ఉన్నాయి. వాటన్నిటిని వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు మృణాళిని. కుచ్చిళ్లు పెట్టుకోవడం తెలియని వారికి ప్రాథమిక పాఠాలు బోధిస్తారామె. క్షణాల్లో ముస్తాబు కావడానికి రెడీమేడ్ చీరలనూ రూపొందిస్తారు.



**'శారీ రివైవల్' ప్రోగ్రామ్**
చీర ఓ మధుర జ్ఞాపకం. బీరువాలో కొలువైన ఒక్కో చీరతో ఓ అనుభూతి ముడిపడి ఉంటుంది. దాని వెనుక ఏదో ఓ కథ ఉంటుంది. అవన్నీ భవిష్యత్ తరాలకు తెలిసేలా 'శారీ రివైవల్' ప్రోగ్రామ్ ప్రారంభించారు. పాత చీరల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు మృణాళిని. బంజారాహిల్స్ కమలాపురి కాలనీలోని '6 యార్డ్స్ ప్లస్' ఆవరణలో పాత చీరలను కొత్త డిజైన్లతో తీర్చిదిద్దుతున్నారు. అంతెందుకు.. గోవా 'కుందీ' చీరలు, సిద్ది పేట 'ముత్యంగడి' చీరలు పైకి నిరాడంబరంగా కనిపించినా రాజసాన్ని ప్రదర్శిస్తాయి. మార్కెట్‌లో అరుదుగా దొరికే ఈ చీరలకు కొత్త హంగులు అద్ది అందిస్తారామె. కాబట్టే ఆ చీరలు విదేశాలకూ వెళుతున్నాయి. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ విక్రయిస్తున్నారు. 'చీరకు ప్రాణంపోయడంలో ఎంతో మంది కళాకారుల శ్రమ దాగి ఉంటుంది. ఆ గొప్పతనం పిల్లలకు తెలియజెప్పాల్సిన బాధ్యత మనదే. అప్పుడే వాళ్లు చీరతో అనుబంధాన్ని పెంచుకోగలరు' అంటారు మృణాళిని. ఆమె ఆంత్రప్రెన్యూర్‌షిప్ కలలకు 'వీ హబ్' మద్దతు పలికింది. నెట్ వర్కింగ్ అందించింది. మార్కెటింగ్ మెళకువలు నేర్పింది. వ్యాపార విస్తరణకు దోహదపడింది. విజయానికి సాయపడింది.

# ఏకదమ్ ఫిట్



ఆరోగ్యంగా ఉండాలంటే.. ఫిట్‌గా ఉండాలి. ఫిట్‌గా ఉండాలంటే.. బరువును అదుపులో ఉంచాలి. అయితే, అదనపు కొవ్వును వదిలించుకోవడం అంత సులభమైన వ్యవహారం కాదు. ఆ ప్రయత్నంలో ఉన్నవారికి శాస్త్రీయమైన మార్గాన్ని చూపుతున్నారు క్లినికల్ న్యూట్రిషనిస్ట్, మైండ్ అండ్ బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ కోచ్.. దీపిక చలసాని. ఆమె నేతృత్వంలోని 'ఫిట్4లైఫ్ ఇండియా'ఊబకాయంపై యుద్ధం ప్రకటించింది. దీపిక చలసాని.. పుణెలో పుట్టి పెరిగారు. తమిళనాడు నీలగిరి జిల్లాలోని కోటగిరి బోర్డింగ్ స్కూల్‌లో చదివారు. సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. ఎంబీఏ పట్టా కూడా ఉంది. ఆ తర్వాత కార్పొరేట్ కెరీర్ మొదలైంది. మైక్రోసాఫ్ట్, విప్రో, గూగుల్ తదితర దిగ్గజ సంస్థలకు సేవలందించారు. ఆ సమయంలోనే పెండ్లయింది. ఇద్దరు పిల్లలు. కెరీర్‌లో చాలా పేరు సంపాదించారు. ఖ్యాతి వచ్చినా, డబ్బు పోగైనా.. ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. తరచూ ప్రయాణాలు, తీరిక లేనంత ఒత్తిడి వల్ల రోగాలు చుట్టు ముట్టాయి. నాలుగు పదులు నిండకుండానే బీపీ, షుగర్ దాడి చేశాయి. నిస్సత్తువ ఆవహించింది. బరువు కూడా అధికమైంది. ఒక దశలో 95 కిలోలు దాటింది. ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించొచ్చు. ఒంటినిండా రోగాలు ఉన్నప్పుడు, బీరువా నిండా డబ్బున్నా వృథా అని తెలుసుకున్నారు. ఉద్యోగానికి స్వస్తి పలికి.. బరువు తగ్గే మార్గాలు అన్వేషించారు. ఎంతోకొంత తగ్గినా సైడ్ ఎఫెక్ట్స్ వచ్చేవి. ఏం చేయాలో అర్థమయ్యేది కాదు. 'ఇంత చదువు చదివి నా ఆరోగ్యాన్ని నేనే కాపాడుకోలేక పోతున్నానే?' అని బాధపడేవారు.


**సమాధానం కోసం..** దీపిక తండ్రి సుబ్బారావు కూడా ఊబకాయంతో బాధపడేవారు. కానీ పట్టుదలతో పాతిక కిలోలు వదిలించుకున్నారు. 'నేను మాత్రం తగ్గలేనా?' అనుకున్నారు దీపిక. 'బరువు తగ్గాలంటే ఏం చేయాలి?' అనే ప్రశ్నకు జవాబు వెతికారు. ఈ క్రమంలో కొత్త విషయం తెలిసింది. డైట్ కంట్రోల్ కంటే మైండ్ కంట్రోల్ ముఖ్యమని అర్థమైంది. మైండ్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి వివిధ కోర్సులు చేశారు. 'ఈటింగ్ థెరపీ' ప్రాక్టీస్ చేశారు. పళ్లెంలో పోషకాలకు స్థానం కల్పించారు. ఒక్కసారిగా భారీగా బరువు తగ్గడం కంటే.. మెల్లమెల్లగా తగ్గే పద్ధతినే ఎంచుకున్నారు. రెండు సంవత్సరాల్లో 95 కిలోల నుంచి 68 కిలోలకు వచ్చారు. బరువు తగ్గుతున్నప్పుడు బాడీలో డిటాక్సిఫికేషన్ మొదలవుతుంది. నీరసంగా అనిపిస్తుంది. ఫుడ్ ట్రెండ్‌స్టైల్ మారడం వల్ల తరచూ మూడ్ మారిపోతుంది. చిన్న చిన్న విషయాలకే కోపం వస్తుంది. ఇష్టమైన రుచులకు దూరంగా ఉండటం కష్టంగానే ఉంటుంది. ఇవన్నీ అదుపు చేయడానికే.. మైండ్ కంట్రోల్ థెరపీని పరిచయం చేస్తారు దీపిక. మనసును గెలిస్తే, పొట్టను గెలవడం ఏమంత కష్టం కాదు. అలా మనసు కేంద్రంగా ఊబకాయంపై పోరాటం మొదలుపెట్టారు.

**సన్నిహితులతో మొదలై..** క్రమంగా 23 కిలోల బరువు తగ్గిన దీపికను చూసి బంధువులు, స్నేహితులు ఆశ్చర్యపోయారు. 'ఎలా సాధ్యమైంది?' అని అడిగారు. దీంతో దీపిక తాను అనుసరించిన వెయిట్ మేనేజ్‌మెంట్ సూత్రాలను వారికీ పరిచయం చేశారు. చాలామందిలో మంచి ఫలితాలు కనిపించాయి. దీంతో బరువు తగ్గాలనుకునే వారికోసం 'ఫిట్4లైఫ్ ఇండియా' పేరుతో ఒక వేదిక ఏర్పాటు చేశారు దీపిక. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో శిక్షణ ప్రారంభించారు. అంతలోనే కరోనా రావడంతో ఆన్‌లైన్‌కే పరిమితం చేశారు. అక్కడితో ఆగకుండా.. విదేశాలకు వెళ్లి అధునాతన పద్ధతులు అధ్యయనం చేశారు. ఇప్పుడు ఐదు ఖండాల్లో ఫిట్4లైఫ్ ఇండియా సేవలందిస్తున్నది. దేశ మంతటా ఫిట్4లైఫ్‌కు క్లయింట్లు ఉన్నారు. 'బరువు తగ్గడం వల్ల శరీరమే కాదు, మనసూ తేలికపడుతుంది. వృద్ధాప్య లక్షణాలు దూరం అవుతాయి. నా దృష్టిలో ఇదొక సామాజిక వ్యాపారం. ఊబకాయంపై యుద్ధం. అధిక బరువుపై పోరాటం' అంటారు దీపిక.

**తగ్గాలంటే..** ఆహారపు అలవాట్ల విషయంలో క్రమశిక్షణ తప్పితే.. వేగంగా బరువు పెరిగే ప్రమాదం ఉంది.
ఒక్కొక్కరి శరీరతత్వం ఒక్కోలా ఉంటుంది. శరీర వ్యవస్థను, జీర్ణశక్తిని బట్టి డైట్ నిర్ణయించుకోవాలి. మేం ఇచ్చే ఫుడ్ వాళ్ల మైండ్‌సెట్‌కి సూట్ అవుతుందా లేదా అన్నదీ పరిశీలిస్తాం. ఫ్యామిలీ ఫుడ్ హిస్టరీని బట్టి ఆహార అలవాట్లలో చిన్న చిన్న మార్పులు చేసి.. బరువుకు, వయసుకు తగినట్టు ప్రొటీన్లు అందిస్తాం.

# రంగుల రాజ్యం!

ప్రకృతి నిండా రంగులే. పరికించి చూస్తే అడుగు అడుగుకో వర్ణం. అణువు అణువులో అద్భుతం. మనం అడిగినవీ, అడగనివీ చాలానే ఇచ్చింది. కానీ, మనమే ప్రకృతికి దూరంగా వచ్చేశాం. వికృతికి అలవాటు పడిపోయాం. కృత్రిమత్వానికి దగ్గరయ్యాం. ప్రకృతి నిండా రంగులే. పరికించి చూస్తే అడుగు అడుగుకో వర్ణం. అణువు అణువులో అద్భుతం. మనం అడిగినవీ, అడగనివీ చాలానే ఇచ్చింది. కానీ, మనమే ప్రకృతికి దూరంగా వచ్చేశాం. వికృతికి అలవాటు పడిపోయాం. కృత్రిమత్వానికి దగ్గరయ్యాం. మళ్లీ ప్రకృతి వైపు, సహజత్వం వైపు అడుగులేస్తే ఎంత బాగుంటుందో వివరిస్తున్నారు మాన్య చేరబుద్ధి. నేచురల్ డైయింగ్ కాన్సెప్ట్‌తో సహజ సిద్ధమైన రంగులను పరిచయం చేస్తున్నారామె.ఇష్టమైన షర్ట్ మీద కాఫీ మరక పడితే మనసు విలవిల్లాడుతుంది. ఖరీదైన పట్టుచీరకు మొండి మరక అంటుకుంటే గుండె జారి గల్లంతైపోతుంది. అదేదో సబ్బుల కంపెనీ ప్రకటనలో చెప్పినట్టు మరక మంచిదే అంటున్నది మాన్య. కాకపోతే అది సహజంగా తయారు చేసుకున్నది అయితే చాలంటుంది. సహజ పద్ధతుల్లో దుస్తుల మీద రంగుల అద్దకం గురించి అధ్యయనం చేసిందామె. ఎంతో మందికి ఆన్‌లైన్‌లో నేచురల్ డైయింగ్ గురించి అవగాహన కల్పిస్తున్నది మాన్య చేరబుద్ధి.నేచురల్ డైయింగ్ కొత్తగా వచ్చిందేం కాదు. పురాతన కాలం నుంచీ ఉన్నదే. బట్టలు రంగురంగుల్లో ఆకర్షణీయంగా కనిపించేందుకు పూలు, ఆకులు, సుగంధ ద్రవ్యాల నుంచి తీసిన వర్ణాలను వాడేవారు. సింథటిక్ డైయింగ్ పెరిగిన తర్వాత ఈ ప్రక్రియ క్రమంగా కనుమరుగు అవుతున్నది. చాలామంది పిల్లలకు రంగులు ఎక్కడి నుంచి వస్తాయో కూడా తెలియదు. ఎక్కడో పరిశ్రమల్లో తయారు చేస్తారనే అనుకుంటారు. కానీ, 'ప్రకృతి మనకు తీరొక్క రంగులను బహుమతిగా ఇచ్చింది. రంగులు కూడా ఒక రకమైన ఔషధమే' అంటారు మాన్య.




ఈ సహజ వర్ణాలను పసుపు, ఉల్లిపొట్టు, దానిమ్మ తొక్కలు, రకరకాల పూలు, మోదుగు ఆకులు, పోకలు, టీ పొడి, కాఫీ పొడి, మంజిష్ట, పత్తిముగం వంటి వాటితో తయారు చేసుకుని.. వస్త్రాలపై నైపుణ్యంతో అద్దుతుంది మాన్య.సహజ సిద్ధమైన రంగుల తయారీకి ప్రత్యేక పద్ధతులు ఉంటాయి. ముందు మనకు కావాల్సిన రంగు దేని నుంచి వస్తుందో గుర్తించాలి. తర్వాత ఆ పదార్థాన్ని వేడినీళ్లలో 40 నిమిషాల పాటు మరగబెట్టాలి. అప్పుడే, అందులోని రంగు నీటిలోకి దిగుతుంది. డై వేసే ముందు బట్టలను పటిక నీళ్లలో నానబెట్టాలి. తర్వాత నీడలో ఆరేయాలి. అయితే, మనం డై వేయాలనుకున్న ఫ్యాబ్రిక్ కాటన్‌ది అయితేనే రంగు బాగా అంటుకుంటుంది. పసుపు, సుగంధ ద్రవ్యాలు, పూల రంగులు అద్దకం చేసిన వస్త్రాలను నిత్యం ధరించడం వల్ల అందులోని ఔషధ గుణాలు శరీరానికి మేలు చేస్తాయి. చెమట వాసనను అడ్డుకుంటాయి.




**ఆయుర్ వస్త్రం..** ఇప్పటి వరకు మాన్య ఐదువేల మందికి సహజ వర్ణాల తయారీ పద్ధతిని నేర్పింది. అందులో ఓ యాభైమంది నేచురల్ డైయింగ్ బిజినెస్ కూడా స్టార్ట్ చేశారు. నేచురల్ డైయింగ్ పుట్టిందే భారతదేశంలో. మనకు ఆయుర్వేదం మాత్రమే తెలుసు. 'ఆయుర్ వస్త్ర' అనే అంతే ప్రాచీన శాస్త్రం కూడా ఒకటి ఉందన్న సంగతే మరిచిపోయాం. ఈ విషయాలు అందరికీ తెలిసేలా సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు, క్లాసులు నిర్వహిస్తున్నది మాన్య. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన మాన్యకు చిన్నప్పటి నుంచీ కళలు, ప్రకృతి అంటే ఇష్టం. ఆ మక్కువతోనే చిన్నప్పటి నుంచీ ఆకులు, పూలను గమనించేది.

# సుధన్వుడి రససిద్ధి



కన్యాకుబ్జాన్ని తాళధ్వజుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయన ఇద్దరు కుమారులూ.. విజయయాత్రకు వెళ్తూ, రుషి వేషంలో ఉన్న మోసగాడి చేతిలో చిక్కుతారు. రాకుమారుల్లో పెద్దవాడైన వీరవర్మ.. పాతాళబిలంలోకి జారిపోయాడు. అతలలోకపు రాజకుమారి పద్మసేన అతణ్ని ప్రేమించి రక్షించింది. ఇంతలో ఆ బిలంలోకి రెండోవాడైన సుధన్వుడు కూడా జారిపడ్డాడు.

"వీడింకా బతికే ఉన్నాడు దేవీ!" అని సమాధానమిచ్చాడు కుంభాసురుడు.

"సరే అయితే! వీణ్ని చంపబోకు. మొన్నటి మానవుణ్ని చేతులారా పోగొట్టావు కదా! నీవల్ల నరాంతకుల వారింటిలో సీమంతం వేడుక పదిరోజులు వాయిదా పడింది. వీణ్ని నేను తీసుకుపోయి, అప్పగించి వస్తాను" అన్నది లంబోదరి.

శిలాయంత్రం ద్వారా ఇసుక పరుపుమీద పడ్డ సుధన్వుణ్ని భుజంమీద వేసుకుని పోయింది. నరాంతకుని ఇంటికి వెళ్లి, వాణ్నే పిలిచి అప్పగించింది. "ఇదిగో వీడు బతికే ఉన్నాడు. ఈ పదిరోజులూ స్వల్పంగా ఆహారమిచ్చి కాపాడుకోండి. సీమంతోత్సవం నాడు చంపి, మంచి నూనెపోసి వండుకోండి. రుచిగా ఉంటుంది. దీనికోసం విశ్వప్రయత్నం అయింది. రాజుగారికి తెలియనీయకండి" అని చెప్పి వెళ్లిపోయింది.

నరాంతకుడు సుధన్వుణ్ని భద్రంగా పెరటిలోకి తీసుకుపోయి.. బోనులాంటి ఇంటిలో ఉంచాడు. ఆహారం పంపాడు. ఆ రాక్షసతిండి తినడం కష్టమైనా, ఆకలి వల్ల ఆ పూటకు తినక తప్పలేదు సుధన్వునికి.

కొండమీద వింతలు చూడటానికి పోయిన తన అన్న వీరవర్మ ఎంతకూ రాకపోవడంతో.. ముని ప్రేరణతో గుహలో ప్రవేశించాడు సుధన్వుడు. అతనిలాగే సుమారు పక్షం రోజులపాటు భూగర్భంలోకి జారిజారి.. ఈ అతల లోకంలోకి ప్రవేశించాడు. ఆ బందీఖానలో తదుపరి కర్తవ్యం ఏమిటో తెలియక చింతించ సాగాడు.

ఒకరోజు గడిచింది. అతనికి నిత్యం ఆహారం ఇవ్వడానికి నరాంతకుడు తన మేనకోడలైన రత్నావతిని నియమించాడు. పద్మసేనలాగే ఆమె తల్లి కూడా అప్సర జాతికి చెందినది. అతల లోకపు రాక్షసరాజు వజ్రకంఠుడు స్వర్గలోకం మీద దండెత్తినప్పుడు, అతనితోపాటుగా నరాంతకుని బావమరిది కూడా.. ఒక అప్సర కాంతను వెంట తెచ్చుకున్నాడు. అలా అప్సర స్త్రీలకు పుట్టినందు వల్ల పద్మసేనకు, రత్నావతికి సాధుహృదయం ఆనవాయితీగా వచ్చింది.

ఆమె రెండోనాడు ఆహారం తీసుకువెళ్లింది. సుధన్వుడి ఆకారం చూసి మోహపరవశ అయింది.

'అయ్యో! ఈ దివ్యమంగళ విగ్రహుడికి ఇంక వారం దినాలలో మరణం రాసిపెట్టి ఉంది కదా! ఇతణ్ని చంపకుండా నాకిచ్చి పెళ్లి చేస్తే సంతోషిస్తాను కదా! ఆ దీర్ఘజిహ్వుడి కొడుకు హ్రస్వపాదునికి నన్నిస్తారట. వాడి ముఖం చూస్తేనే డోకు వస్తుంది. అటువంటి వాడితో నేనెలా కాపురం చేయగలను?! ఈ పురుషుడికి నాకు తోచిన సాయం చేసి ఎలాగైనా రక్షిస్తాను' అని మనసులో తలపోసింది. తాను తెచ్చిన ఆహారాన్ని సుధన్వుని ముందు పెట్టి, దూరంగా నిలబడింది. అతను ఆహారం తీసుకోకుండా.. "కల్యాణీ! ఇదే దేశం?! నువ్వెవరివి? నీ ముఖం చూస్తుంటే కరుణ రసం ఉట్టిపడుతున్నది. నన్ను మీరెందుకిలా బందీగా ఉంచి పోషిస్తున్నారు?! అసలు నేనిక్కడికి ఎలా వచ్చాను?" అని ప్రశ్నించాడు.

"ఆర్యా! ఈ దేశం పేరు తెలియకుండానే ఇక్కడికి వచ్చారా? నన్ను ఏదో విధంగా పలకరించాలనే నెపంతోనే మీరిలా మాట్లాడుతున్నారు కాబోలు" అన్నది రత్నావతి.. అతణ్ని క్రీగంట చూస్తూ.

"కల్యాణీ! నేను చెప్పేదాంట్లో ఆవగింజంత అబద్ధం లేదు. నేను కన్యాకుబ్జాన్ని ఏలే తాళధ్వజుని రెండో కుమారుణ్ని. మా అన్నతో కలిసి దిగ్విజయ యాత్రకు వెళ్లాను. అనేకమంది రాజులను జయించి తిరిగి వస్తూ, చిత్రకూటం వద్ద ఒక మహర్షి ప్రేరణతో మా అన్నగారు ఒక కొండ ఎక్కి ఎటో తప్పిపోయారు. ఆయన్ను వెతుక్కుంటూ నేను కూడా ఆ కొండ ఎక్కి, ఒక గోతిలో పడిపోయాను. కొంతసేపటికి స్మృతి తప్పింది. మెలకువ వచ్చి చూసేసరికి ఇక్కడున్నాను" అని తన వివరమంతా చెప్పాడు సుధన్వుడు.

"ఓహో మీరు రాజకుమారులా! భూలోకవాసులా!! గొప్ప ఆపదలోనే చిక్కుకున్నారు. ఇది అతల లోకం. దీనిని వజ్రకంఠుడనే రాక్షసుడు పాలిస్తున్నాడు. ఇక్కడున్న వారందరూ దయ, సత్యం, శౌచం లేని రాక్షసులు. మీరు ఈలోకానికి రాగానే చంపి ఉండాల్సింది. కానీ, మా మేనమామ నరాంతకుల వారి భార్యకు కొద్దిరోజులలో సీమంతం జరగనుంది. ఆనాటికి తాజా మాంసం కోసమే మిమ్మల్నింకా ప్రాణాలతో ఉంచారు" అని తమ రహస్యాలన్నిటినీ వెల్లడించింది రత్నావతి.

ఆమె మాటలు విని మౌనంగా ఉండిపోయాడు సుధన్వుడు. అతని కన్నుల్లో నీటి జాడలు కనిపిస్తున్నాయి.

"ఆర్యా.. నేను అబలను కదా! మీ కష్టం చూస్తుంటే నా గుండె పగిలిపోతున్నది. ఏం చేయగలను?! కానివ్వండి. ఇంకా పది రోజుల వ్యవధి ఉంది కదా! ఈలోపుగా నాకేదైనా ఉపాయం తట్టకపోదు. చేతనైనంతలో మీకు సాయం చేస్తాను" అన్నది రత్నావతి ఆహారపు పళ్లేన్ని అతనికి దగ్గరగా జరిపి.

ఆమె సంతోషం కోసమే ఆనాడతను తిండి తిన్నాడు.

"రేపు మళ్లీ వస్తాను" అని చెప్పి వెళ్లిపోయిందామె.

మరునాడు యథా సమయానికే వచ్చింది. "పురుషరత్నమా! మీకు దేవనాగరి లిపి తెలుసునా?" అని ప్రశ్నించింది వస్తూనే.

"చక్కగా వచ్చును. ఎందుకలా అడిగావు?".

"మరేమీ లేదు. మావాళ్లు స్వర్గంమీద దండెత్తినప్పుడు ఒక గ్రంథాన్ని ఎత్తుకొచ్చారు. మావాళ్లెవరికీ దేవనాగరి తెలియకపోవడం వల్ల దానిని చదవలేకపోయారు. రేపు మీకు ఏదోవిధంగా ఆ గ్రంథాన్ని తెచ్చి ఇస్తాను. దానివల్ల ఏదైనా ప్రయోజనం ఉంటుందేమో చూద్దురుగాని" అని చెప్పి, భోజనం పెట్టి వెళ్లిపోయింది.

మరునాడు ఆ గ్రంథంతో వచ్చింది. సుధన్వుడు ఆతృతతో అందుకున్నాడు. 'చతుర్దశ భువన సంగ్రహము' అని గ్రంథం పేరు చదివాడు. కొంత ధైర్యం వచ్చింది. గబగబా పుటలు తిప్పి.. 'అతలాది పాతాళలోక సిద్ధులు' అనే అధ్యాయాన్ని కొంతసేపు చదివాడు. గ్రంథాన్ని మూసి పట్టుకుని, ఆనందం నిండిన కళ్లతో.. "రత్నావతీ! నువ్వు చేసిన ఉపకారానికి ఎన్ని జన్మలెత్తినా నీ రుణం తీర్చలేను. నీ దయవల్ల ఈ పుస్తకంలో మంచి సిద్ధిప్రక్రియ దొరికింది" అని చెప్పాడు.

"మనోహరా! మీకు బతుకుతెరువు కనిపిస్తే తొలిగా సంతోషించే దానను నేనే. ఏదీ ఆ విధానం ఏమిటో నాకు కూడా కొంచెం తెలియజేయండి" అని అడిగింది రత్నావతి.

అప్పుడు సుధన్వుడు ఆ అధ్యాయంలోని విశేషాలు ఇలా తెలియచేశాడు.

"ఇది అతలలోకం. సప్తపాతాళ లోకాలలో మొదటిది. ఒకప్పుడు ఈ లోకంలో మయుని కుమారుడు బలుడు అనేవాడు కొంతకాలం నివసించాడు. అతను తొంబై ఆరు మాయలను ఎరిగిన ప్రజ్ఞావంతుడు. ఒకనాడు అతను ఆవలించగా పుంశ్చలులు, స్వైరిణులు, కామినులు అనే మూడువిధాలైన స్త్రీలు జన్మించారు. వాళ్లు త్రికూట పర్వతం మధ్యనున్న మహాబిలంలో నివాసం ఏర్పరుచుకున్నారు. హాటక రససిద్ధిని పొందినవారికి వారు వశ్యులవుతారు. తమ సల్లాపాలతో రంజింప చేస్తారు. తమను కూడినవారికి పదివేల ఏనుగుల బలాన్నిస్తారు. ఇందులో రాసిన రససిద్ధి ప్రక్రియ నిజమైతే.. నేను బలవంతుడనై ఈ రాజ్యాన్ని గెలుచుకోగలను. తలుపులు తెరిచి, నన్నీ ఇల్లు దాటించు. నీకు పుణ్యం ఉంటుంది" అన్నాడు.

రత్నావతి మౌనంగా తలదించుకుని ఉండిపోయింది.

అప్పుడు సుధన్వుడే తిరిగి.. "రమణీ! దగ్గరికి రా! నీ అభిప్రాయం తెలిసింది. ఇదిగో నా కుడికాలితో నీ ఎడమ పాదాన్ని తొక్కుతున్నాను. ఈ రాజ్యం పొందిన తరువాత నిన్ను పట్టమహిషిగా చేసుకుంటాను. రససిద్ధి కోసం జరిపే ప్రయత్నంలో ఎవరితో అనుబంధం ఏర్పడినా, నిన్ను మాత్రం మరిచిపోను. నువ్వే నా ప్రాణేశ్వరివి" అని ఆమె చేయి పట్టుకుని, ముద్దు పెట్టుకున్నాడు.

రత్నావతి తన భాగ్యానికి పొంగిపోయింది. సమయం కనిపెట్టి, ఆనాడే అతణ్ని ఇల్లు దాటించింది.

సుధన్వుడు ఆ గ్రంథంలో ఉన్న ప్రకారం ఉత్తరదిక్కుకు వెళ్లాడు. ఆ లోకంలో పగలు రాత్రి భేదం పెద్దగా తెలియడం లేదు. సూర్యుడు కనిపించడు. వెలుగు కొద్దిసేపే ఉంటుంది. అంతలోనే చీకటిపడి పోతుంది. సుధన్వుడు వడివడిగా నడుస్తూ ఒక పర్వత ప్రాంతానికి చేరుకున్నాడు. అదే త్రికూట పర్వతమని నిశ్చయించుకుని, ఎక్కడం ప్రారంభించాడు. ఒక జాము గడిచేసరికి.. రాళ్లతో కప్పి ఉన్న ఒక బిలద్వారాన్ని కనిపెట్టాడు. అక్కడే ఒకరాతిపై కూర్చుని, పుస్తకంలో చెప్పిన ప్రకారం.. రాళ్ల రాపిడి చేత అగ్ని పుట్టించాడు. సమిధల చేత ఆ అగ్నిని పెంపొందించి, మంత్రపఠనం సాగించాడు. హవనం పూర్తయ్యే సరికి ఎదురుగా ఉన్న రాయిపగిలి శకలమై, గుహద్వారం తెరుచుకుంది.

లోపల ఒక అందమైన ఉద్యానం దర్శనమిచ్చింది. ఆ ఉద్యానానికి మధ్యలో రత్నాల భవంతులున్నాయి. ఆ భవంతుల నుంచి ముగ్గురు సుందరాంగులు వెలికి వచ్చి.. సుధన్వుణ్ని పూలదండలతో ముంచెత్తారు.

"నాథా! నా పేరు పుంశ్చలి. ఇది స్వైరిణి. ఇక ఇదేమో కామిని. మేము ముగ్గురం నిన్ను వరించాం. నువ్వూ మమ్మల్ని పెళ్లాడి మాతో సుఖించు!" అన్నదొకామె.

"అందగత్తెలారా! మీరు దివ్యప్రభావ సంపన్నులు. నేను సామాన్య మానవుణ్ని. మీరు నాకు పత్నులు కావడం విపరీతం కాదా! పైగా పేర్లు చూస్తుంటేనే మీకు పెళ్లితో పనిలేదని అర్థమవుతున్నది. ఊహూ! మీతో అనుబంధం నాకు సమ్మతం కాదు" అన్నాడు సుధన్వుడు.

అందుకు పుంశ్చలి కొద్దిగా నొచ్చుకుని.. "నాథా! మా పేర్లు అలాంటివి కానీ, మా వృత్తి మాత్రం అది కాదు.

మానవ సామాన్యుడివని వెనుకంజ వేయవద్దు. నీకు పదివేల ఏనుగుల బలం కలిగేలా చేస్తాం. మమ్మల్ని కలిసిన పిమ్మట.. 'పరమేశ్వరుడైనా నా ముందు ఆగలేడు! అని నీకు ఒక విధమైన గర్వం కలుగుతుంది. ఈ ఉద్యానంలోనే నవనిధులు ఉన్నాయి. నువ్వు కుబేరునితో సమానుడివి కాగలవు. కనుక, వెరపు మాని మమ్మల్ని చేపట్టు. మన్మథ సామ్రాజ్య పట్టభద్రునివై మాతో క్రీడించు" అని ప్రోత్సహించింది.

అటుపైన సుధన్వుడు వారు తెచ్చిన పూలమాలలను వారి మెడల్లో వేశాడు. పరిజనులు కరతాళాలు మోగించారు. అలా సుధన్వుడు వారితో కాలక్షేపం చేస్తుండగా.. "చెరలో ఉన్న మానవుడు తాళాలు పగలకొట్టి పారిపోయాడు" అని నరాంతకునితో చెప్పింది రత్నావతి.

ఆమెను బాగా మందలించిన నరాంతకుడు, తిరిగి లంబోదరి వద్దకు వెళ్లాడు. "నువ్వు తెచ్చిన మానవుడు పారిపోయాడు. మరొకడు ఎవడైనా శిలాయంత్రం మీద పడతాడేమో చూడు" అని కోరాడు.

"నరాంతకా! ఇప్పటికే నీకు రెండుసార్లు మానవులను అప్పగించాను. ఇక నా వల్ల కాదు. నేనిప్పుడే రాజుగారికి ఈ వర్తమానం తెలియచేస్తాను. నువ్వు వేరేదైనా మార్గం వెతుక్కో" అని కసిరి పంపేసింది లంబోదరి.

అప్పటికప్పుడే వజ్రకంఠుని పేర లేఖ రాసింది.

'రాజా! వందనాలు. నిన్న ఒక మానవుడు యంత్రశిలా ఫలకంమీద జారిపడ్డాడు. కుంభుడు వాణ్ని కొట్టి చంపబోగా.. గద లాక్కుని వాడే వీణ్ని చావగొట్టాడు. కనిపించకుండా పారిపోయాడు. నాకు బుద్ధి తెలిసిన తరువాత ఇంత విచిత్రం ఎన్నడూ జరగలేదు. వాణ్ని వెతికి తెప్పించాల్సిందిగా కోరుతున్నాను'.. అని రాసి, కుంభాసురుని చేతికిచ్చి పంపింది.

వాడు కోటకు వెళ్తుండగా దారిలో రాజపుత్రిక అయిన పద్మసేన వద్ద పనిచేసే పరిచారిక ద్విజట ఎదురుపడింది. "ఓరీ! నువ్వు ఆనాడు మాకు తోటలో కనిపించినవాడివే కదా! నీకోసమే వస్తున్నాను. రాకుమారి నిన్ను రమ్మని కబురంపింది" అన్నది.

ఆ మాటలకు కుంభాసురుడు ఉబ్బితబ్బిబ్బయ్యాడు.

"యువరాణి వారికి నేనింకా జ్ఞాపకం ఉన్నానా!. ఎంతదృష్టం!. అమ్మా! ఈ లేఖ రాజుగారికి అందించి, నిమిషంలో వస్తాను. ఇక్కడే ఉండండి" అన్నాడు.


"ఏమిటా ఉత్తరం?" అని చొరవగా దాన్ని లాక్కుంది ద్విజట.

## అతి అనసూయ-1




కొందరు సినిమాల్లో పూర్తిగా లీనమవుతుంటారు. అందులో హీరోయిన్లకు వచ్చే కష్టాలను.. తమవిగానే భావిస్తారు. 'అయ్యో! రాత.. నాకూ గిట్లనే అయింది. నా బతుకు గిట్లనే ఆగం అయింది!' అంటూ థియేటర్లలోనే శోకాలు పెడుతుంటారు. చిన్నప్పుడు మాకూ అలా అతిచేసే ఓ క్యారెక్టర్ పరిచయమైంది. ఆమెతోపాటు మేమూ 'సినిమా' కష్టాలు పడాల్సి వచ్చేది.%అప్పట్లో మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసు అనేవారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కుట్లు %--% అల్లికలు లాంటివి నేర్పడానికి.. అందులో ప్రత్యేకంగా ఒక మహిళా ఉద్యోగి ఉండేది. ఔట్ సోర్సింగ్ పర్సన్ అన్నమాట. కాకపోతే 'కుట్టు టీచర్' అనేవారు. ఆమెకు నెలకు ఇంత అని కన్సాలిడేటెడ్ పేమెంట్ చేసేవారు. మా మేనత్త భర్త (తర్వాతి కాలంలో మా మామగారు).. బీడీవోలో పంచాయతీరాజ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌గా పనిచేసేవారు. ఇలాంటి ఉద్యోగుల సూపర్ విజన్.. ఆయన విధుల్లో భాగం. మా అత్తయ్యకు పబ్లిక్ రిలేషన్స్ (పీఆర్) చాలా ఎక్కువ. ఎప్పుడూ ఇంట్లో ఆ చుట్టుపక్కల ఆడవాళ్లు చాలామంది ఆమె చుట్టూ కూర్చుని, కబుర్లు చెబుతూ ఉండేవారు. ఆమె కూడా కావాల్సిన వాళ్లకు తోచిన సహాయం చేస్తూ ఉండేది. వారిలో అవసరం, శ్రద్ధా ఉన్నవారిని ఓ బ్యాచ్‌గా చేసి.. కుట్టు పని నేర్పితే బావుంటుందని బహుశా మామయ్య సలహా ఇచ్చారేమో! వెంటనే ఓ బ్యాచ్ తయారు కావడం.. వారికి శిక్షణ ఇవ్వడానికి మా అత్తయ్య దగ్గరికి ఓ కుట్టు టీచర్ రావడం చకచకా జరిగిపోయింది. ఆ టీచర్ పేరు అనసూయ. ఊరు మాకు దగ్గర్లోని వెంకటాద్రిపేట. అలా వచ్చిన ఆవిడ మా అత్తయ్య ఆదరణ వల్ల.. తరచూ రావడం, రోజులకొద్దీ వాళ్లింట్లోనే ఉండిపోవడం జరిగేది. అత్తయ్యను 'అత్తమ్మా!' అనీ, మామయ్యను 'మామయ్యా!' అని పిలిచేటంత చనువు పెరిగింది. అంతేకాదు.. మా అమ్మను 'అమ్మా!' అనీ, నాన్నను 'బాపూ!' అనీ పిలిచేది. మేం అత్తయ్య మేనకోడళ్లం కాబట్టి.. మమ్మల్ని చెల్లెళ్లుగా భావించేది. కానీ, అంత పెద్దావిడను అక్కగా స్వీకరించడానికి మేం అప్పటికి సిద్ధంగా లేము. మా రెండిళ్లలో ఎవరి బంధువులనైనా.. మా వరుసలతోనే పిలిచేది. స్వతహాగా ఆవిడ మంచిది. మా అందరి కోసం పల్లిపట్టీలు, చాక్లెట్లు కొనుక్కొచ్చేది.రానురానూ మా అత్తయ్య వాళ్లింట్లో అనసూయ ఓ భాగమైపోయింది. వాళ్ల ఊరికి వెళ్లి వస్తూ ఉండేది. ఇక్కడ ఇల్లు అద్దెకు తీసుకుంటే కిరాయి, వంట వండుకోవడం.. చిన్న జీతంలో కష్టమని కాబోలు, అత్తయ్య వాళ్లింట్లోనే ఉండేది. తరువాతి రోజుల్లో మా ఇంట్లో కూడా ఒక సందుక తెచ్చుకుని ఉండేది.ఆమెకు సినిమాలంటే మహా ఇష్టం! పిల్లలమంతా సినిమాకు వెళ్తే.. ఎలాగో తెలుసుకుని మాతోపాటే వచ్చేది. ఓసారి మేమంతా మా ఊరి జయలక్ష్మి నరసింహ టాకీస్‌లో 'ముత్యాలముగ్గు' సినిమాకు వెళ్లాం. సినిమా మొదలైంది. పాటలూ, రావు గోపాలరావు డైలాగ్స్.. అంతా ఆనందంగా చూస్తున్నాం. ఇంతలో హీరోయిన్‌పైన కుట్ర మొదలై.. సంగీత పడగ్గదిలోకి దూరి అలమారలో దాక్కున్నాడు నూతన్‌ప్రసాద్.

## ఎవలైతేంది అని మేకపిల్లను ఆంబుక్క పెట్టిన పెద్దపులి కథ ఇదీ!



ఒక అడివిల ఒక మేక ఉంటుండె. అది దినాం గండంగ బతుకుతుండె. అడివి జంతువుల నుంచి తప్పిచ్చుకుని తిరుగుతుండె. ఒకసారి బాగ దూపయి అడివిల్నే ఉన్న ఒక కాలువ కాడికి వోయి.. ఆఖరుకు నిలుసొని నీళ్లు తాగవట్టింది. మేక కంటే కొద్దిగ ముంగట ఓ పెద్దపులి నీళ్లు తాగనీకి అచ్చింది. సోరసోర మేకను సూడంగనే దాని నోట్ల నీళ్లూరినయి. మేకను గెలుకుదామని.. "ఏందే! నేనంటే భయంలేదా! నా నీళ్లనే ఎంగిలి జేస్తున్నవ్!" అంట గట్టిగ గాండ్రించింది. 'పొయ్యిపొయ్యి దీని కంట్ల వడ్డ!' అని మిడుక్కుంటనే.. "నీ నీళ్లు నేనేడ ఎంగిలి జేస్తున్న. నువ్వు మీద దాగుతున్నవు. నేనే కింద తాగుతున్న! తొండి ఎందుకు వెడుతున్నవు!?".. బుగులు బుగులుగనే అన్నది మేక. "ఇయ్యాల్ల గాదు.. నిన్న ఎంగిలి జేశినవు!" మల్ల అన్నది పులి. "వారం దినాలకెల్లి నేను ఈ జాగలకే రాలేదు. పక్క జంగల్ల పండుగకు వోయిన!" అంట జెప్పింది మేక. "అయితే.. మీ అవ్వ గావచ్చు మరి!" గద్దిచ్చుకుంట మల్ల అన్నది పులి. "మా అవ్వ యాడుంది!? ఎన్నడో నువ్వే ఆంబుక్క వెడితివి!" అంట కండ్లల్ల నీళ్లు దీసుకుంది మేక. "గట్లనా? నీ లెక్కనే గొట్టింది. మీ నాయిన గావచ్చు.." మల్ల అన్నది పులి. "మా నాయినెవలో నాకు తెల్వనే తెల్వది. నువ్వు అన్ని అవద్దాలాడుతున్నవ్!" అంట ఎన్కకు దిరిగి ఉర్కవోయింది. "ఏహే! మీ అవ్వనో.. అయ్యనో.. తాతనో.. ముత్తాతనో.. ఎవలైతేంది!? మొత్తానికి నా నీళ్లు ఎంగిలైనయి. గందుకే.. అందరికి బుద్ధచ్చేటట్టు నిన్ను ఆంబుక్క వెడ్త!" అంట మేక మీద ఎగిరి దుంకి, సుష్టుగ దిన్నది!

## బీర్బల్ చెప్పిన ఆ ఒక్క మాటతో సొంత అల్లుణ్నే జైల్లో వేసిన అక్బర్.. పూర్తి కథ వింటే నవ్వాగదు!!



పిల్లగాండ్లూ! ఇదీ అకుబర్, బీరుబల్ కతే! తెలుసుగద.. తెలివిగుంటది, గమ్మతుగుంటది! ఎప్పటిలెక్కనే అకుబర్.. బీరుబల్‌ను తోల్కొని ఆల్ల నగురం పక్కపొంటున్న జంగల్లకు ఏటకు పోయిండు. పోతుంటే తొవ్వపొంట శెట్లన్ని సక్కగ.. సింగారంగ గనిపిచ్చినయి. అన్ని శెట్లల్ల ఒక్క శెట్టు అంకర టింకరగ కనిపిచ్చింది. దాన్ని జూపిచ్చుకుంట..

"అవు బీరుబల్! ఈ ఒక్క శెట్టే ఇట్లెందుకు అంకరగ ఉన్నది" అంట అడిగిండు. దానికి బీరుబల్.. "హుజూర్! అది అడివి శెట్లన్నిటికీ అల్లుడు శెట్టు. మీకు ఎర్కేగద.. 'కుక్కతోక.. అల్లుడు ఎప్పుడు అంకరే!' అంటరు పెద్దోళ్లు!" అంట జెప్పిండు.దదానికి అకుబర్.. "అంటే మా అల్లుడు గూడ గసొంటోడేనా!" అంట అనుమానపడ్డడు. "అవు! అండ్ల అనుమానం ఏమున్నది! ఆయినె గూడ అల్లుడేనాయె!" అంట జెప్పిండు బీరుబల్. "అయితే మా అల్లుణ్ని జైల్లెయ్యుండ్రి.. అచ్చే నెల శిలువేద్దం!" అంట హుకుం జారీ జేశిండు అకుబర్. నెల రోజులైనంక బీరుబల్ మూడు శిలువలు జేయించుకుని.. దర్బార్లకు దీసుకచ్చిండు. "అగో! అల్లుడు ఒక్కడే అయితే.. మూడు శిలువలు ఎందుకు?" అంట అడిగిండు అకుబర్. "హుజూర్! ఈ ఇనుపది నాకు, ఎండిది మీకు, బంగారిది మీ అల్లునికి.. మనం ముగ్గురం గూడ అల్లుండ్లమే గద!" అంట అని సలాం జేశిండు. అకుబర్ నవ్వి.. "మా అల్లుణ్ని ఇడిశి పెట్టుండ్రి!" అంట హుకుం జారీ జేశిండుల్ల.

సత్యమేవ జయతే



# చెమట వాసనా?

చంకల్లో ఎక్కువగా చెమట పట్టడాన్ని హైపర్ హైడ్రోసిస్ అంటారు. ఇబ్బంది కలిగించే ఈ సమస్య అందరిలోనూ తలెత్తుతుంది. అతిగా చెమట పట్టడం వల్ల బట్టల మీద మరకలు, దుర్వాసన, తరచుగా బట్టలు మార్చుకోవడం మొదలైన ఇబ్బందులు తలెత్తుతాయి. అంతేకాదు ఈ సమస్య మన ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది.

హైపర్‌హైడ్రోసిస్‌కు కొన్ని చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. నిపుణులను సంప్రదించిన తర్వాతే తగిన చికిత్సను ఎంచుకోవాలి.

**ప్రిస్క్రిప్షన్ స్ట్రెంత్ యాంటీ పెర్స్‌పిరెంట్స్:** మామూలు డియోడరెంట్ల లాంటివి పనిచేయనప్పుడు డాక్టర్లను సంప్రదించాలి. వాళ్లు చంకల్లో అతి చెమటను నివారించే యాంటీ పెర్స్‌పిరెంట్స్ సిఫారసు చేస్తారు. వీటిలో అల్యూమినియం క్లోరైడ్ హెక్సాహైడ్రేట్ లాంటివి అత్యధిక గాఢతలో ఉంటాయి కాబట్టి, నిపుణుల సలహా మేరకే వాడాలి.

**టాపికల్ యాంటీపెర్స్‌పిరెంట్స్:** చంకల్లో అతి స్వేదం సమస్యకు టాపికల్ యాంటీపెర్స్‌పిరెంట్స్ తేలికగా అందు బాటులో ఉన్న చికిత్స సదుపాయాలు. వీటిలో ఉండే అల్యూమినియం క్లోరైడ్ స్వేద గ్రంథుల్ని మూసేస్తుంది. అలా ఎక్కువ చెమట వెలువడటాన్ని తగ్గిస్తుంది. టాపికల్ యాంటీపెర్స్‌పిరెంట్స్‌ను పడుకునే ముందు చంకల్లో పొడి చర్మం మీద పూతగా రాసుకుంటే ఫలితం కనిపిస్తుంది.



**బొటాక్స్ ఇంజెక్షన్స్:** చంకల్లో చెమటకు బొట్యులినమ్ టాక్సిన్ కలిగిన బొటాక్స్ ఇంజెక్షన్స్ సమర్థమైన చికిత్స అందిస్తాయి. బొట్యులినం టాక్సిన్ చంకల్లో చెమటను ప్రేరేపించే రసాయన సిగ్నల్స్‌ను అడ్డుకుంటాయి. కొన్ని నెలలపాటు ప్రభావం చూపే బొటాక్స్ ఇంజెక్షన్లను వైద్యుడి ద్వారానే తీసుకోవాలి. క్రమం తప్పకుండా ఇంజెక్షన్లు తీసుకుంటేనే అతి స్వేదం సమస్య నుంచి ఉపశమనం కొనసాగుతుంది.

**అయాన్‌టోఫోరసిస్:** ఇందులో భాగంగా నీళ్ల ద్వారాగానీ, లేదంటే తడి ప్యాడ్‌ను చంకల్లో ఉంచి ఓ మోస్తరు విద్యుత్తును చంకల్లోకి పంపిస్తారు. దీంతో స్వేద గ్రంథులు తాత్కాలికంగా పూడుకుపోతాయి. అలా అధికంగా చెమట పట్టడం నుంచి విముక్తి లభిస్తుంది. మంచి ఫలితాలు రావడానికి ఈ చికిత్సను కొన్ని వారాలకు ఒకసారి నిపుణుల పర్యవేక్షణలో చేయించుకోవాలి.

**లేజర్ చికిత్స:** లేజర్ అబ్లేషన్, లేజర్ లైపోలైసిస్ చంకల్లో చెమటకు మంచి చికిత్స. ఈ చికిత్సలో చంకల్లో స్వేద గ్రంథుల్ని లక్ష్యంగా చేసుకుని చికిత్స చేస్తారు. దాంతో చెమట వెలువడటం తగ్గిపోతుంది. లేజర్ థెరపీతో చర్మంపై కోత తక్కువగా ఉంటుంది (మినిమల్లీ ఇన్వేసివ్). అదే సమయంలో సమస్యకు పరిష్కారం తొందరగా దొరుకుతుంది. కానీ, లేజర్ చికిత్స మీ చర్మానికి తగిందో కాదో డాక్టర్‌ను సంప్రదించాకే నిర్ధారించుకోవాలి.

**సర్జరీ ద్వారా:** మామూలు చికిత్సల ద్వారా హైపర్‌హైడ్రోసిస్ సమస్య ఏమాత్రం తగ్గకపోతే వైద్యులు సర్జరీని కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఇలాంటివా టిలో ఆగ్జిలరీ స్వెట్ గ్లాండ్ సక్షన్ క్యూరెటేజ్ ఒకటి. దీని ద్వారా చంకల్లో స్వేద గ్రంథుల్ని పూర్తిగా తొలగిస్తారు. మరో చికిత్స థొరాసిక్ సింపథెక్టమీ. ఇందులో చెమట ఉత్పత్తికి మూలమైన నరాలను కత్తిరించిడం లేదా ముడివేయడం చేస్తారు. అయితే సర్జరీని చివరి అస్త్రంగా మాత్రమే ఎంచుకోవాలి. అదీ నిపుణుడిని సంప్రదించిన తర్వాతే.

## వెజిటేరియన్లు అయిన పిల్లలకు ప్రొటీన్ ఎలా?

# ఎలాంటి ఆహారం పెట్టాలి?

పిల్లల ఎదుగుదలకు ప్రొటీన్ చాలా అవసరం. కానీ శాకాహారులకు సాధారణ ఆహారంలో అది సరిపడినంత దొరకడం కష్టం అంటారు కదా! మరి వెజిటేరియన్లు అయిన పిల్లలు చక్కగా ఎదగాలంటే ఎలాంటి ఆహారం పెట్టాలి. జీడిపప్పు, బాదం లాంటి ఖరీదైనవి కాకుండా మామూలు ఆహారం తినేవాళ్లకు కూడా సరిపోయేలా ఏమైనా పదార్థాలు ఉన్నాయా? తెలుపగలరు.

చ నిర్మాణంలోనూ, దాని పనితీరులోనూ ఇది కీలకపాత్ర పోషిస్తుంది. మన శరీరంలోని సగానికిపైగా ప్రొటీన్ కండరం రూపంలో మిగతాది ఎముక, మజ్జ, చర్మాల్లో ఉంటుంది. 20 దాకా అమైనో యాసిడ్ల సమ్మేళనంగా ఇది తయారైక్కని పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు అత్యావశ్యకం. అందులోనూ శరీర నిర్మాణానికి ప్రొటీన్ చాలా అవసరం. ప్రతి కణంతే, అందులో 9 ముఖ్యమైన వాటిని మనం ఆహారం ద్వారా తీసుకోవలసిందే.

సాధారణంగా మాంసంలో దొరికే ప్రొటీన్‌లో ఇవన్నీ ఉంటాయి. శరీరం దాన్ని బాగా శోషించుకుంటుంది కూడా. కానీ శాకాహారం విషయంలో ఇలా ఉండదు. ఈ పదార్థాల్లో కొన్ని రకాల అమైనో యాసిడ్లు తక్కువగా దొరుకుతాయి. తృణధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుల సమ్మేళనంగా మన ఆహారాన్ని మలచుకుంటే ఇవన్నీ దొరకడం కష్టమేం కాదు. ఇందుకోసం, 3:1 నిష్పత్తిలో ధాన్యాలు, పప్పులు కలిపి తీసుకోవాలి. రోజూ పావు లీటరు పాలు దీనికి జోడించాలి.

కందులు, పెసలు, ఉలవలు, మినుములు, బఠాణీలు, శనగలు, బొబ్బర్లు, బీన్స్‌లాంటి చిక్కుడు జాతి గింజల్లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది. అలాగే బాదం, పిస్తా, జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, గుమ్మడి, అవిసె గింజల్లో కూడా ఇది అధిక మోతాదులో దొరుకుతుంది. విభిన్న రకాల రుచికరమైన వంటల రూపంలో వీటిని ఆహారంలో భాగం



చేయడం ద్వారా మనం పిల్లలకు కావలసిన ప్రొటీన్‌ని అందించగలుగుతాం.

ఉడికించిన శనగలు, అలసందలు, బొబ్బర్లతో గుగ్గిళ్లు చేసి పెట్టొచ్చు. పెసరట్టు పప్పుల చట్నీ, పెసలు కందులు వేసిన కిచిడీలు, బిసిబేళా బాత్, పచ్చి శనగపప్పు గోధుమపిండితో చేసే పోలెలు కూడా మంచివే.

పనీర్ పులావ్, సోయా పులావ్ లాంటివీ బాగుంటాయి. మొలకెత్తిన గింజలతో చేసే స్టీమ్డ్ టిక్కా, సున్నుండల్లాంటివి బలాన్నిస్తాయి. ఇడ్లీ, దోశల్లోనూ ప్రొటీన్ దొరుకుతుంది.

బతుకమ్మ పండుగకు చేసే రకరకాల సత్తుపొడులు, శనగపప్పు కలిపి చేసే సర్వపిండి కూడా ఈ కోవలోవే.

పండ్లలో గింజల్ని కలిపి ఇవ్వచ్చు. దానిమ్మ గింజల్లో గుమ్మడి, పుచ్చ లేదా సన్‌ఫ్లవర్ గింజల్లాంటివి కలిపి పెట్టొచ్చు.


గ్లాసెడు పాలల్లో డ్రైఫ్రూట్ పొడి కలిపి, లేదా చిరుధాన్యాలను మొలకెత్తించి బెల్లంతో కలిపిన పొడి కలిపి ఇవ్వచ్చు.

మజ్జిగ, పెరుగు, చల్లచారు కూడా ప్రొటీన్ అందించేవే.

# కుంకుమ పువ్వును ఇలా వాడితే..

# డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదు..!

కుంకుమపువ్వు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యాల్లో ఒకటి. నిజానికి కుంకుమ పువ్వును క్రోకస్ సాటివస్ అనే మొక్క పువ్వు పుప్పొడి నుంచి సేకరిస్తారు. ఈ పుప్పొడి రేకులను ఎండబెట్టి కుంకుమ పువ్వుగా చేస్తారు. కుంకుమ పువ్వును ఆంగ్లంలో సాఫ్రాన్ అంటారు. కుంకుమపువ్వును రకరకాల స్వీట్లను తయారు చేయడం వాడుతారు. ఆయుర్వేదం పరంగా కూడా దీన్ని తీసుకోవడం ద్వారా శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. కుంకుమపువ్వులో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, థయామిన్, ఫోలేట్, విటమిన్ బి6, కాపర్ వంటి పోషకాలు లభిస్తాయి. కుంకుమ పువ్వు ఆయుర్వేదంలో ఒక అద్భుతమైన ఔషధ మూలిక. అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడేందుకు కుంకుమపువ్వును తీసుకుంటారు. కుంకుమ పువ్వు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు



**నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది:** కుంకుమపువ్వులో ఒత్తిడిని తగ్గించే చాలా శక్తివంతమైన పదార్థాలు ఉన్నాయి, ఇవి మీ మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. మీరు బాగా ఎక్కువసేపు నిద్రపోవడానికి సహాయపడతాయి. మీకు నిద్రలేమి వంటి సమస్యలు ఉంటే, మీరు ప్రతిరోజూ కుంకుమపువ్వును తీసుకోవాలి. ఇది మీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**జీర్ణ సంబంధిత సమస్యల నుండి ఉపశమనం:** ఔషధ గుణాలు కలిగిన కుంకుమపువ్వును తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు నయమవుతాయి. గ్యాస్, అజీర్ణం ఆమ్లత్వం మొదలైన వాటి నుండి ఉపశమనం వంటిది. కాబట్టి రోజూ పాలతో కుంకుమపువ్వును తినండి.

**కుంకుమపువ్వు కంటి చూపును మెరుగుపరుస్తుంది:** కుంకుమపువ్వు కళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడతాయి. వయసు పెరిగే కొద్దీ దృష్టిలోపం ఉన్నవారు కుంకుమపువ్వు తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందుతారు. ఇందులో క్రోసిన్ సఫ్రానల్ వంటి కెరోటినాయిడ్లు ఉన్నాయి, ఇవి కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

**జ్ఞాపకశక్తిని బలపరుస్తుంది:** ఆయుర్వేద వైద్య పద్ధతుల ప్రకారం, కుంకుమపువ్వు మానసిక శక్తిని పెంపొందించ చడంలో చాలా ప్రభావవంతమైనదిగా పరిగణించబడుతుంది. ఇందులో కుంకుమపువ్వులో ఉండే ప్రత్యేక యాంటీఆక్సిడెంట్లు అల్జీమర్స్ వ్యాధి లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి.

**బరువును తగ్గిస్తుంది:** ఒక చిటికెడు కుంకుమపువ్వు మీ ఆకలిని అరికట్టడంలో సహాయపడుతుంది, తద్వారా మీకు అతిగా తినే అలవాటు ఉంటే దానిని దూరం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కుంకుమపువ్వు తీసుకోవడం మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. .

**చర్మ సౌందర్యం పెంచుతుంది:** కుంకుమపువ్వులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, బ్లాక్ హెడ్స్ మచ్చలు వంటి చర్మ సంబంధిత సమస్యలను నయం చేయడంలో సహాయపడతాయి.

**కుంకుమపువ్వు ఎలా తీసుకోవాలి?**

కుంకుమపువ్వును అనేక రకాలుగా ఉపయోగించవచ్చు. పాలలో కుంకుమపువ్వు కలిపి త్రాగడం ఒక మంచి పద్ధతి. కుంకుమపువ్వులో అనేక ఆరోగ్యాన్ని పెంపొందించే లక్షణాలు ఉన్నాయి, కాబట్టి దీనిని అనేక సాంప్రదాయ ఔషధాలలో కూడా ఉపయోగిస్తారు. అయితే కుంకుమ పువ్వు అతిగా వాడితే అజీర్తి చేసే అవకాశం ఉంటుంది. అందుకే మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి కుంకుమపువ్వు ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసుకోవడానికి వైద్యుడిని సంప్రదించండి.



# పోహా వహ్వా!

**పోహాను మనం అటుకులు అని పిలుస్తాం. ఇవంటే శ్రీకృష్ణ భగవానుడికి ఎంతో ఇష్టమని తెలిసిందే. అందుకే, కష్టాల్లో ఉన్న కుచేలుడు తన మిత్రుడికి గుప్పెడు అటుకులు తీసుకువెళ్తాడు. అపారమైన సంపదలు వరంగా పొందుతాడు. ఉదయం వేళ, సాయంత్రాల్లో ఉపాహారంగా పోహాను మించిన మంచి ఆహారం ఇంకోటి లేదంటే అతిశయోక్తి కాదు. భూమ్మీద మనిషి తొలి చిరుతిండ్లలో పోహా ఒకటి.**

**అరుగుదల తేలిక...**

పోహాను పిల్లలు మొదలుకొని పెద్దల వరకు ఎవ్వరైనా సరే నిరభ్యంతరంగా తినేయవచ్చు. తేలికగా అరిగిపోతాయి. అంతేకాదు వీటితో ఉపాహారం చేసుకోవడం క్షణాల్లో పని.

**శక్తిదాయిని...**

పోహా శరీరానికి శక్తిని ఇచ్చే ఆహారపదార్థం. దీంతో తిన్న వెంటనే కొంతసేపటి వరకు చురుగ్గా ఉంటాం. పిండిపదార్థాలు మాత్రమే ఉండే ఇతర పదార్థాలతో పోలిస్తే పోహా ఆరోగ్యకరమైనది. ఇందులో ఫైబర్ ఉంటుంది. రక్తంలోకి చక్కెరను నిదానంగా విడుదలయ్యేలా చేస్తుంది కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారికీ పోహా మంచి ఆహారమే. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగిస్తుంది. పైగా ఇది గ్లూటెన్ ఫ్రీ కూడా. గ్లూటెన్ అలర్జీ ఉన్నవాళ్లూ ఎంచక్కా తినొచ్చు.

**పోషకాల పెన్నిధి...**

పోహాలో ఐరన్ కొద్దిమొత్తంలో ఉంటుంది. ముడిబియ్యంతో చేస్తారు కాబట్టి బి విటమిన్ కూడా ఉంటుంది. బ్రేక్‌ఫాస్ట్ కోసం పోహాలో పల్లీలు జోడిస్తాం. దీంతో ప్రొటీన్లు, యాంటీఆక్సిడెంట్లు కలిసి పోహాను మరింత ఆరోగ్యకరంగా మారుస్తాయి. నిమ్మరసం చిలకరించడంతో విటమిన్ సి తోడవుతుంది. ఇది అటుకులు, పల్లీల్లో ఉండే ఐరన్ శరీరానికి అందేలా దోహదపడుతుంది.

**మరింత ఆరోగ్యం కావాలా?**

అయితే రెడ్ రైస్‌తో తయారైన అటుకులు తీసుకోవాలి. వీటికి ఎర్ర రంగును ఇచ్చేది ఆంథోసైనిన్ అనే పిగ్మెంట్. పైగా ఇది యాంటీఆక్సిడెంట్ కూడా. ఇందులో ఫైబర్, విటమిన్ బి, కాల్షియం, జింక్, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం కూడా ఎక్కువగానే ఉంటాయి.

**రకరకాలుగా...**

అటుకులను తీసుకుని. ఆవాలు, కరివేపాకు, పల్లీలు, ఆలుగడ్డ ముక్కలు, బఠానీలతో పోపు వేసుకోవాలి. దీనిపై నిమ్మరసం చిలకరించుకోవాలి. అవసరం అనుకుంటే పుట్టగొడుగులు, మిరియాలు, చీజ్ కలుపుకోవచ్చు. పాలకూర కూడా వేసుకోవచ్చు. టోఫు, మొలకలు, సోయా ఉండలు జోడించి మరింత రుచికరంగా మార్చుకోవచ్చు.

**ఎలా తిన్నా మంచిదే...**

కొంతమంది అటుకులకు పెరుగు కలుపుకొనీ తింటారు. ఇలా చేయడం వల్ల శరీరానికి కాల్షియం అందుతుంది. అటుకులు, ఆవకాయ, పెరుగు మిశ్రమం రుచి తెలుగువారికి పాత అనుభూతే. కొంతమంది చక్కెర వేసిన పాలలో అటుకులు కలుపుకొని కూడా తింటారు. ఎలా తిన్నా అటుకులు మంచే చేస్తాయి.


# ఒత్తిడి తిండి.. ముప్పే నండి



ఉరుకులు పరుగుల జీవితం కొన్నిసార్లు ఒత్తిడి, కుంగుబాటు, ఆందోళన, తలనొప్పులు, గుండె, శ్వాస సమస్యలు తదితర మానసిక, శారీరక దుష్ప్రభావాలకు దారితీస్తున్నది. ముఖ్యంగా ఉద్యోగాలు చేస్తున్న వారిలో గడిచిన కొన్నేళ్లుగా ఒత్తిడి తిండిగా పిలిచే-స్ట్రెస్ ఈటింగ్ పెరిగిపోతున్నది. ఇది రాత్రిళ్లు ఉద్యోగాలు చేసేవారిలో మరీ అధికంగా ఉందంటున్నారు నిపుణులు. అయితే, చాలామందికి తమ జీవిత విధానం ఎలా ఉందో గమనించుకునే తీరిక లేకుండా పోయింది. ఈ సమస్యను వదిలించుకోవడానికి కొన్ని చిట్కాలు ఉన్నాయి.


**కారణాలు**

- ప్రతికూల ఆలోచనలు ఉన్నవాళ్లు వాటిని నియంత్రించుకోవడం ఎలాగో తెలియకపోవడంతో ఏదో ఒకటి ఆబగా తినేస్తుంటారు.
- అధిక ఒత్తిడి శరీరంలో సెరటోనిన్ స్థాయుల మీద ప్రభావం చూపుతుంది. దీనివల్ల ఎక్కువ కొవ్వు, చక్కెర ఉన్న ఆహారం పట్ల నాలుక గుంజుతుంది.
- మితిమీరిన ఆందోళన కూడా తిండి ఎక్కువగా తినడానికికారణమవుతుంది.
- వ్యాయామం చేయకపోవడం వల్ల విసుగ్గా ఉంటుంది. దీంతో మనసు అనారోగ్యకరమైన జంక్‌ఫుడ్ వైపు మళ్లుతుంది.



**దుష్ప్రభావాలు**

- కావాల్సిన దానికంటే ఎక్కువగా తింటాం. తినే తిండి మీద నియంత్రణ ఉండదు.
- టీవీ చూస్తూ, స్మార్ట్‌ఫోన్లు వాడుతూ పరిమితికి మించి తింటూ ఉంటాం. ఇది ఊబకాయానికి దారితీస్తుంది.
- టైప్ 2 డయాబెటిస్, అధిక రక్తపోటు, దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలు, గుండె కవాటాలకు సంబంధించిన సమస్యల బారినపడతాం.



**ఇవి తినొచ్చు**

- ఆపిల్, అరటి, ద్రాక్ష, నారింజ, జామ, బాదం, కాజు లాంటి ఆరోగ్యాన్నిచ్చే పండ్లు, గింజలు తీసుకోవాలి.
- విటమిన్లు, ఐరన్‌తో నిండిన తాజా పండ్లరసాలను తాగాలి.
- గుమ్మడి గింజలు, గ్రీన్ టీ, చేమంతి టీ (చమోమైల్ టీ), గుడ్లు లాంటి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి.
- బటర్ లేకుండా స్వీట్‌కార్న్, పాప్‌కార్న్ తీసుకుంటే మంచిది.

**కొన్ని చిట్కాలు**

- తినే మోతాదు తగ్గించుకోవాలి.
- రోజూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తగిన మోతాదులోనే తీసుకోవాలి.
- శ్వాస వ్యాయామాలు, ధ్యానం, యోగా లాంటివి సాధనచేయాలి.
- బరువును గమనించుకుంటూ ఉండాలి.
- టీవీలు చూస్తున్నప్పుడు, పనులు చేస్తున్నప్పుడు తినడం మానుకోవాలి.
- కాఫీ, స్వీట్లను పక్కనపెట్టాలి. ఇవి ఆందోళనను పెంచుతాయి.
- అవసరమైతే ఆహార నిపుణులను, డాక్టరును సంప్రదించాలి.